ప్రజాశక్తి

మంగళవారం 1 జులై 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

డాక్టర్స్ డే శుభాకాంక్షలు.....

మీ విశ్వాసమే మా బలం... మీ సేవే మా ఆశయం...

వైద్యవృత్తిలో అంకితభావంతో పని చేస్తూ....
సమాజ శ్రేయస్సులో అగ్రభాగాన నిలుస్తూ...ప్రజాసేవకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ...
వైద్యసేవ సామాజిక భాధ్యతగా భావిస్తూ....నిరంతరం వైద్య సేవకు పునరంకితమైన...
వైద్యులందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలతో..... మీ...

Dr K Suvarna Raju,
MBBS, MS (Gen Surgery); F. MAS,
Fellow In Upper GI Endoscopy,
General and Laparoscopic Surgeon

Dr S Pranathi Raj,
MBBS; MS (OBG); F. MAS,
Fellow in Assisted Reproduction
Consultant Obstetrician & Gynaecologist
and Laparoscopic Surgeon

Dr K Mounica
MBBS; MS (Ortho)
Fellow in Orthopaedic Rheumatology
Consultant Orthopaedic Surgeon

కురుగుంట్ల ఆషలత
మెమోరియల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
కొండపి రోడ్డు, టంగుటూరు - ప్రకాశం జిల్లా

పొగాకు రైతులకు అండగా ఉంటాం..

- మ్యాంగో, వరి, కోకో, మిర్చి రైతులకూ 'కూటమి' బాసట
- బాపట్ల జిల్లాలో మరో మూడు పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- మంత్రులు గొట్టిపాటి రవికుమార్, పార్థసారథి

పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు గొట్టిపాటి రవికుమార్, పార్థసారధి

ప్రజాశక్తి-పంగులూరు, పర్చూరు, ఇంకొల్లు

పొగాకు రైతులకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి.. దేశచరిత్రలో ఎప్పుడూ లేని విధంగా బ్లాక్‌బర్లీ పొగాకును రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. రైతుల వద్ద నుంచి చివరి ఆకు వరకు పొగాకును కొనుగోలు చేస్తామన్నారు. బాపట్ల జిల్లాలో జె.పంగులూరు, పర్చూరు, ఇంకొల్లులలో సోమవారం నాడు బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారధి, స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మూడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి రైతులు తీసుకొచ్చిన పొగాకు బేళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ గత

▶ 2లో

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

8లో ▲

ఏసీబీ వలలో దేవాదాయ శాఖ అధికారి

- రూ.10 వేలు తీసుకుంటుండగా పట్టివేత

3లో ▲

KIMS HOSPITALS™

July 1st

NATIONAL DOCTOR'S DAY

THEME:-
Behind the Mask, Caring for Caregivers

On this Special Day, We Honor the Dedication, Selflessness and Tireless service of our DOCTORS who stand as PILLARS of hope and healing.

Thank you for being the heart of KIMS Ongole

www.kimshospitals.com

Happy Doctor's Day

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవ
పేదలందరికి ఆధునిక వైద్యం

సేవకు ప్రతిరూపం .. వైద్యులు ....
పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి.
ఎంతోమంది పేదలకు వైద్యం అందిస్తూ ...
ప్రాణాలను సైతం పణంగా పెట్టి రోగులకు ప్రాణవాయువు అందిస్తున్న
ఎంతోమంది వైద్యులకు నా హృదయపూర్వక
డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ ...

మా హాస్పిటల్ నందు డా॥ ఎన్.టి.ఆర్. వైద్యసేవ
మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు EHS ద్వారా అన్ని రకముల
ఎముకలకు సంబంధించిన వ్యాధులకు, యాక్సిడెంట్ కేసులకు,
ఉచిత కాన్పులు చేయబడును అన్నిరకముల జనరల్ సర్జరీ కేసులు చేయబడును
అన్నిరకముల హెల్త్ ఇన్సూరెన్స్ స్కీముల క్యాష్‌లైస్ వైద్య సదుపాయం గలదు

డా. జి. ఉమాపతి చౌదరి
MBBS,D.Ortho, DNB,(Ortho),MNAMS(Ortho),FAGE,
Fellow in Joint Replacement & Arthroscopy(Medanta,New Delhi)
కీళ్ళ మార్పిడి మరియు కీహోల్ సర్జరి స్పెషలిస్ట్
ఎముకలు, కీళ్ళు, వెన్నుముక మరియు నరముల వైద్య నిపుణులు

డా. ఎం.మణికిషోర్
MBBS,MD (Gen Medicine)
షుగర్, బి.పి. థైరాయిడ్, ఉబ్బసం,
విషజ్వరాలు, పాముకాటు
పక్షవాతము, గుండెజబ్బులు, కీళ్ళవాతము
పురుగుమందు త్రాగినవారికి
వైద్యనిపుణులు

డా. తేళ్ళ కిరణ్మయి చౌదరి
MBBS,MS (OBG) (KMC, Manipal,Karnakata), FAGE
Fellow In Obstetric ultrasonography(Mediscans, Chennai)
ఇన్‌ఫర్టిలిటి, ప్రసూతి మరియు స్త్రీల వైద్యనిపుణులు,
హైరిస్క్ ప్రెగ్నెన్సీ మరియు లాప్రోస్కోపి స్పెషలిస్ట్

సాయి శశిని
మల్టీ స్పెషాలిటి హాస్పిటల్
సుందరయ్యభవన్ రోడ్, ఒంగోలు , ప్రకాశం జిల్లా
సెల్ : 7989590201, 8861680788
ఫోన్ : 08592 - 222227

ఆర్థోప్లాస్టీ • ఊపిరితిత్తులు • కీహోల్ సర్జరీ • ఆర్థోపెడిక్స్ • ఇన్‌ఫర్టిలిటి
• గైనాకాలజి మరియు ఆబ్స్టెట్రిక్స్ • పీడియాట్రిక్స్ • జనరల్ మెడిసిన్ • జనరల్ సర్జరీ • ఫిజియోథెరపి

పొగాకు రైతులకు అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం వరి రైతులకు పెట్టిన రూ.1700 కోట్ల బకాయిలను కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు చెల్లించారని మంత్రి గుర్తు చేశారు. పొగాకు కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే రూ.270 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. బ్లాక్ బర్లీ పొగాకును మూడు గ్రేడ్ లుగా విభజించి, ఏ-గ్రేడ్ రకం పొగాకు క్వింటాకు రూ.12 వేలు ధర నిర్ణయించిందన్నారు. బి-గ్రేడ్ రకం పొగాకు రూ.9 వేలు, సి-గ్రేడ్ రకం క్వింటా పొగాకు రూ.6 వేలు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రతిరోజు ఒక కొనుగోలు కేంద్రంలో 20 మంది రైతులు నుంచి బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సన్నాహాలు చేసిందన్నారు. మార్క్ఫెడ్ నిబంధనలను అనుసరించాలని ఆయన సూచించారు. పొగాకును ఏ,బీ,సీ గ్రేడ్లుగా విభజించి బేళ్లుగా ప్యాకింగ్ చేసేప్పుడు నాణ్యత విషయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు. పొగాకు రైతులకు అండగా ఉండేందుకు అవసరం అయితే మరిన్ని పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు సహకరిస్తారని స్పష్టం చేశారు. మామిడి, కోకో, వరి పంటల అధిక దిగుబడులు సమయంలో రైతులు నష్ట పోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టి.. అన్నదాతలకు అదనపు ధర చెల్లించిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి... మిర్చి రైతులకు మద్దతు ధర కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు ఎటువంటి నష్టం, కష్టం రాకుండా రైతుల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అదే విధంగా వచ్చే వ్యవసాయ సీజన్ లో పంటలు వేసేప్పుడు రైతులు కూడా వ్యవసాయ అధికారుల సలహాలను స్వీకరించాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ వెంకటమురళి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు, పంగులూరు తహశీల్దార్ పి.సింగారావు, అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వరగాని పద్మావతి, మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, పార్టీ మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జైలులో ఉన్న నాయకులను కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చిన్నగుడిపాడు గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ ఘర్షణల నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ వల్లభనేని పవన్‌కుమార్‌తో పాటు మరికొంత మంది మార్కాపురం సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం మార్కాపురం సబ్ జైలుకు వెళ్లి వల్లభనేని పవన్ కుమార్‌తో పాటు మరికొందరితో ములాఖత్ అయ్యారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ పరంగా అండగా ఉంటుందని, కేసులకు భయపడాల్సిన పని లేదని అన్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు ఉన్నారు.

లైసెన్సు డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని రైతులు ఖరీఫ్‌లో సాగు చేసే పంటలకు వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయాధికారి కె నీరజ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ విత్తన కొనుగోలుకు సంబంధించి బ్యాచ్ నంబర్, తయారీ తేదీ మొదలైన వివరాలు నమోదు చేసిన బిల్లులను వ్యాపారి నుంచి తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. అనధికారికంగా విత్తనాలు అమ్మే వ్యక్తుల నుంచి కొనుగోలు చేయరాదు. ఇలాంటి నకిలీ విత్తనాలు కొంట రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పత్తి, కంది, మిర్చి, ఇతర హైబ్రిడ్ విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు వహించాలి. బిల్లులు ఇవ్వకపోతే విత్తనాలు కొనరాదు. అనధికారికంగా విత్తనాలు అమ్మే వ్యక్తుల గురించి వ్యవసాయ అదికారులకు గానీ, పోలీసులకు గానీ ఫిర్యాదు చేయాలి. నాణ్యతపై అనుమానం ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికి తెలియజేయాలి.

అన్ని వసతులతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్

డాక్టర్స్ జరీ నా పర్వీన్

ప్రజాశక్తి-వేమూరు

నియోజకవర్గ కేంద్రం వేమూరులో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అన్ని వసతులతో రోగులకు వైద్య చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉందని దీనిని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని వైద్యులు సయ్యద్ జరీనా పర్వీన్ సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తి దినపత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ వేమూరులో కోట్లాది రూపాయలు వెచ్చించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని, దీని ద్వారా నియోజకవర్గంలోనే కాక ఇతర నియోజకవర్గాల ప్రజలు కూడా ఇక్కడ అందుతున్న అత్యుత్తమ సేవలను సద్వినియోగపర్చుకుంటున్నట్లు చెప్పారు. కానీ ఇక్కడ నిర్మించిన రెండు భవనాలు వేరువేరుగా ఉండటంతో వైద్య సేవలు అందించటానికి కొంతమేర ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఇక్కడ ఉన్న వైద్యులు చాకచక్యంతో రోగులకు విలువైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అదే రీతిలో గతం కంటే ఇక్కడ పారిశుధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుని రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టామన్నారు. స్థానిక శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో వైద్యశాలకు మరిన్ని సదుపాయాలను ఏర్పాటు చేసి రోగులకు చికిత్సలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గతంలో పిట్టలవానిపాలెం ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పనిచేసే నా అనుభవం ఉండటతో ఇక్కడ కూడా వైద్యశాలలో సేవా దృక్పథంతో అన్ని రకాల వైద్య చికిత్సలు అందించి ప్రజలు ప్రైవేటు వైద్యశాలను ఆశ్రయించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా గతం కంటే ప్రస్తుతం ఓపి సంఖ్య కూడా పెరిగిందని తనతో పాటు తన సహా అన్ని విభాగాల వైద్యులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి రోగులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నారని చెప్పారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్, స్పెషలిస్ట్ ఫర్ గైనకాలజిస్ట్‌గా ఉన్న జరీనా ఫర్విన్ నియోజకవర్గంలో ఏ ఒక్కరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వదిలి బయటకు వెళ్ళరాదు అనే దక్పథంతో ఇక్కడ చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు పదిమందికి పైగా పదిమంది స్పెషలిస్ట్ వైద్యులు ఈ వైద్యశాలలో ఉన్నారని ఏ సమయంలో నైనా అత్యవసర సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల వారు ప్రతి విషయానికి ప్రైవేటు వైద్యశాలను ఆశ్రయించి ఆర్థికంగా చితికి పోరాదని ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే గడచిన రెండేళ్ల కాలంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పట్ల ప్రజలకు నమ్మకం కలిగిందని, మరింత మంది ఈ వైద్యశాలలో అందే సేవలను పొందాలని తెలిపారు

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సు పరిపాలనకు తొలి ఏడాది కరపత్రాలను టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గంలో రూ.125 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చెప్పడతామని పేర్కొన్నారు. తొలి ఏడాదిలో నియోజకవర్గంలో జరిగిన అభివద్ధి, ప్రజలకు అందిన సంక్షేమాన్ని ఇంటింటికీ చేరవేయాలని, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు ఎంపిపి కందుల వెంకటయ్య, టిడిపి నాయకులు సుబ్బారావు, సేవ్యా నాయక్, పయ్యావుల ప్రసాద్, పెరుమాళ్ల మల్లికార్జున, బివి సుబ్బారెడ్డి, మెడబలిమి అచ్యుతరావు, శనగా నారాయణరెడ్డి, ఆళ్ల నాసర్‌రెడ్డి, అనుమాలశెట్టి సుబ్బారావు, చీదెళ్ల నాగేశ్వరరావు, యల్లయ్య, కంచర్ల సత్యనారాయణరెడ్డి, చిట్టేల వెంగళరెడ్డి, కొత్తమాసు సుబ్రమణ్యం, పాలడుగు వెంకట కోటయ్య, కేశనపల్లి మల్లికార్జున, మేగడం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

విశాఖపట్నం షీలా నగర్‌కు చెందిన శ్రీమతి రాళ్లపల్లి ఆంజనీదేవి W/o అనంత పద్మనాభ శాస్త్రి తెలియజేయునది ఏమనగా నేను 02-05-2025వ తేదిన ఒంగోలు ధారావారివీధి లోని మా ఇంటి నుండి కమ్మపాలెం Extenstion కాకతీయ నగర్‌కు మా స్థలంకు వెళుతుండగా రిజిస్టర్ సెటిల్ మెంట్ డాక్యుమెంట్ నెంబర్ 10423/2019 Date 28-11-2019 నాబ్యాగ్ నుండి పోయింది నేను వెళ్ళిన దారిలో ఎంత వెతికినను దొరకలేదు. దొరికిన వారు ఈక్రింది చిరునామాకుగాని ఫోన్ నెంబర్ కు గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
రాళ్లపల్లి అంజనీదేవి
ధారావారివీధి, ఒంగోలు
ఫోన్ నెం.8332851078

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేయాలని నూతన కమిషనర్ ఈవీ రమణబాబును ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వచ్చిన ఆయన నూతన కమిషనర్ ఈవీ రమణబాబు సన్మానించారు. అనంతరం మాట్లాడారు. కమిషనర్ రమణబాబు గతంలో చేసిన మున్సిపల్ కేంద్రాలలో బాగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారని, అదే విధంగా గిద్దలూరు మున్సిపల్ కేంద్రాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతూ, పట్టాణ అభివృద్ధికి మరింత కృషి చేయాలని, పట్టణంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని చక్కదిద్దేలా తమవంతు ప్రయత్నం చేయాలని కోరారు. అలాగే పట్టణంలోని అభివృద్ధి పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్‌కు సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టాణాభివృద్ధికి కృషి చేయాలి

గిద్దలూరు పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులు కృషి చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన అజెండాలోని అంశాలను పరిశీలించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కౌన్సిల్ సభ్యులతో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. నగరంలో పరిశుభ్రత, తాగునీటి సమస్యల పరిష్కారానికి సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావు దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్, మాజీ మంత్రి శిద్దా

కృష్ణారావు దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక ఎన్ఎస్పి కార్యాలయం ప్రాంగణంలో సోమవారం జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎన్ఎస్పి లస్కర్ జలదంకి వెంకట కృష్ణారావు, పద్మావతి దంపతులను ఎమ్మెల్యే విజయ్‌కుమార్, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఒంగోలు టౌన్ ప్రెసిడెంట్ కే రామ్మోహన్రావు అధ్యక్షత వహించారు. 37 సంవత్సరాల పాటు ఎన్ఎస్పి శాఖలో కృష్ణారావు విశిష్ట సేవలు అందించారని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి డిప్యూటీ ఎస్సి ఎం రామకృష్ణ, ఎన్ఎస్పి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ పద్మావతి, జిల్లా ఇరిగేషన్ అసోసియేషన్ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎస్‌కె కరిముల్లా బాషా, రమణారెడ్డి, దేవేంద్ర, అరుణ, ఎన్ఎస్పి డిసి సంఘాల అధ్యక్షులు రామా శ్రీనివాసరావు, కంకణాల వేణు, ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, దామచర్ల శ్రీనివాస రావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, నీటి సంఘాల అధ్యక్షులు అబ్బూరి శీనివాసరావు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు, పారిశ్రామికవేత్త శిద్దా ప్రకాశ రావు, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదిరినారాయణ, జిల్లా ఆర్యవైశ్య నాయకులు పబ్లిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I,TUNUGUNTA ANIL KUMAR(Old Name) S/o.RAMAKRISHNA RAO Residing at Flat No.404,South Street,Satyabhama Apartment, Ongole,Prakasam District,Andhra Pradesh. I have changed my surname as THUNUGUNTLA ANIL KUMAR(New Name) S/o.RAMAKRISHNA RAO Hence after my surname is Known as THUNUGUNTLA ANIL KUMAR (New Name) S/o.RAMAKRISHNA RAO will be applicable for all purpose

CHANGE OF NAME

I, CHUNDURI TEJA NAGA RAMKRISHNA, S/o. Venkata Ramana Rao resident of 8-53 Redla bazar, Vetapalem, Bapatla District, Andhra Pradesh-523187. my passport bearing number : H7686226 wrongly printed as have changed my Name from CHUNDURI THEJA NAGA RAMAKRISHNA to CHUNDURI TEJA NAGA RAMAKRISHNA as per affidavit dated 29-06-2025 before public Notary, Ongole.

పత్రికా ప్రకటన

నా క్లయింట్ అయిన భీమా శ్రీనివాస్ తండ్రి భీమా వెంకటేశ్వరరావు వయస్సు 59 సం॥ ఒంగోలు రామ్‌నగర్ 1వ లైను రామ్‌బాగీచ అపార్ట్‌మెంట్ ఫస్ట్ ఫ్లోర్ ప్లాట్ నెం.105రులో నివసించుచున్నాడు. తేది. 25/06/2025న నా క్లయింటు అన్నగారయిన భీమా శివప్రసాదు గారి పేరున తే. 25/08/1981దిన విక్రయించిన ద.వే.నెం. 3872/1981 ఒంగోలు రూరల్ గ్రామ సర్వే నెం. 150/1A రూలోని ప్లాటుకు సంబంధించి డాక్యుమెంటును జిరాక్సు తీపించుటకు కవరు సంచిలో పెట్టుకొని నెల్లూరు బస్టాండు జిరాక్సు షాపుకు పోగా బండికి తగిలించిన కవరు పోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది ఫోను నంబర్లకు తెలియపరచగలరు.

భీమా శ్రీనివాస్
ఫోన్ నెం. 9949844675, 7702184181

బహిరంగ వేలం ప్రకటన

ది. 03-07-2025 ఉదయం 11.00 గంటలకు బాపట్ల మండలం అడవి గ్రామపంచాయతీ పరిధిలో ని సూర్యలంక బీచ్ నందు గల తుఫాన్ షెల్టర్ నందు 1) బెంచీలు మరియు గొడుగులు ఏర్పాటుచేసుకొనుటకు. 2)లాకర్ రూమ్ కొరకు బహిరంగ వేలం జరుగును. కాలపరిమితి 04-07-2025 to 30-09-2025 అనగా మూడు నెలలు మాత్రమే. వేలం లో పాల్గొనేవారు 25000.00 డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొన వలెను. పాట దక్కించుకున్న వారు అదే రోజు 50% చెల్లించవలెను. మిగిలిన మొత్తం 50% 15 రోజులలోపు చెల్లించవలెను.

పంచాయతీ కార్యదర్శి అడవి గ్రామపంచాయతీ
బాపట్ల మండలం

ఏసీబీ వలలో దేవాదాయశాఖ అధికారి

రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

ఏసీబీకి పట్టుబడిన దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు

ప్రజాశక్తి-కొల్లూరు

లంచం తీసుకుంటూ కొల్లూరు దేవాదాయ శాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. సోమవారం ఏసీబీ అధికారి మహేంద్ర మత్తే మీడియాతో మాట్లాడారు. కొల్లూరు సెంటర్లో శివాలయం దేవస్థానం కింద సుమారు 25 షాపులు ఉన్నాయి. ఈ షాపులు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేస్తూ ఉంటారు. ఈ సంవత్సరం 22వ షాపుకు సంబంధించిన వ్యక్తి వంకాయల లక్ష్మణ్ నారాయణ మృతి చెందారు. ఈ షాప్‌ని తన కుమారుడైన వంకాయల సాయి తన పేరున బదిలీ చేయమని ఈవోను అడిగారు. ఇందుకు ఈవో లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.70 వేలు ఇస్తానని ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరింది. వంకాయల వెంకట సాయి ఎండోమెంట్ అధికారికి 60 వేలు ఇచ్చారు. మిగిలిన 10 వేలు ఇవ్వమని డిమాండ్ చేస్తుండగా వెంకట సాయి అవినీతి నిరోధక శాఖకి ఫోన్ చేశారు. అధికారులు సోమవారం గుంటూరు నుంచి వచ్చి మిగిలిన రూ.10 వేలు ఇస్తుండగా ఎండోమెంట్ అధికారి ఎన్.శ్రీనివాసరావుని ఏసీబీ అధికారి మహేంద్ర మత్తే వారి బృందం రెడ్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదే కాక 25 షాపుల వ్యాపారస్తులని రెన్యువల్ చేయాలంటే ప్రతి మూడు సంవత్సరాలకి 100 శాతం పెంచుతానని బెదిరించడంతో షాపు యజమానులు మేమంతా కట్టలేమని తగ్గించమని అడగగా ఒక్కొక్క షాపుకి రూ.15 వేలు ఇస్తే 30 శాతం తగ్గిస్తానని షాపు యజమానులను బెదిరించాడు. దీంతో వ్యాపారులను కలిసి ఏసీబీకి ఫోన్ చేసి చెప్పడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఎవరైనా లంచం అడిగితే 1064 అవినీతి నిరోధశాఖకి ఫోన్ చేసి చెప్పాల్సిందిగా ఏసీబీ అధికారులు కోరారు.

మేనిఫెస్టో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబు

వైసీపీ రీజనల్ ఇన్‌ఛార్జి కారుమూరి నాగేశ్వరరావు

మాట్లాడుతున్న కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడని వైసీపీ నేతలు దుయ్య బట్టారు. సోమవారం నాడు ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ రీజనల్ ఇన్‌ఛార్జి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నో ప్రగల్భాలు పలికిన చంద్రబాబు హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని ఆరోపించారు. కుటుంబానికి రూ.1.04 లక్షలు ప్రయోజనం కల్పిస్తానని హామీ ఇచ్చిన బాబు ప్రజలను నిలువునా మోసం చేసారన్నారు. జగన్ మెహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు అదనంగా టిడిపి ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని ప్రజలు నమ్మితే, వారి నమ్మకాన్ని నట్టేట ముంచారని విమర్శించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మానిఫెస్టో హామీలతో పాటు సూపర్ సిక్స్ హామీలు అమలుపై ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. పైగా మానిఫెస్టో ఎప్పుడో పూర్తి చేసినట్లు గడపగడపకు ప్రచారం చేస్తున్నారని ఎన్నికల హామీలు అమలు చేయకుండానే ప్రజలను మోసగించటం సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. తల్లికి వందనం పేరుతో అమ్మ ఒడి పథకాన్ని నీరుగార్చారని, కేవలం పది పదిహేను శాతం మాత్రమే అమలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్తిత్తి హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ఏడాది పాలనలో ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. మోసపూరిత హామీలు ఇచ్చిన చంద్రబాబును, శాసనసభ్యులను ప్రజలు నిలదీయాలని అని పిలుపునిచ్చారు. కాగా లిక్కర్ స్కాం లేకుండానే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై తప్పుడు కేసు బనాయించినట్లు ఆయన ఆరోపించారు. పార్టీ రాష్ట్ర నేత జగన్మోహన్ రెడ్డితో పాటు రాజకీయాల్లో చురుగ్గా ఉంటున్న చెవిరెడ్డిని నైతికంగా దెబ్బతీసేందుకు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారని, ఈ అరెస్టును ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబు చేసిన మోసాలను ప్రచారం చేయనున్నట్లు సందర్భంగా ప్రకటించారు. సమావేశంలో జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, డాక్టర్ మెరుగు నాగార్జున, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, పార్లమెంట్ సమన్వయకర్త బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజక వర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు, అన్న వెంకట్ రాంబాబు, దద్దాల నారాయణ, బొట్ల రామారావు, కొమ్మూరి కనకారావు, కాకుమాను రాజశేఖర్, కటారి శంకర్, ఇమ్రాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.

కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు

ప్రజాశక్తి-వెలిగండ్ల

సోమవారం తహశీల్దార్ వి.వాసు అధ్యక్షతన కౌలు రైతుల కార్డుల గురించి సమావేశం జరిగింది. సమావేశంలో ఏవో తమ్మినేని శిల్ప ఆధ్వర్యంలో వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వాసు మాట్లాడుతూ ఈ సంవత్సరం మండలానికి 920 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామంలోని కౌలు రైతులకు మరియు భూ యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయధికారి శిల్ప మాట్లాడుతూ కౌలుకు పొలం తీసుకుని సాగు చేసే రైతులు కౌలు కార్డు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే పంటల బీమా, పంట రుణము, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ శాఖ నుంచి వచ్చే రాయితీలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వచ్చే రాయితీలు పొందుటకు తప్పనిసరిగా కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం ఉండాలన్నారు. దేవాదాయ భూములకు కూడా పంట సాగు పత్రాలు ఇవ్వవచ్చని, మండలంలోని కౌలుకు సాగు చేసే రైతులందరూ గ్రామ రెవెన్యూ అధికారి లేదా గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ ఉద్యానవన సహాయకులను సంప్రదించి పంట సాగు పత్రం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు, ఏఈఓలు ఎన్.పుల్లయ్య, బి.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పశువుల్లో వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

పశువుల్లో వ్యాధుల పట్ల పోషకులు తగు జాగ్రత్తలు పాటించాలని మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని డిజిపేట పరిధిలోని బోడవలదిన్నె గ్రామంలో నట్టల నివారణ మందును గొర్రెలకు మేకలకు తాపించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు తోడేటి గోపి, టిడిపి నాయకులు బొబ్బురి రమేష్, బోడవులదిన్నె గొర్రెల సంఘం నెంబర్ రాగసాని పుల్లయ్య, పశువైద్యాధికారి మునీర్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

అధికారులు బాధ్యతగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికా రులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో త్రాగు నీటి పరిస్థితిపై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మోహన్‌తో, గ్రామాలలో అంతర్గత రోడ్లు, అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవన నిర్మాణాల గురించి పిఆర్ ఏఈ బ్రహ్మయ్య, ఉపాధి హామీ పథకం పనుల గురించి ఏపీవో శ్రీనివాస నాయక్, విద్యుత్ సమస్యల గురించి ఏఈ షేక్ రసూల్‌లతో సమీక్షించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే ఉద్యానవన పంటల గురించి అధికారులతో పాటు నాయకులు కూడా ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు పనికొచ్చే విధంగా పనులు చేయాలని, పనులు చేసిన వారికి సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. నాయకులు గ్రామాలలోని సమస్యలను ఒక బుక్‌లెట్‌లాగా తయారుచేసి అధికారుల సహకారంతో ఆ సమస్యలను పరిష్కారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేశారని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని చెప్పారు. గ్రామాలలో లేని అంగన్వాడీ కార్య కర్తలను గుర్తించి వారి స్థానంలో వేరే వారిని నియమించాలని సిడిపిఓ కృపావరంను ఆదేశించారు. లోవోల్టేజ్ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని విద్యుత్ శాఖ ఏఈ రసూల్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డీఎల్‌డిఓ, మండల ప్రత్యేక అధికారి శ్రీని వాసరెడ్డి, ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య, తహశీ ల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, టిడిపి మం డల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, షీప్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు తోడేటి గోపి, టిడిపి నాయకులు ఎన్సీ మాలకొండయ్య, మన్నె పల్లి శ్రీనివాసులు, చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బత్తుల రమణయ్య, జి.వెంకట్రామరాజు, బొ బ్బూరి రమేష్, షేక్ రజాబ్ భాష, కె.ఏసు రత్నం, చావా చంద్రశేఖర్, షేక్ షాను, సర్పంచ్ లు శ్రీరామ్ పద్మావతమ్మ, ముప్పాళ్ళ శ్యామల మ్మ, కొండూరు కొండయ్య, ఎస్.రుక్మిణమ్మ పాల్గొన్నారు.

బోల్తా పడిన బస్సు

అదుపుతప్పి బస్సు బోల్తా

ఐదుగురికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రయాణీకులతో వెళ్తున్న బస్సు అదుపు తప్పి సైడు కాలువలో బోల్తా పడింది. ఈ సంఘటన టంగుటూరు మండలం పొందూరు గ్రామ శివారున సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఒంగోలు నుంచి పొందూరుకు ప్రయాణీకులతో ఆర్‌టిసి బస్సు బయలు దేరింది. ఎం.నిడమానూరు దాటిన తరువాత బసిరెడ్డి స్కీం సమీసంలో బస్సు అదుపు తప్పింది. ఈ క్రమంలో రోడ్డు అంచున కాలువలోకి దూసుకు పోయి బోల్తా పడింది. అదే సమయంలో విద్యుత్ స్తంభాన్ని తాకడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ స్తంభం విరిగి పడినట్లయితే, విద్యుత్ సరఫరాతో పెద్ద ప్రమాదం జరిగేదని ప్రయాణీకులు, స్థానికులు తెలిపారు. బస్సు అదుపు తప్పిన సమయంలో 15 మంది ప్రయాణీకులు గట్టిగా కేకలు వేస్తూ భయంతో ఆందోళన చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో అటుగా పోతున్న వారు ప్రమాదాన్ని చూసి బస్సులోని ప్రయాణికులను బయటకు తీసి రక్షించారు. ప్రమాదంలో ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా, ప్రాణాలతో బయట పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

29 వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-కురిచేడు

సరైన పత్రాలు లేని 29 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కురిచేడు మండలం ఆవులుమంద పంచాయతీ పరిధిలోని ప్రతిజ్ఞపురి కాలనీలో సోమవారం ఉదయం దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో త్రిపురాంతకం సర్కిల్ పోలీస్ అధికారులు మరియు వారి సిబ్బంది కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. 29 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నేర నియంత్రణకు సాంఘిక కార్యక్రమాలు అడ్డుకట్టకి పోలీస్ శాఖ నిర్వహించే ఆపరేషన్‌కి ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సీఐ హసేన్, కురిచేడు ఎస్సై ఎం.శివ, దొనకొండ ఎస్సై త్యాగరాజు, త్రిపురాంతకం మెసేజ్ శివ బసవరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గాలి వీస్తే గందరగోళమే!

గంటల తరబడి విద్యుత్ సరఫరాకు ఆటంకం..

అల్లాడిపోతున్న ప్రజలు

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం పరిసర గ్రామాలలో చిన్నచిన్న ఈదురు గాలులకు సైతం విద్యుత్ సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. దీంతో అటు వ్యాపారులు ఇటు గృహస్తులు అనేక అవస్థలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్తే బ్రేక్ డౌన్స్ వల్ల ఆటంకం కలుగుతుందని చెప్తున్నారు. గంటల తరబడిగా విద్యుత్ సరఫరా లేకుండా పోవడంతో ప్రజల అవస్థలు చెప్పనలవిగా లేవు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భీమా చెక్కు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రమాద బీమా అందజేత

ప్రజాశక్తి - సంతమాగులూరు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన షేక్ నాసర్ వలి (కత్తి నాసర్ వలి) తెలుగుదేశం సభ్యత్వం పొంది ఉండటంతో అతని భార్య షేక్ అనీఫాకు టిడిపి నిధి నుండి రూ.5 లక్షల భీమా చెక్కును చిలకలూరి పేటలోని తన నివాసంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఏల్చూరు ఎంపిటిసి షేక్ ఆదం షఫీ, సొసైటీ మాజీ అధ్యక్షులు డి గాలెయ్య, నాయకులు నక్కా వెంకటేశ్వర్లు, బండారు వెంకటేష్, షేక్ ఖాదర్ బాబు, గండుమల్లి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్వాహకులతో నరేంద్రవర్మ

కృష్ణ సాయి ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

వైద్య రంగంలో అధునాతన సాంకేతికత జోడించి ఎంతటి క్లిష్టమైన ఆరోగ్య సమస్యకైనా మెరుగైన వైద్యం అందించే రీతిలో పట్టణంలో ఏర్పాటు చేయాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కృష్ణ సాయి హాస్పిటల్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వం అందించే ఉచిత వైద్యతోపాటు ప్రైవేటు వైద్యులు సొంత లాభం కొంత మానుకొని ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. జిల్లా స్థాయికి తగ్గట్లు కార్పొరేట్ స్థాయిలో వైద్య రంగం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలను ఆయన ఆసుపత్రి నిర్వహకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, న్యాయవాది బోగిరెడ్డి రమేష్, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

విశ్వశాంతి పాఠశాలలో దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూలులో ఉచిత దంత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. గుంటూరు జిల్లా తెక్కెళ్ళపాడుకు చెందిన సిబార్ దంత వైద్యశాల నుండి 20 మంది నిపుణులైన దంత వైద్య బృందం ఈ శిబిరాని హాజరై విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు చేశారు. దంత ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ప్రాథమిక దంత పరీక్షలు నిర్వహించారని పాఠశాల కరస్పాండెంట్ ఎంపి వెంకట్రావు తెలిపారు. 1600 మంది విద్యార్థులు దంత వైద్యులచే పరీక్షించుకున్నట్లు తెలిపారు. దంతాల సంరక్షణ, సరైన బ్రషింగ్ పద్ధతులు, దంత క్షయాన్ని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులు, ఉపాధ్యాయులకు వివరించారు. పాఠశాల హెచ్ఎం ఫణి పార్థసారథి, డాక్టర్ టి దేవకి, డాక్టర్ సృజన పాల్గొన్నారు.

రోజుకు వెయ్యి బేళ్లు కొనుగోలు చేయాలి

మంత్రికి రైతు నాయకులు గంగయ్య వినతి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఎఎంసి ఎదురుగా ఉన్న గోడౌన్‌లో నల్లబర్లి పొగాకు రెండవ కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా కౌలు రైతు సంఘం, రైతు సంఘం నాయకులు సిహెచ్ గంగయ్య మంత్రి రవికుమార్, ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. పర్చూరు కొనుగోలు కేంద్రంలో చాలా తక్కువ సంఖ్యలో పొగాకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కనీసం రోజుకు వెయ్యి బేళ్లు కొనుగోలు చేయాలని కోరారు. వివక్షత చూపకుండా అందరి పొగాకు కొనుగోలు చేయాలని అన్నారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రైతులకు కొనుగోలు తేదీని కనీసం నాలుగు రోజులు ముందే తెలియచేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షుడు బండి శంకరయ్య, ఎం డేవిడ్, కె శ్రీనివాసరావు ఉన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న సిహెచ్ గంగయ్య

పంగులూరు : నల్లబర్లి పొగాకు కొనుగోలు కేంద్రాల్లో రోజుకి వెయ్యి బేల్లు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్ యార్డులో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించేందుకు వచ్చిన మంత్రులు కొలుసు ప్రాథసారథి, గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు, కలెక్టర్ వెంకట మురళికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.

సముద్ర ముఖద్వారం పునరుద్ధరించాలి

మత్స్యకారులపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

మత్స్యకారుల ఉద్యమాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలని వామపక్ష పార్టీలు, మత్స్య కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. గత 15 రోజులుగా మత్స్యకారులు తమ వృత్తికి అనుగుణంగా సహజసిద్ధంగా ఉన్న సముద్రం ముఖ ద్వారాన్ని పునరుద్ధరించాలని ఆందోళన చేస్తున్న నేపథ్యంలో గత మంగళవారం జిల్లా కేంద్రంలో ఆందోళన నిర్వహించి కలెక్టర్‌ను కలిసిన సందర్భంలో దానిపై విచారణ కమిటీని కలెక్టర్ నియమించారని పేర్కొన్నారు. విచారణ పూర్తి కాకుండానే కొందరు ఆక్రమణ దారులకు అనుకూలంగా మత్స్యకార ఉద్యమానికి రాజకీయ రంగు పులుముతూ సమస్యను దారి మళ్ళించేందుకు వైసిపి నాయకులే ఉద్యమాన్ని చేపడుతున్నారని ప్రచారం చేస్తున్నారని అన్నారు. మత్స్యకారులు ఆ ప్రచారాన్ని ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు మాట్లాడుతూ వివాదాస్పదమైన భూమిని

వామపక్షాల నిరసనలో మాట్లాడుతున్న బాబురావు

ఆక్రమించడంలో ఆక్రమణ దారులకు అనుకూలంగా వ్యవహరించిన, కబ్జాదారు లుగా ఉన్న వారు గతంలో మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి వర్గానికి చెందినవారని, ప్రస్తుత ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వర్గీయులు ఉన్నారని ఆరోపించారు. గతంలో వైసిపి కార్యకర్తగా ఉన్నవారు ప్రస్తుతం టిడిపి లో నరేంద్రవర్మకు అనుచరుడిగా కొన సాగుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వాడరేవు సర్పంచి ఎరిపల్లి రమణ, మత్స్యకార జెఎసి నాయకులు సైకం రాజశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్, మత్స్యకార సంఘాల నాయకులు పిక్కి శామ్యూల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం

ప్రజాశక్తి - రేపల్లె

పిఎంవై ఎన్టిఆర్ నగర్‌లో వీధిలైట్ల ఏర్పాటు, మంచినీళ్ల అందించటంలో మునిసిపల్ అధికారులు విఫలం అయ్యారని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ ఆరోపించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. పట్టణ పేదల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ కె సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. అక్కడి నుండి ప్రదర్శనగా వెళ్లి తహశీల్దారు ఎం శ్రీనివాసరావును కలిశారు. కాలనీలో నూతన రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని, అప్పటి వరకు తాత్కాలికంగా రేషన్ అందించాలని పిజిఆర్ఎస్‌లో తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ అధికారులు ఇళ్ళు కట్టుకోవాల్సిందేనని ఒత్తిడిచేస్తే ఇళ్ల స్థలాలు పొందిన పేదలు అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నారని తెలిపారు. కాలనీ

మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్

అభివృద్ధి కమిటీ కన్వీనర్ వి ధనమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రించిందని, ప్రస్తుత ప్రభుత్వం తాగటానికి మంచినీళ్ళు, వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు కె ఆశీర్వాదం, డి అగస్టిన్, కె రమేష్, ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కో కన్వీనర్ కె రవికుమార్, పి శ్రీనివాసరావు, కె వీరాంజ నేయులు, ఫర్జానా, కనకదుర్గ, సుధాదేవి, గౌసే పాల్గొన్నారు.

గుండ్లకమ్మ సమీపంలో రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

నూతనంగా ప్రారంభించిన వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తిమ్మాయపాలెం రోడ్డులోని గుండ్లకమ్మ సమీపంలో కెఎస్‌బి ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ పూల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుచికరమైన ఆ హారం అందిస్తే ఎంత దూరంలో ఉన్న వ్యాపారం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కోనేటి శేఖర్ బాబు, కోనేటి అనిల్,

రెస్టారెంట్ ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

కోనేటి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఇంజనీరింగ్ కార్మికులు

కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన

ప్రజాశక్తి - రేపల్లె

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నల్లరిబ్బన్లుతో కళ్ళకు గంతలు కట్టుకుని యూనియన్ పట్టణ అధ్యక్షులు డి ప్రభాకరరావు నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ఆందోళనలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురు కళ్ళకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ (వాటర్, పార్కు, వెహికల్ డిపో మెకానికులు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్) కార్మికుల జీతాలు పెంచాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు 17 రోజులకు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని చేస్తున్న ఆందోళన పరిష్కరించాలని కోరారు. జీతాలు పెంచి ఆప్కాస్‌లో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి 'తల్లికి వందనం' వర్తింపచేయాలని, సంక్షేమ పథకాలు కార్మికుకు వర్తింప చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో చేసిన 17 రోజుల సమ్మెకు సంబంధించిన జీఓలు విడుదలచేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, జిఒ నెంబర్ 36 ప్రకారం రూ.24,500 వేతనం అమలు చేయాలని అన్నారు. 12వ పిఆర్సి అమలుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణి లాల్, ఇంజనీరింగ్ కార్మిక నాయకులు ఎన్ రవి, కె రాఘవేంద్రరావు, శివ, యువరాజు, రవి, గీత, అనూష, సిఐటియు కె రమేష్ పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జివి కొండారెడ్డి కోరారు. మండలంలోని శంకరాపురంలో సిపిఎం శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. మునిపెన్నడు లేని విధంగా గతేడాది పొగాకు సగటు ధర కేజీకి రూ.275 ఉంటే ఈ ఏడాది మేలు రకం పొగాకు సగటు ధర రూ.230కి మించటం లేదని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు, బోడపాటి హనుమంతరావు, పంట ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, రాజా రమేష్, రామాంజనేయులు, సుబ్బారావు, నారాయణ, అన్నమయ్య, పున్నారావు, వెంకటేశ్వర్లు, రవి, జయమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ ఎస్తేరమ్మ

అజెండా ఏకగ్రీవంగా ఆమోదం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో పల అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ చైర్పర్సన్ ఎస్తేరమ్మ అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలో అభివృద్ధి పనులకు సంబంధించిన అజెండాలో పొందుపరిచిన 15 అంశాలను ఆర్ఐ అర్జునరావు సభ్యులకు చదివి వినిపించారు. కౌన్సిల్‌లో సభ్యులు అజెండాలోని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించడంతో సమావేశం ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో కమిషనర్ డి రవీంద్ర, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ..

- ప్రభుత్వ వైఫల్యాలపై వైసిపి ప్రచారం

- క్యూఆర్ కోడ్ విడుదల

క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఏడాది పాలనలో చంద్రబాబు మోసాలను ప్రజల్లో విస్తతంగా ప్రచారం చేయాలని వైసిపి నేతలు పిలుపు నిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో విస్తత స్థాయి సమావేశంలో సోమవారం నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూ ఆర్ కోడ్‌ను విడుదల చేశారు. అనంతరం బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ప్రచార కార్యక్రమం దశల వారీగా నిర్వహిం చాలన్నారు. రెండో దశ ఈనెల 4 నుంచి 12లోపు నిర్వహించలన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త, ఇన్‌ఛార్జి, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఆయా అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీల సభ్యులు పాల్గొనాలని తెలిపారు. మూడో దశ ఈనెల 13 నుంచి 20లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు మండలస్థాయిలో విస్తత సమావేశాలు నిర్వహించాలన్నారు. ఇందులో మండల అధ్యక్షులు, మండల కమిటీలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఆయా కమిటీల సభ్యులు హాజరు కావాలన్నారు. నాలుగో దశ ఈనెల 21 నుంచి ఆగస్టు 4లోపు గ్రామస్థాయిలో నిర్వహించాలన్నారు. మాజీ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ మేరుగు నాగార్జున మాట్లాడుతూ గ్రామ స్థాయి కార్యక్రమ నిర్వహణను సమన్వయం చేసుకునేందుకు మండల స్థాయిలో రెండు కమిటీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీలు ప్రతిరోజూ కార్యక్రమం జరుగుతున్న గ్రామాన్ని సందర్శించి, గ్రామ పార్టీ అధ్యక్షుడితో సహా ఇతర కార్యకర్తలు, కమిటీ మెంబర్లు సమక్షంలో చంద్రబాబు మోసాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం 2024 ఉమ్మడి మేనిఫెస్టో క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, వైసిపి ఇన్‌ఛార్జులు, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, జడ్‌పిటిసి, ఎంపిపిలు, వైసిపి మండలాల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న మంత్రి స్వామి

వినతులు స్వీకరించిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తూర్పునాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి సోమవారం వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులుకు సంబంధిత అధికారులకు పంపారు. అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు.

బోడె ప్రసాద్‌తో దామచర్ల సత్య

బోడె ప్రసాద్‌ను కలిసిన సత్య

ప్రజాశక్తి-టంగుటూరు : పెనమలూరులోని టిడిపి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌ను రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యాక్రమాల గురించి చర్చించుకున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-మద్దిపాడు : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇఆర్ఒ వర కుమార్ సోమవారం పరిశీలించారు. మద్దిపాడు, బసవన్నపాలెం, ఇనమనమెళ్ళూరు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. వరకుమార్ వెంట తహాశీల్దారు ఆదిలక్ష్మి, సర్వేయర్ సుశీల్ ఉన్నారు.

సమ్మె నోటీసు అందజేత

సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

కార్మికులకు నష్టం చేకూర్చే కార్మిక చట్టాలను రద్దు చేయాలని, ఐసిడిఎస్‌ను బలోపేతం చేయా లని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ ఈనెల 9 నిర్వహిస్తున్న దేశావ్యాప్త సమ్మెలో అంగన్‌వాడీలు పాల్గొంటున్నట్లు యూనియన్ నేతలు తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, జిల్లా కోశాధికారి కెవి,సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పీడీ కార్యాలయంలో సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. దేశవ్యాప్త సమ్మెలో జిల్లా పరిధిలోని అంగన్‌వాడీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు కస్తూరి, పద్మావతి పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక చొరవ

ఎస్‌పి ఏఆర్. దామోదర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా ఫిర్యాదుల పట్ల ప్రత్యేక చొరవ చూపి బాధితులకు న్యాయం చేయాలని ఎస్‌పి ఎఆర్.దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారులు తమ సమస్యలను ఎస్‌పికి వివరించి వినతి పత్రాలు అందజేశారు. ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను ఎస్‌పి అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు,జాబ్ మోసాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి సెల్ ఇన్‌స్పెక్టర్ దుర్గా ప్రసాద్, డిటిసి షమీముల్లా, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై.పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఈనెల 9న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశం సోమవారం నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు.. వీటిని రద్దు చేసి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయరాదని, పెన్షను ఉపాధి భద్రత కల్పించాలని నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు, శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొనాని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పి. హనుమంతరావు, సిహెచ్.పద్మ, చుంచు శేషయ్య, సుబ్బారావు, ఎంఎస్. సాయి పాల్గొన్నారు.

సుపరిపాలనకు తొలి అడుగు 'ఇంటింటికీ టీడీపీ'

ప్రజాశక్తి - రేపల్లె

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా తమ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుందని, ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో జూలై 2నుండి ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య ఇంటింటికి టిడిపి కార్యక్రమం విజయవంతం చెయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల వద్దకు వెళ్లి ఏడాది కాలంలో చేసిన మంచిని ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు తెలుసుకొని పార్టీ అధినాయ కత్వానికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను రూ.3వేల నుండి రూ.4వేలకు పెంచామని గుర్తు చేశారు. 1వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యార్థులు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వంద నం ద్వారా ఆర్థిక సాయం అందించామని అన్నారు. దీపం పథకం కింద మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, మత్స్యకార భరోసా రూ.20వేలు అందించామని అన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ అమలు చేస్తున్నట్లు చెప్పారు. పేదరికం నిర్మూలనకు పి4 విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా శిక్షణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగులకు స్వయం ఉపాధి ఏర్పాటుకు ప్రత్యేక రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మంత్రి సోదరులు అనగాని శివ ప్రసాద్, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ పంతాన్ని మురళీధరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నివేశనాస్థలాలు అందజేస్తాం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరం గ్రామస్తులు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను చిలకలూరిపేటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల్లో ఒకటైన తమ గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో మాట్లాడి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. టిడిపి నేత కరిముల్లా ఉన్నారు.

రోటరీ ప్రతినిధులకు అవార్డులు

ప్రజాశక్తి - పర్చూరు

హైదరాబాదులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో పర్చూరు రోటరీ ప్రతినిధులకు తొమ్మిది అవార్డులు, తొమ్మిది సర్టిఫికెట్లు ప్రధానం చేసినట్లు రోటరీ ప్రతినిధి తోకల కృష్ణమోహన్ తెలిపారు. ఈ అవార్డులను డిజి శరత్ చౌదరి అందజేశారు. గత 20ఏళ్ల నుండి సేవలు అందిస్తున్న భవనం రాజగోపాలరెడ్డి, కెఎస్ఆర్‌కె ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ తేళ్ల రమేష్ చంద్రకు ఒక అవార్డు, మిగిలినవి రోటరీ సేవలు అందించినందుకు ప్రెసిడెంట్ కోమటి ఆంజనేయులు, పి సదానందరెడ్డికు అందజేశారు.

పోలింగ్ బూత్ పరిశీలన

ప్రజాశక్తి - సంతమాగులూరు

గ్రామాల్లోని పోలింగ్ బూతుల్లో 1200 ఓటర్ల సంఖ్య దాటితే మరో పోలింగ్ బూతుకు అనుమతికి ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ విజయ జ్యోతి కుమారి తెలిపారు. మండలంలోని గురిజేపల్లి, నెహ్రూనగర్, పుట్టావారిపాలెంలోని పాఠశాలలోని పోలింగ్ బూతులను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దారు కె రవిబాబు, డిటి రాఘవరావు పాల్గొన్నారు.

చిన్నారుల ప్రతిభను గుర్తించాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల ప్రతిభను గుర్తించాలని ఐఈ కో ఆర్డినేటర్ మట్ల జోష్నా అన్నారు. స్థానిక ఇందిరానగర్‌లోని భవిత పాఠశాలను ఆమె ఎంఇఒ విజయశ్రీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐఇఆర్పిలు నరాలశెట్టి లక్ష్మీ ప్రసన్న, చెన్నుబోయిన చందన, హెచ్‌ఎం డి శైలజ, భవాని, ప్రసాద్ పాల్గొన్నారు.

రాయప్రోలు చిత్రపటానికి నివాళిలర్పిస్తున్న దృశ్యం

'రాయప్రోలు'కు నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

'ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవము' అంటూ దేశభక్తిని ప్రేరేపించిన కవి రాయప్రోలు సుబ్బారావు అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అన్నారు. రాయప్రోలు 41వ వర్ధంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రాయప్రోలు గుంటూరు జిల్లా పెదనందిపాడు సమీప గ్రామమైన గార్లపాడులో జన్మించారని అన్నారు. చాలా కాలం బాపట్లలోనే ఆయన నివాసం ఉన్నారని అన్నారు. మర్రి మాల్యాద్రిరావు, ఆదం షఫీ, దగ్గుమల్లి శామ్యూల్, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డపల్లి శ్రీరామచంద్ర మూర్తి, కాళీదాసు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు 'మహాలక్ష్మి' అవార్డులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈ ఏడాది 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు (500 పైన) సాధించిన విద్యార్థులకు అమెరికా పౌరులైన తాడేపల్లి సుబ్రహ్మణ్య శర్మ తమ తల్లి పేరుతో తాడేపల్లి 'మహాలక్ష్మి పురస్కారం' అందించారు. పాఠశాలకు చెందిన సెనగపల్లి, పెనుమాల ఆదర్శ బాబు, బర్రా గీతిక ఒక్కొక్కరికి రూ.20వేలు, మురాల హర్ష మణికంఠ, ఆరేపల్లి బాల వెంకట శ్రీనివాస్, గుంటి జయ శ్రీ, జంపాని నితీష్ ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున సోమవారం అందజేశారు. వీరంతా ఈ ఏడాది 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 500 మార్కులపైగా సాధించినట్లు తెలిపారు. ఈ పురస్కారాలు పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు ఏపూరి చలమయ్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి రావు వెంకటకృష్ణరావు, హెచ్‌ఎం కూచిభట్ల శ్రీనివాసశర్మ, పాఠశాల పూర్వ విద్యార్థులు దుర్గ భవాని, జంగం అరుణరాణి, బొర్రా రాజేశ్వరి, జంపాని నాగకుమారి పాల్గొన్నారు.

అవార్డులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

'తల్లికి వందనం'పై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈ ఏడాది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనంపై మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. వీటిలో వ్యాసరచన పోటీల్లో సూరేపల్లి విపి అండ్ జిఎస్ఎం ఉన్నత పాఠశాల విద్యార్థిని వై హేమశ్రీ ప్రథమ స్థానం, పెసర్లంక డికె జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎ రేవతి ద్వితీయ స్థానం, వక్తృత్వ పోటీల్లో సూరేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని వై మౌనిక ప్రథమ స్థానం, పల్లెకోన జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని జి భూమిశ్రీ ద్వితీయ స్థానం, డ్రాయింగ్ పోటీల్లో పల్లెకోన జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్ కుమార్ ప్రథమ స్థానం, సూరేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని సిహెచ్ స్వరూప ద్వితీయ స్థానం, పాటల పోటీల్లో పల్లెకోన జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి వి చంద్రశేఖర్ ప్రథమ స్థానం, సూరేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని పి నిహారిక ద్వితీయ స్థానం, కథల పోటీల్లో పల్లెకోన జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని జి భూమిశ్రీ ప్రథమ స్థానం సాధించినట్లు ఎంఇఒలు పులి లాజర్, నీలం దేవరాజు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహనరావు, వి సురేష్ కుమార్, కె శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

నూతనంగా ఎన్నికైన కార్యదర్శుల కార్యవర్గం

కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - బాపట్ల

పంచాయతి కార్యదర్శులు సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు నిర్వాహకులు పల్నాటి శ్రీరాములు సోమవారం తెలి పారు. అధ్యక్షులు బి సుధాకర్, ప్రధాన కార్యదర్శి కె యూన్సీ లక్ష్మి, కోశాధికారి పి విజయ సారధి, ఉపాధ్య క్షులు ఎం మాణిక్యమ్మ, షేక్ కరిముల్లా షా ఖాదరి, కె బాబూరావు, స.కార్యదర్శులు జె పవన్ కుమార్, బి మరియమ్మ, ఎన్ కరీంరెడ్డి, సిహెచ్ రవి కృష్ణ, ఎం చంద్ర, జి శ్రీనివాసరావు, ఎస్ జ్యోతి, గౌరవ అధ్యక్షులు జె మరియమ్మ వ్యవహరిస్తారని తెలిపారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

మహిళా సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మేదరమెట్ల

స్థానిక ఎస్టీ కాలనీలో ఎపి మహిళా సంఘం అధ్యక్షురాలుగా నాగమణి, కార్యదర్శిగా డి వైకుంఠం, ఉపాధ్యక్షురాలుగా మల్లికా, ఉప కార్యదర్శిగా విజయ తోపాటు 11 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. సమాజంలో మహిళా సమస్యలపై మహిళలకు జరుగుతున్న అన్యాయం, మహిళా కూలీల సమస్యలను పరిష్కరించటానికి కమిటీ పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం రమాదేవిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులను తీర్చిదిద్దిన వాళ్లే నిజమైన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పంగులూరు

విద్యార్థులకు క్రమశిక్షణతో చదువు నేర్పి, వారిని ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దిన వారే నిజమైన ఉపాధ్యాయులని స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి ఉద్యోగ విరమణ సన్మాన సభలో పలువురు ఉపాధ్యాయులు అన్నారు. 39ఏళ్లగా ఉద్యోగ జీవితం గడిపి ఉద్యోగ విరమణ పొందిన ఆమెను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రస్తుత హెచ్‌ఎం ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రమాదేవి సుదీర్ఘకాలం ఉద్యోగ జీవితాన్ని గడపటం ఎంతో ఆనంద దాయకమని అన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ బత్తుల వీరనారాయణ, రిటైర్డ్ సైంటిస్ట్ రాయిని రామారావు మాట్లాడుతూ రమాదేవి భవిష్యత్తు కాలం ఆనందం, ఆరోగ్యంతో గడపాలని కోరారు. అనంతరం రమాదేవిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతోనే ఇంతకాలం పని చేశానని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రమాదేవి కుమారుడు డాక్టర్ జయచంద్ర, కుమార్తె బల్లికురవ డిప్యూటీ తహశీల్దారు ప్రహర్ష, జడ్పిటిసి రాయిని ప్రమీల, ఎంఇఒ కె నాగభూషణం, చందలూరు, ముప్పవరం, కొండమూరు, అలవలపాడు హైస్కూల్స్ హెచ్‌ఎంలు చందలూరు గిరిజ, పి ప్రసాద్, వాసుబాబు, గోవిందరాజులు, ఉపాధ్యాయులు రావి శ్రీనివాసరావు, వసుంధర, నారాయణ, మేరీ, బడే సాహెబ్, హరిబాబు, కరిముల్లా, రామకృష్ణ, శ్రీనివాస కుమార్, సిపిఎం నాయకులు రాయిని వినోద్‌బాబు, టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్‌బాబు, వైసిపి నాయకులు రాయిని వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

31వరకు చేపల వేట నిషేధం

ప్రజాశక్తి - అద్దంకి

కందుల ఓబులురెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ పరివాహక ప్రాంత లైసెన్స్ కలిగిన మత్స్యకారులు నేటి నుండి ఆగస్టు 31 వరకు జలాశయంలో చేపల వేట నిషేధ కాలంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మత్స్యశాఖ సహాయ సహాయకులు తెలిపారు. ఈ కాలాల్లో చేపల పునరుత్పత్తి గావించుటకు గాను ఈ కాలంలో చేపల వేట నిషేధించినట్లు తెలిపారు. ఆజ్ఞలు ఉల్లంఘించి చేపల వేట చేస్తే శిక్షార్హులౌతారని పేర్కొన్నారు.

అన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని 4వ వార్డు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఎంసి చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పరిశా రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఎపిఎం సుబ్బారావుకు సత్కారం

ప్రజాశక్తి - చిన్నగంజాం

కలెక్టర్ వెంకట మురళిచే ప్రశంసలు అందుకున్న ఎపిఎం గద్దె సుబ్బారావును స్ఫూర్తిగా తీసుకొని అధికారులు పనిచేయాలని ఎంఎల్‌బిఎస్ అధ్యక్షులు కోటి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం గద్దె సుబ్బారావును కలిసి ఆయన చిర సత్కారం చేశారు. కార్యక్రమంలో టి సుబ్బయ్య, ఎం నరేంద్ర బాబు, సాయి పాల్గొన్నారు.

టిడిపి అధ్యక్షునిగా ఏడుకొండలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

టిడిపి మండల అధ్యక్షునిగా తాత ఏడుకొండలు ఎన్నికయ్యారు. రేపల్లెలో నిర్వహించిన టిడిపి సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా దివి శ్రీనివాసరావు, తెలుగు యువత అలుమోలు దుర్గారెడ్డి, తెలుగు రైతు అధ్యక్షులుగా కోడె ముక్తేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులుగా బట్టు సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా వేము రాజేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా కొమరగిరి వెంకటేశ్వరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ కరిముళ్ళ ఏకగ్రీవ ఎన్నికయ్యారు.

పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

సేవలు స్ఫూర్తిదాయకం : ఎస్పీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని ఎస్పీ తుషార్ డూడి ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన ఎఎస్ఐ దొరపల్లి శామ్యూల్, ఎఆర్ఎస్ఐ గంగవరపు విల్సన్ ఇస్సాక్, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ఉచిపెట్ల వెంకటేశ్వర్లు, హెూంగార్డ్ గుద్దంటి జానకి రామయ్యలకు పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలులో ఉద్యోగ విరమణ వీడ్కోలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని సతీసమేతంగా సన్మానించారు. దుశ్శాలువ కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ పి విజయసారధి, వెల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎంటి ఆర్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

చట్ట పరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తామని ఎస్పీ తుషార్ డూడి ఫిర్యాదీ దారులకు భరోసా కల్పించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారులు వివిధ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చెయ్యాలని ఆదేశించారు. వివిధ సమస్యలతో 49 మంది ఫిర్యాది దారులు అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెలుగు యువత కార్యదర్శిగా నవీన్

ప్రజాశక్తి - రేపల్లె

తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శిగా ముత్తిరెడ్డి నవీన్ ఎన్నికయ్యారు. రెవెన్యూ మంత్రి అనగానీ సత్య ప్రసాద్ ఇంతటి బాధ్యత అప్పగించినందుకు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పొలం దున్నేందుకు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని నడింపల్లిలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన చిరకాల సుబ్బారావు (70) ట్రాక్టర్ నడుపుతున్న సమయంలో అదుపుతప్పి బోల్తాపడడంతో ఆయన మృతి చెందాడు. ఈ మేరకు ఎస్ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి వివాహితురాలైన కుమార్తె ఉన్నారు.

మూడు రోజులకే నగదు జమ

ప్రజాశక్తి - పంగులూరు

రైతుల దగ్గర నుండి నల్లబర్లి పొగాకును కొన్న మూడు రోజులకే రైతులు ఖాతాల్లో నగదు జమచేస్తామని మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ కె కరుణశ్రీ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో నల్లబర్లి పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. పంగులూరులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పంగులూరు, మార్టూరు, కొరిశపాడు, అద్దంకి మండలాలకు రైతుల పొగాకు కొంటామని చెప్పారు.

డ్రైవింగ్ నైపుణ్యంతోనే రహదారి భద్రత

ప్రజాశక్తి - బాపట్ల

డ్రైవర్లు నైపుణ్యంతో డ్రైవింగ్ చేస్తేనే ప్రమాదాల నివారణ, రహదారి బద్రత సాధ్యమవుతుందని ప్రజా రవాణ జిల్లా అధికారి డి సామ్రాజ్యం అన్నారు. ఎపిఎస్ ఆర్టీసీ డిపోలో నిర్వహిస్తున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ 21వ బ్యాచ్ డ్రైవింగ్ అభ్యర్థులకు డ్రైవింగ్ శిక్షణ తరగతులను ఆమె సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపల్ బి శ్రీమన్నారాయణ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

'తల్లికి వందనం' ఈ-కెవైసి పూర్తి చేయండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, పాల్గొన్న అర్జీదారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంలో భాగంగా పెండింగ్ ఈ-కెవైసీ మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రకాశం భవనం నుంచి ఎంపిడిఒలతో ఆమె సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది బదిలీ అయ్యే జూలై 5లోపు సిటిజన్ ఈ-కెవైసీ పూర్తి చేయాలని అన్నారు. ఎంపిడిఒలు ఈ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పి-4 పథకంలో భాగంగా బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించాలని, వీటికి అండగా నిలిచేలా మార్గదర్శ కులను గుర్తించాలన్నారు. వర్షాల దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ట్రై సైకిళ్ళు, తోపుడు బండ్లు, ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసేందుకు నిచ్చెనలను స్థానిక ఫండ్స్ నుంచే సమకూర్చు కోవాలని తెలిపారు.

8న మంత్రుల సమక్షంలో ప్లాంటేషన్

ఉపాధి హామీ పథకంలో భాగంగా వ్యవసాయ అనుబంధ పనులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి చేపట్టాలని తెలిపారు. ఫారం పాండ్స్, ఫిషింగ్ పాండ్స్, కంపోస్టు పిట్స్ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. డ్వామా ఆధ్వర్యంలో హార్టికల్చర్ ప్లాంటేషనుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున జూలై 8న జిల్లాలో 750 ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉందని, జిల్లా ఇన్ఛార్జి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి సమక్షంలో కార్యక్రమాన్ని చేపడతామన్నారు. జూలైలో ఉపాధి హామీలో 20 లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతివారం ఇళ్ల నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతి ఉండేలా ఎంపిడిఒలు, హౌసింగ్ ఏఈలు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. సమావేశంలో జడ్పీ సిఈఒ బి చిరంజీవి, డ్వామా పీడీ జి జోసఫ్ కుమార్, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

ముగ్గురు తహశీల్దార్లకు సన్మానం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

తహశీల్దారులను సన్మానిస్తున్న కలెక్టర్ జె వెంకట మురళి

బాధ్యతతో పనిచేసే ముగ్గురు తాహశీల్దారులు ఒకే రోజు ఉద్యోగ విరమణ పొందడం భాధాకరమని కలెక్టర్ జె వెంకట్ మురళి అన్నారు. రెవెన్యూ శాఖలో గత 40 ఏళ్ళుగా పనిచేస్తున్న తహసీల్దార్లకు స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. పి సీతారత్నం 1995లో ఉద్యోగంలో చేరి 30ఏళ్ల సర్వీసు పూర్తి చేశారని అన్నారు. ఎస్ వెంకట రత్నం 1984లో రెవెన్యూ సర్వీసులో చేరి అంచెలం చెలుగా ఎదిగారన్నారు. కెవిబిటి సుందరమ్మ 1987లో టైపిస్టుగా నిజాంపట్నంలో చేరి అంచలం చలుగా తహశీల్దారు స్థాయికి ఎదిగారని అన్నారు. ఈ ముగ్గురు తహసిల్దార్లు చట్ట ప్రకారం పని చేసే వారిని, వీరికి అప్పగించిన పనిని పూర్తి చేసే వరకు నిద్రపో యేవారు కాదని అన్నారు. రెవెన్యూ శాఖలో పని చేయటం కత్తి మీద సాము వంటిదని అన్నారు. ఎన్నికల సమయంలో రెవిన్యూ సిబ్బంది సరిహద్దుల్లో సైనికులు పనిచేసే విధంగా పనిచేస్తారని అన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు తహసిల్దార్లను సన్మానించారు. డిఆర్ఒ జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఒ పి గ్లోరియా, ప్రత్యేక ఉప కలెక్టర్ లవన్న, పరిపాలన అధికారి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిఆర్ఒ జి గంగాధర్ గౌడ్ అధికారులకు తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు. పిజిఆర్ఎస్ పోర్టల్లో పెండింగ్లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోర్టల్లో 50అర్జీలను ఇంత వరకు సంబం దిత అధికారులు చూడలేదని అసహనం వ్యక్తం చేశారు. సంబం దిత అధికారులకు నోటీసులు జారీచేయాలని అన్నారు. పరిష్కరించిన అర్జీలపై ఆడిటింగ్ చేయాలని అన్నారు.

ఐదేళ్లు నిండిన అందరు పాఠశాల్లో చేరాలి

ఐదేళ్ల వయసు నిండిన ప్రతి పిల్లవాడిని పాఠశాల్లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఒ జి గంగాధర గౌడ్ అధికారులకు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల వివరాల మేరకు జిల్లాలో 3,371 మంది ఐదేళ్లు నిండిన పిల్లలు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఐసిడిఎస్, ఎస్సీ, ఎస్టీ, బిసి, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపీడీఒలు, తహసిల్దార్లు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పీడి శ్రీనివాసరావు, సర్వ శిక్షఅభియాన్ అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

మహిళా నాయకత్వంలో మార్పు

ప్రజాశక్తి - పర్చూరు

'స్థానిక స్వపరిపాలనలో సాధికారిత' అనే అంశంపై చినగంజాం, కారంచేడు, పర్చూరు, వేటపాలెం, ఇంకొల్లు, చీరాల, యద్దనపూడి మండలాలకు చెందిన 42 మహిళా సర్పంచులకు ఎంఆర్సి భవనంలో సోమవారం శిక్షణ నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే శిక్షణ సందర్భంగా ఎంపిడిఒ వి ప్రధ్యుమ్నకుమార్, కొండపి రఘుబాబు వివరించారు.

లైంగిక వేధింపులపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

మహిళలు పురుషులతో పోటీ పడుతూ సమాజంలో అన్ని రంగాల్లో ముందుంటున్నారని న్యాయవాది అనూష అన్నారు. సింగరకొండ కట్టా రామ కోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళలపై లైంగిక వేధింపులు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. షర్మిళారాణి, మోహనరావు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులో మంటల అదుపునకు చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

జమ్ములపాలెం వెళ్లే మార్గంలో ఉన్న డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలించారు. మంటలు ఆర్పడానికి తీసుకున్న చర్యల గురించి ప్రజారోగ్య విభాగ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న మురుగు కాలువ నుండి మోటార్లతో నీళ్ల తోడి మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నామని, ఇప్పటికే మంటలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. అవసరమైతే మరికొన్ని అదనపు మోటార్ల సాయంతో సాధ్యమైనంత త్వరగా మంటలు ఆర్పాలని ఆదేశించారు. డంపింగ్ యార్డు నుండి వెలువడుతున్న పొగతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది ఉన్నారు.

సమావేశం నిర్వహిస్తున్న ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

'స్మార్ట్ సిటీస్ మిషన్' సమావేశంలో మాగుంట

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి స్మార్ట్ సిటీస్ మిషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఢిల్లీలోని పార్లమెంట్ భవనం కమిటీ హాలులో 'స్మార్ట్ సిటీస్ మిషన్' అనే అంశంపై గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో సోమవారం జరిగిన సమావేశంలో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

నాణ్యమైన పరిష్కారం చూపండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సోమవారం సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అర్జీలు పరిష్కరించలేకపోతే అందుకు ఉన్న కారణాలను అర్జీదారులకు వివరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, శ్రీధర్, జాన్సన్, పార్ధసారధి పాల్గొన్నారు.

చిత్రలేఖనంపై శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

శిల్పం, చిత్రలేఖనం నందు ఒక ఏడాది పాటు సర్టిఫికేట్ కోర్సు ఉచితంగా నేర్పించనున్నట్లు ఫైన్ హార్స్ అకాడమీ వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు కె బాల కోటేశ్వరరావు తెలిపారు. శిల్పం, చిత్రలేఖనం నందు ఆసక్తి ఉన్న అభ్యర్థులు పాఠశాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కనీస అర్హత 12ఏళ్లపై నుండి ఎంత వయసు వారైనా నేర్చుకోవచ్చని అన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 79817 36648 నంబరులో సంప్రదించాలని కోరారు.

కౌలు రైతులకు సహకరించాలి

ప్రజాశక్తి - అద్దంకి

భూ యజమానులు నష్టపోకుండా పంట సాగు దారు చట్టం -2019 ప్రకారం యజమానులకు ఎలాంటి నష్టం జరగకుండా చట్టంలో సవరణ చేసినందున భూ యజమానులు కౌలు రైతులకు పంట సాగు ధ్రువీకరణ పత్రాలు వచ్చే విధంగా సహకరించాలని డిబిఆర్సి బృందం తహశీల్దారు జి చరణ్ను కోరారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కౌలు రైతుల పంట సాగు దారులు గ్రామ స్థాయిలో భూ యజమానుల వద్ద నుండి సాగు చేస్తున్న కౌలు భూముల సాగుపై మాత్రమే కౌలు రైతుకు హక్కు ఉంటుంది, భూమిపై కాదనే విషయాన్ని భూ యజమానులు తెలుసుకుని కౌలు రైతులకు సహకరించాలని కోరారు. పంటల బీమా, ఇన్ పుట్ సబ్సిడీ, బ్యాంకు రుణాలు పొందటానికి కౌలు రైతులకు ఎక్కువ అవకాశం ఉన్నందున కౌలు రైతు పంట సాగు ధృవీకరణ పత్రాలు పొందాలని తెలిపారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

విద్యుత్ భవన్ వద్ద సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

వినియోగదారులకు ఉరితాడుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ డిమాండ్ చేశారు.స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో రాంనగర్ లోని విద్యుత్ భవన్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. నగర కమిటీ సభ్యులు జి.రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తు చేయకుండానే, ప్రజామోదం లేకుండానే గత ప్రభుత్వం అదానితో కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందం ప్రకారం పాత మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి బాదుడే బాదుడు పేరుతో స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని ప్రజలను రెచ్చగొట్టినట్లు తెలిపారు. ప్రస్తుత మంత్రి పయ్యావుల కేశవ్, చంద్రమోహన్ రెడ్డి జగన్ ప్రభుత్వం పై కేసు పెట్టి, నేడు స్మార్ట్ మీటర్లు ఏర్పాటును సమర్థించడం సిగ్గుచేటు అని విమర్శించారు. మోడీ ప్రభుత్వం 2023 విద్యుత్ చట్టాలకు అనుగుణంగా రాష్టాలు కుదుర్చుకున్న ఒప్పందాలు రద్దు చేసుకునే వీలున్నప్పటికీ చంద్రబాబు రద్దు కుదరదని బుకాయించడం సరికాదన్నారు. తమిళనాడు ప్రభుత్వం ఆదాని అగ్రిమెంట్ రద్దుచేసినట్లు తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రజలు ఎదురు తిరగటంతో అక్కడి ప్రభుత్వం రద్దు చేస్తామని ప్రకటించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాము విద్యుత్ భారాలు మోపమని టిడిపి ఎన్నికల్లో ప్రజలను నమ్మించి, అధికారం చేపట్టిన అనంతరం రూ.15 వేల కోట్ల మేర సర్ ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీల భారాన్ని మోపినట్లు దుయ్యబట్టారు. మీటర్ల ఏర్పాటుకు డబ్బులు చెల్లించనవసరం లేదని నమ్మబలికి 93 నెలల పాటు సింగిల్ పేజ్‌కు రూ 8,927, త్రీ పేజ్ కు రూ.17,286 వసూలు చేస్తారని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లు ప్రక్రియ లో ముందే రీ ఛార్జీ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రోజులో నాలుగు భాగాలుగా విభజించి రాత్రి వేళలు, వేసవి కాలం, పగటి వేళ ఒక్కో రేటు అమలు చేయనున్నట్లు తెలిపారు. అదనంగా వినియోగదారుల నుంచి వసూలు చేసి ఆదానికి దోచి పెట్టేందుకే ఈ ప్రణాళికలు రూపొంచినట్లు ఆయన ఆరోపించారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, జి.రమేష్ మాట్లాడుతూ మీటర్ల ఏర్పాటుకు ఇంటి యజమాని అనుమతి అవసరమన్నారు. యజమానులు ఇళ్లల్లో లేని సమయాల్లో దొంగ చాటుగా మీటర్లు బిగిస్తున్నట్లు ఆరోపించారు. నగర కమిటీ సభ్యులు టి. మహేష్, జి.ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు దామా శ్రీనివాసరావు, మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ప్రతి ఒక్కరూ వ్యతిరేతికిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ముఖ్యమంత్రి కి లేఖ రాస్తూ పలువురు సంతకాలు పెట్టినట్లు తెలిపారు. అనంతరం స్మార్ట్ మీటర్లు, విద్యుత్ అదనపు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంతకాలు సేకరించిన లేఖను ముఖ్యమంత్రి పంపాలని కోరుతూ విద్యుత్ ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బివి.రావు, జి.శేషయ్య , ఆర్. శ్రీనివాసరావు, సిహెచ్.రాంబాబు, టి.భక్తసింగ్ రాజు, పీరు, భాను, భావనారాయణ, రామకష్ణ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి

ప్రజాశక్తి డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధం

HAPPY DOCTOR'S DAY

బాపట్ల జిల్లా | 16 పేజీలు | 1 జులై 2025 | Advt feature

ప్రభుత్వ ఆసుపత్రుల్లో.. నాణ్యమైన వైద్యసేవలు

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ

ప్రజాశక్తి-బాపట్ల

ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఎస్.విజయమ్మ అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో యోగా ఒక భాగంగా కావాలన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. జిల్లాలో ప్రతి సచివాలయ పరిధిలో ఎస్సీడీసీడీ కమ్యూనల్ డిసీజెస్ సర్వే జరుగుతుందన్నారు. టీబి, కుష్టు, మధుమేహం వంటి వ్యాధులు హైపర్ టెన్షనపై సర్వే 75 శాతం పూర్తయిందన్నారు. జూలై 15 కల్లా సర్వే పూర్తి చేసి సర్వేలో గుర్తించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి వైద్య సేవలు అందిస్తామన్నారు. అద్దంకి మండలం, కాకానివారిపాలెంలో యుపిహెచ్‌సిని నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వైద్యశాలల్లో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేశామని చెప్పారు.

జిల్లాలో 43 ఆరోగ్య కేంద్రాలు, 12 అర్బన్ హెల్త్ సెంటర్లు, రెండు ఏరియా వైద్యశాలలున్నాయని వెల్లడించారు. వీటి ద్వారా రోజుకు వేలాది మంది ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 110 మంది డాక్టర్లు, నర్సులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు నిరంతరం వారి పరిధిలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని ▶ 2లో

వైద్యులకు ఆదర్శం బిసి రాయ్

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం



పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, బెంగాల్‌కు చెందిన సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) జూలై 1వ తేదీన జన్మించారు. యాదృశ్చికంగా అదే రోజున ఆయన తుదిశ్వాస విడిచారు. వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచిన బిసి రాయ్‌కు నివాళిగానే భారత ప్రభుత్వం ఆ రోజును జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించింది. 1991 నుండి మనదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. వైద్యునిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా రాయ్ తన సర్వస్వాన్నీ సమాజ అభ్యున్నతికి వెచ్చించారు. వైద్య వృత్తిలో ప్రజలకు విశేష సేవలందించి దేశంలోని వైద్యులందరికీ ఆదర్శంగా నిలిచారు. వైద్య వృత్తి పట్ల ఆయన నిబద్ధత, సేవానిరతి, నిరాడంబరత, నిజాయితీ అద్వితీయమైనవి. డాక్టర్ రాయ్ 1882 జులై 1న పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కోల్‌కతా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962 జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు. ▶ 2లో

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు...

సంజీవిని ఎమర్జెన్సీ & స్పెషాలిటి హాస్పిటల్

బి.ఎస్.ఎన్.ఎల్. కార్యాలయం దగ్గర, రేపల్లె

- ఎమర్జెన్సీ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- జనరల్ మెడిసిన్
- పిల్లల వైద్య విభాగం

24/7 EMERGENCY SERVICE

డా॥ వసంతం వీరరాఘవయ్య

MBBS, DCH,

నిర్వాహకులు

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు...

సుస్మిత నర్సింగ్‌హోమ్

రేపల్లె, బాపట్ల జిల్లా

డాక్టర్స్‌డే సందర్భంగా తోటి వైద్యులకు, ఇతర వైద్య విభాగాలలో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు...

24/7 EMERGENCY SERVICE

ప్రసూతి మరియు స్త్రీల వైద్యనిపుణులు

డా॥ యం.లీలా కృష్ణకుమారి

M.B.B.S., D.G.O.,

National Doctors' Day

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో ...

డాక్టర్ జి. సుబ్బారావు, ఎం.బి.బి.ఎస్



Dr. Naveen Guntupalli

MBBS, MS., MCh. (Urology)

మూత్రపిండము, మూత్ర కోశము శస్త్ర చికిత్స నిపుణులు

EMERGENCY 24/7 HOURS SERVICES

మూత్ర పిండము, మూత్ర కోశము, ప్రోస్టేట్ గ్రంధి (కిడ్నీ) వ్యాధులకు అభించు వైద్య సేవలు

- కిడ్నీలో రాళ్ళ ఆపరేషన్లు (URSL, PCNL/RIRS)
- కిడ్నీ వాపుకు చికిత్స
- ప్రోస్టేట్ గ్రంధి ఆపరేషన్లు (TURP)
- మూత్రం తరచుగా వచ్చుట, సన్నబడుట చుక్క చుక్కలుగా పడుట, పాలవలె వచ్చుట పూర్తిగా ఆగిపోవుట
- డయాలసిస్ రోగులకు AV Fistulla ఆపరేషన్లు
- స్త్రీలలో మూత్రం ఆపుకోలేకపోవడం, తుమ్మినా, దగ్గినా మూత్రం లీకవడం, మూత్రంలో మంట, రక్తం పడటం
- మూత్రనాళం సరిచేయుట, దెబ్బతిన్న వారికి ఆపరేషన్లు మూత్ర సంబంధిత ఇబ్బందులకు చికిత్సలు
- మగవారిలో సంతాన లేమి & సెక్స్ సమస్యలు
- చిన్న పిల్లలలో మూత్ర నాళ సమస్యలు, బీర్జమునకు సంబంధిత ఆపరేషన్లు, కిడ్నీ లోపాలు
- సున్తీ, హెర్నియా ఆపరేషన్లు
- స్త్రీలకు (VV Fistulla) ఆపరేషన్

హైమా హాస్పిటల్

రామకృష్ణాపురం, చీరాల-523155, ఫోన్ నెం : 08594-233122

వైద్యులకు ఆదర్శం బిసి రాయ్

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం



పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్య మంత్రి, స్వాతంత్ర్య సమర యోధులు, బెంగాల్‌కు చెందిన సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) జూలై 1వ తేదీన జన్మించారు. యాదృచ్ఛికంగా అదే రోజున ఆయన తుదిశ్వాస విడిచారు. వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచిన బిసి రాయ్‌కు నివాళిగానే భారత ప్రభుత్వం ఆ రోజును జాతీయ వైద్యుల దినోత్స వంగా ప్రకటించింది. 1991 నుండి మనదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. వైద్యునిగా, స్వాతంత్ర్య సమర యోధునిగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా రాయ్ తన సర్వస్వాన్నీ సమాజ అభ్యున్నతికి వెచ్చించారు. వైద్య వృత్తిలో ప్రజలకు విశేష సేవలందించి దేశంలోని వైద్యులందరికీ ఆదర్శంగా నిలిచారు. వైద్య వృత్తి పట్ల ఆయన నిబద్ధత, సేవానిరతి, నిరాడంబరత, నిజాయితీ అద్వితీయమైనవి. డాక్టర్ రాయ్ 1882 జులై 1న పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కోల్‌కతా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962 జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

రోగి, వైద్యుని బంధం వాణిజ్య అంశం కాకూడదు

డాక్టర్ రాయ్‌ను వైద్యులు ఆదర్శంగా తీసుకుని వైద్య వృత్తిని సేవాదృక్పథం, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించటానికి కృషి చేయాలి. నాడు రోగి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రోగాన్ని నయం చేయడంపైనే వైద్యులు దృష్టి సారించేవారు. కానీ నేడు నగదు ఉంటేనే నాడి చూస్తున్నారు. వైద్యం వ్యాపారమైపోయింది. వైద్యుడు–రోగి సంబంధం వాణిజ్య అంశంగా తయారైంది. జీవితంలో ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం బాగా లేకపోతే అన్నీ వృధానే. ఆరోగ్య పరిరక్షణ పట్ల ఆధునిక సమాజంలో చైతన్యం పెరుగుతోంది. అందుకే మనిషి తన దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు డబ్బులు ఖర్చు చేసేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు పెద్దపీట వేస్తున్నాడు. ఆధునిక టెక్నాలజీ వైద్య రంగం స్వరూపాన్నే సమూలంగా మార్చేసింది. శరీరంలోని ప్రతి అవయవాన్నీ, ప్రతి భాగాన్ని శోధించి రోగానికి కారణాలేమేమిటో ఖచ్చితంగా కనిపెట్టగలిగే యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల వైద్యుని పాత్ర కూడా వేగంగా మారిపోయింది. స్పెషలైజేషన్స్ బాగా పెరిగిపోయాయి. మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు పెరుగుతున్నాయి. ఆస్పత్రిలో చేరిన రోగి ఆరోగ్యంగా తిరిగి వెళ్లే పరిస్థితులు మెరుగుపడ్డాయి. మరోవైపు కుటుంబ వైద్యులు కనుమరుగవుతున్నారు. రోగికీ, వైద్యునికీ మధ్య అంతరం పెరుగుతోంది. అలాగే వైద్యంలో ఆధునీకరణ ఫలి తాలు, నూతన ఆవి ష్కరణలు సా మాన్యులకు అందడంలేదు. ప్రపంచీకరణ విధానాలు వైద్య రంగాన్ని బాగా దెబ్బ తీశాయి. ప్రభుత్వ వైద్యాన్ని పాలకులే నాశనం చేస్తున్నారు. ఈరంగంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ వేగంగా అమలవుతోంది. వైద్య విద్యాభ్యాసం దగ్గర నుండే ఇది ప్రారంభమవుతోంది. రోగ నివారణా చర్యలకు ప్రభుత్వాలు మంగళం పాడాయి. నివారణ కన్నా చికిత్సకు ప్రాధాన్యతనిస్తున్నాయి. డబ్బున్నవారికీ, డబ్బులొచ్చే జబ్బులకూ వైద్యం అందుబాటులోకి వచ్చింది. డబ్బులేనోళ్లకూ, డబ్బులు రాని జబ్బులకూ వైద్యం దూరమైపోతోంది. అనేక సమస్యలు కూడా వైద్యరంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. వైద్య రంగంలో అభివృద్ధిని రెండు పార్శ్వాలుగా చూడొచ్చు. మంచి చెడూ రెండూ ఉన్నాయి. వాటిపై సమాజంలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కరోనా సమయంలో
వైద్యుల వైపు చూసిన ప్రపంచం

ప్రపంచం యావత్తూ వైద్యులవైపు చూస్తోంది. రకరకాలుగా ప్రజల్ని పీడిస్తున్న, కొత్తగా పుట్టుకొస్తున్న వ్యాధుల బారి నుండి తమను రక్షించేది వైద్యులేనని నమ్ముతోంది. సునామిలా ప్రపంచాన్ని చుట్టేసి అతలాకుతలం చేసిన కరోనా బాధితులకు ముందు వరుసలో ఉండి వైద్యసేవలు అందించిన వైద్యులకు శిరస్సు వంచి మోకరిల్లుతోంది. మృత్యు అంచుల్లోకి వెళ్లిన పజలకు తమ చికిత్స ద్వారా పునర్జన్మను ప్రసాదించిన దేవుళ్లుగా కొలుస్తోంది. కరోనా నుండి మానవాళిని రక్షించేందుకు తమ జీవితాలను సైతం ఫణంగా పెట్టిన వారికి చేతులెత్తి మొక్కుతోంది. ఇప్పుడు వచ్చిన సమస్యకు పరిష్కారం చూపేది శాస్త్ర విజ్ఞానం తప్ప మరొకటి కాదని నమ్ముతోంది. కరోనా సమయంలో ప్రపంచం విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వైద్యులు, వైద్యసిబ్బంది సేవలను కొనియాడక తప్పదు. జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వారి సేవలను మననం చేసుకోవడం మన కర్తవ్యం.

ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యసేవలు

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ కింద జిల్లాలోని వేమూరు, రేపల్లె, నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కలెక్టర్ జె.వెంకట మురళి చొరవతో రూ.2 కోట్లతో పలు అభివద్ధి పనులు ప్రారం భించడం జరిగిందన్నారు. గ్రామాల్లో 363 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రభుత్వ వైద్యసేవలు పెద్ద ఎత్తున ప్రజలకు అందు తున్నాయన్నారు. ఆన్‌లైన్‌లో టెలీ మెడిసిన్ కన్సల్ట్ విధానం అమల్లో ఉందన్నారు. 108 వాహనాలు జిల్లాలో 25 ఉన్నాయన్నారు. ఎమర్జెన్సీ సేవలు అంబులెన్సుల ద్వారా వైద్యం అందించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అత్యవసర సమయాల్లో వేలమంది ప్రాణాలు కాపాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు.

మాతృమరణాల నివారణకు చర్యలు

మాతృ మరణాలు రూపుమాపేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సుఖ ప్రసవం అయ్యేలా యోగ ప్రక్రియను జోడించి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. గర్భవతులకు, బాలింతలకు, రక్తహీనత ఉన్నవారికి సకాలంలో వైద్య పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నామన్నారు. గ్రామీణ మహిళల్లో ఆరోగ్య సమస్యలు రక్తహీనత గుర్తించి వారికి నాణ్యమైన చికిత్సతో పాటు ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. క్షయ రోగులకు మంచి ఆహారం కోసం నెలకు రూ.700 ఇస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్లు లేకుండా సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులకే ప్రాధాన్యత ఇచ్చి వైద్య సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు.

బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రాణదానం..

జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలోని బ్లడ్ బ్యాంకుల ద్వారా వేలాది మందికి రక్తదానం చేయడం జరుగుతోందన్నారు. పలు శస్త్ర చికిత్సల కోసం ఉచితంగా రక్తాన్ని అందిస్తున్నామన్నారు. బాపట్ల బ్లడ్ బ్యాంక్ ద్వారా ఏడాదికి సగటున 540 బ్యాగులు, చీరాల ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ ద్వారా 800 బ్యాగుల రక్తాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. దీనికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. అన్ని వేళల్లో బ్లడ్ బ్యాంకుల్లో బ్లడ్ అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే అత్యవసరమైతే బయట పేషెంట్లకు సైతం బ్లడ్ అందిస్తున్నట్లు తెలిపారు.

డిజిటల్ హెల్త్ కార్డు ద్వారా వైద్యసేవలు

డిజిటల్ హెల్త్ కార్డు ద్వారా ఆయుష్మాన్ భారత్ పోర్టల్ నుంచి ప్రజలకు ఎక్కడైనా వైద్యం అందించే విధానం అమలులో ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వం అందించే వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కీళ్లమార్పిడి శస్త్రచికిత్సకు కేరాఫ్ మదర్‌థెరిస్సా వైద్యశాల

డాక్టర్ ఎన్.ఎన్ రాజేంద్రప్రసాద్, ఆర్థో అండ్ యాక్సిడెంట్ కేర్, రేపల్లె

ప్రజాశక్తి-రేపల్లె

తగ్గిన శారీరక వ్యాయమం, ఆహారపు అలవాట్లతో పాటు జీవనశైలిలో వచ్చిన మార్పులు మోకాలు, తుంటి కీళ్ల నొప్పులకు దారి తీస్తున్నాయి. గతంలో ఒక వయస్సు మీరిన వారిలో మాత్రమే కనిపించే ఈ లోపాలు క్రమేణ చిన్న వయస్సులో వారిలో కూడా సాధారణంగా కనిపిస్తున్నాయి. ఇలాంటి నొప్పులకు సంబంధించిన శరరం ఇస్తున్న సంకేతాలను ప్రాథమిక స్థాయిలో పసిగట్టడంలో విఫలమైతే దీర్ఘకాలంలో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఉంటుంది. అత్యంత అధునాతనమైన పద్ధతి ద్వారా కీళ్ళ మార్పిడి శాస్త్ర చికిత్స ను తక్కువ ఖర్చుతో డెల్టా ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని రేపల్లె మదర్ థెరిస్సా ఆసుపత్రి డాక్టర్



ఎన్.ఎన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. తమ ఆస్పత్రిలో కీళ్ళ మార్పిడి శాస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కీళ్ల మోకాలి చిప్పలు అరుగుదల గురించి అధైర్య పడాల్సిన పనిలేదని తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు కీళ్ళ మార్పిడి శాస్త్ర చికిత్స చేయాలంటే హైదరాబాద్ విజయవాడ వంటి నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం అదే తరహాలో అంతకుమించిన సాంకేతిక పరిజ్ఞానంతో రేపల్లె లోనే మదర్ థెరిస్సా వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. కీళ్లమార్పిడి శస్త్రచికిత్స కోసం కార్పొరేట్ ఆసుపత్రికి వెళితే రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతుందని తమ ఆస్పత్రిలో రూ.90వేల తోనే శాస్త్ర చికిత్స చేస్తామని తెలిపారు. ఎముకలు కీళ్లకు సంబంధించిన వైద్యంలో ఏడు దశాబ్దాల నుంచి నూటికి నూరు శాతం ఫలితాలు సాధిస్తామని ఆయన తెలిపారు కీళ్లు, మోకాళ్లు ఇబ్బందులు ఎదురైతే ఒకటికి రెండు సార్లు ఎక్స్రే తీయించి అవసరమైతేనే ఆపరేషన్ కు వెళ్లాలని సూచించారు.



ఇంజక్షన్లు, స్టెరాయిడ్స్‌తో జరభద్రం

డాక్టర్ విద్యాసాగర్, చిన్నపిల్లల వైద్య నిపుణులు, సాగర్ చైల్డ్‌కేర్ సెంటర్, మా హాస్పిటల్, రేపల్లె.

ప్రజాశక్తి-రేపల్లె

ఈ మధ్యకాలంలో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు జ్వరం వచ్చిన వెంటనే తగ్గి పోవాలనే ఆలోచనలో ఉంటున్నారు. జ్వరం అనేది కేవలం లక్షణం మాత్రమే అది జబ్బు కాదు. జ్వరం రావడానికి గల కారణాన్ని ఎదుర్కోవడంలో మన శరీర వ్యాధి నిరోధక శక్తి ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.

యాంటీబయాటిక్స్:

చిన్నపిల్లల్లో వచ్చే జ్వరానికి చాలావరకు ఇన్ఫెక్షన్స్ కారణం అవుతాయి. అందులో వైరల్ ఇన్ఫెక్షన్స్ అనేవి 85 నుండి 90% కారణం. యాంటీ బయాటిక్ కేవలం బ్యాక్టీరియా మీద మాత్రమే ప్రభావం చూపగలుగుతాయి మరియు వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే జ్వరంపై వీటి ప్రభావం అసలు ఉండదు. అనవసరంగా యాంటీబయోటిక్స్ వాడడం వలన మన జీర్ణవ్యవస్థలో ఉండి మన శరీరానికి మేలు చేసే చాలా రకాల బ్యాక్టీరియా నశిస్తాయి.

ఇంజక్షన్స్:

ఇంజక్షన్ వలన జ్వరం త్వరగా తగ్గుతుంది అనేది అపోహ. పిల్లలకు చేయించే ఇంజక్షన్ లో 70 నుండి 95% అనవసరమైనవే ఉంటాయి. సాధ్యమైనంతవరకు మందుల్ని సిరప్ రూపంలో గానీ లేదా టాబ్లెట్ రూపంలో గానీ ఇవ్వాలి. ఇప్పుడు చాలా రకాల జ్వరాల్లో ప్లేట్లెట్స్ తగ్గడం అనేది మనం తరచుగా చూస్తున్నాం ఇలాంటి జ్వరాల్లో మనం కండరానికి చేసే ఇంజక్షన్స్ వలన రక్తస్రావం జరిగి ఎక్కువ ప్రమాదం కలిగే అవకాశం ఉంది.

స్టెరాయిడ్స్:

జ్వరం నియంత్రించడానికి స్టెరా యిడ్స్ అనేవి అస్సలు వాడకూడదు. స్టెరాయిడ్స్ వాడడం వలన జీర్ణాశయంలో రక్తస్రావం అవడం, రక్తంలో గ్లూకోజ్ లెవెల్స్ పెరగడం, మరియు వ్యాధినిరోధక శక్తి అనేది బాగా తగ్గిపోవడం జరుగుతుంది.

జ్వరం వచ్చినప్పుడు వారికి జ్వరాన్ని నియంత్రించే మందులు వేయడం, ద్రవపదార్థాలు అధికంగా ఇవ్వడం, సాధ్యమైనంత వరకు సులభంగా జీర్ణం అయ్యేటువంటి ఆహార పదార్థాలను ఇవ్వడం మంచిది.

గ్రామీణ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు

డాక్టర్ ఎంవి. రవిబాబు, సాయి ప్రథమ చికిత్సాలయం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

గ్రామీణ ప్రాంతంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి అత్యవసర సేవలు అందిస్తున్నట్లు సాయి ప్రథమ చికిత్సాలయం వైద్యశాల వైద్యుడు డాక్టర్ ఎంవి. రవిబాబు తెలిపారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో గత కొన్నేళ్లుగా గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మరియు లంక గ్రామాల వాసులకు అందుబాటులో ఉంటూ అత్యవసర సమయాలలో సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ రోగులకు అన్నివేళ అందుబాటులో ఉంటూ నిరంతర సేవలతో ముందుకు సాగుతున్న వైద్యశాల సాయి ప్రథమ చికిత్సాల యమని చెప్పడంలో అతిశయోక్తి లేదని ఆయన తెలిపారు. వైద్యశాలకు అనుబంధంగా మానస మెడికల్ హోమ్ ఏర్పాటు చేసి 24/7 సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సంక్రమించే సమయంలో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10:00 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేస్తుందని, మిగిలిన సమయంలో దూర ప్రాంతాల నంచి వచ్చే రోగులకు తమ వైద్యశాల అందుబాటులో ఉండి వైద్య సేవలందిస్తున్నట్లు ఆయన వివరించారు. ధనార్జన కాకుండా సేవా దక్పథంతో తమ వైద్యశాలను ప్రజల మన్ననలతో ముందుకు నడిపిస్తున్నట్లు ఆయన చెప్పారు. తెనాలి వైద్యశాలలో ప్రభుత్వం ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన ఆర్ఎంపి, పిఎంపి శిక్షణ ను తాను పూర్తిచేసి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ఎంపి డాక్టర్గా తనను ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరు ఆదరించి తమ సేవలను సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

అందుబాటులో లాప్రోస్కోపీ ఆపరేషన్లు

డాక్టర్ వల్లభనేని కృష్ణ చైతన్య, నాగార్జున నర్సింగ్ హోం



ప్రజాశక్తి -రేపల్లె

ఆపరేషన్ అనగానే పెద్ద పెద్ద కోతలు. పది, పదిహేను రోజులు ఆసుపత్రిలో ఉండాల్సి రావడం. భారీ ఖర్చు కళ్ల ముందు కదలాడుతుంది. ఇప్పుడు లాప్రోస్కోపీ అందుబాటులోకి వచ్చిన తర్వాత డబ్బే కాదు సమయమూ కలిసి వస్తోంది. రోగి కూడా తొందరగా కోలుకుంటున్నాడని రేపల్లె నాగార్జున నర్సింగ్ హోం వైద్యులు డాక్టర్ వల్లభనేని కష్ణ చైతన్య తెలిపారు. ప్రమాదాలు జరిగి పొట్ట లోపల రక్తస్రావం జరిగినా, పేగుల్లో సమస్య వచ్చినా వెంటనే తెలుసుకోవడానికి లాప్రోస్కోపీ ఎంతో అనుకూలంగా ఉంటుందని ఆయన తెలిపారు. అత్యవసరంగా లాప్రోస్కోపీ చేయాలంటే అనుభవజ్ఞులైన వైద్యులు, సిబ్బంది, సాంకేతికత కలిగిన థియేటర్ అందుబాటులో ఉండాలన్నారు. పొట్టకు దెబ్బ తగిలినపుడు లాప్రోస్కోపీ చాలా ఉపయోగ పడుతుందన్నారు. గతంలో పొట్టను ఓపెన్ చేస్తే తప్పా సమస్య తెలిసేది కాదని తెలిపారు. లాప్రోస్కోపీ ద్వారా ఇన్ఫెక్షన్ లేకుండా రోగిని చూసుకోవచ్చునని తెలిపారు. తొందరగా ఇంటికి పంపించడానికి వీలవుతుందన్నారు. రోగి కూడా త్వరగా కోలుకుంటాడని తెలిపారు. లాప్రోస్కోపీతో మహిళలకు ఆపరేషన్ చేయడం సులువుగా ఉంటోందని తెలిపారు. ఫైబ్రాయిడ్స్ తొలగింపు లాంటి ఆపరేషన్లను చేసిన కొద్ది గంటల్లోనే ఇంటికి పంపవచ్చునని తెలిపారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్, రీకనలైజేషన్, ఇన్ఫెర్టిలిటీకి లాప్రోస్కోపీతో ఫలితాలు బాగుంటాయని తెలిపారు. లాప్రోస్కోపీతో నొప్పి తక్కువగా ఉంటుంది. రక్తస్రావం కూడా ఎక్కువగా ఉండదని తెలిపారు. ఇంటికి వెళ్లిన తర్వాత వారి పనుల వారే చేసుకోవచ్చునని తెలిపారు. రేపల్లె తీర ప్రాంతంలోని నాగార్జున నర్సింగ్హోంలో తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తుందని డాక్టర్ వల్లభనేని కృష్ణ చైతన్య తెలిపారు. అన్ని రకాల మేజర్, మైనర్ ఆపరేషన్లు ల్యాప్రోస్కోపీ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిత్తాశయంలో రాళ్ళు, అపెండిసైటిస్, గర్భాశయ శస్త్ర చికిత్స, అండాశయంలో గడ్డలకు ఆపరేషన్లు నాగార్జున నర్సింగ్ హోం లో 24 గంటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గజ్జలో హెర్నియా, బొడ్డు హెర్నియా ఆపరేషన్ల ల్యాప్రోస్కోపీ ద్వారా నిర్వహిస్తున్నటుల తెలిపారు. అన్ని రకాల కంపెనీల ఇన్సూరెన్స్ సౌకర్యం, అన్ని రకాల నగదు రహిత మరియు ఆరోగ్య బీమా సౌకర్యం తమ వైద్యశాలలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. తీర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చైతన్య కృష్ణ తెలిపారు.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

డాక్టర్ వీరరాఘవయ్య,, సంజీవని ఎమర్జెన్సీ అండ్ స్పెషాలిటీ హాస్పిటల్

ప్రజాశక్తి - రేపల్లె

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని సంజీవని ఎమర్జెన్సీ అండ్ స్పెషాలిటీ హాస్పిటల్ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలిపారు. సకల పోషకాల మిళితమైన తల్లిపాలు పసి పిల్లల్ని బాలారిష్టాల నుంచి రక్షించేందుకు తోడ్పడతాయని తెలిపారు. కొంతమంది తల్లులు ఉద్యోగం, ఇతర కారణాల రీత్యా చంటి పిల్లలకు పాలివ్వడం కొన్ని నెలల్లోనే ఆపేసి డబ్బా పాలు పడతారని తెలిపారు. ఇది ఆరోగ్యపరంగా అటు బిడ్డకు, ఇటు తల్లికి మంచిది కాదని తెలిపారు. ఏ వయసు వారైనా సరే.. ఆహార పదార్థాలు ఎంత తాజాగా తీసుకుంటే అంత ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఇది పసిపిల్లలకూ వర్తిస్తుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఎప్పటికప్పుడు తాజాగా, వారికి కావాల్సిన ఉష్ణోగ్రత వద్ద లభిస్తాయని తెలిపారు. వాటిలో ఎలాంటి హానికరమైన సూక్ష్మక్రిములు ఉండ వన్నారు. కాబట్టి తల్లిపాలు తాగడం వల్ల పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత నాలుగైదు రోజుల వరకూ తల్లి వక్షోజాల్లో ఉత్పత్తయ్యే పాలను 'ముర్రు పాలు' అంటారని తెలిపారు. ఇవి పాపాయికి ఎలాంటి అలర్జీ,ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడతాయని తెలిపారు. బిడ్డ జీర్ణవ్యవస్థకు ఎలాంటి హాని కలగకుండా రక్షిస్తాయని తెలిపారు. రోగనిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు.తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల మెదడు చురుగ్గా పని చేస్తుందన్నారు. అలాంటి వారు చదువులో బాగా రాణిస్తారని పలు పరిశోధనల్లో వెల్లడైనట్లు తెలిపారు. కాబట్టి బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలలు నిండే వరకూ తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని డాక్టర్ వీరారాఘవయ్య తెలిపారు.

గర్భిణులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ లీలా కృష్ణకుమారి, ప్రసూతి మరియు స్త్రీల వైద్య నిపుణులు, సుస్మిత నర్సింగ్ హోం

ప్రజాశక్తి -రేపల్లె

మాతృతత్వమనేది ప్రతి మహిళకూ ఓ అందమైన, సంతోషకర మైన అనుభూతి అని,ఆ క్షణాలను ఆస్వాదిస్తూనే ఆరోగ్యంపైనా దృష్టి సారించాలని సుస్మిత నర్సింగ్ హోం ప్రసూతి మరియు స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.లీలా కష్ణకుమారి తెలిపారు. అప్పుడే తల్లీ, పుట్టబోయే బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భం దాల్చిన తొలినాళ్లలో వైద్యుల సలహా మేరకు నడకతోపాటు తేలిక వ్యాయామాలనూ చేయొచ్చునని తెలిపారు. పొట్ట మీద ఒత్తిడి పెంచే ఎక్సైర్సైజ్లకు దూరంగా ఉండాలన్నారు. లేదంటే కడుపులో పాపాయికి ఇబ్బంది. వంగి చేసే పనులు, కింద కూర్చుని లేవడం, బరువైన వస్తువులను ఎత్తడం లాంటివి చేయరాదని తెలిపారు. గర్భం దాల్చిన సమయంలో చాలామందికి ఒక్కో రకమైన ఆహారంపై ఇష్టం ఏర్పడుతుంది. నచ్చాయి కదా.. అని తరచూ వాటినే తింటే మీకూ, పాపాయికి కావాల్సిన పోషకాలు అందవు. కాబట్టి వాటిని పరిమితంగా తీసుకోవాలన్నారు. తాజా పండ్లు, పండ్ల రసాలు, కాయగూరలు, ఆకుకూరలు, తణ ధాన్యాలు, పాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గర్భిణులు సౌకర్యవంతమైన దుస్తులనే ఎంచుకోవాలన్నారు. బిగుతుగా ఉండే వాటి జోలికెళ్లొరాదు. అవి అసౌకర్యాన్ని కలిగించడంతోపాటు పాపాయి పెరుగుదలకూ ఇబ్బంది కలిగించొచ్చునని తెలిపారు. లూజుగా ఉంటే కాటన్ దుస్తులు ధరించడం ఎంతో ఉత్తమమని తెలిపారు. ఒత్తిడి బిడ్డ మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపగలదు. కాబట్టి, దానికి కారణమయ్యే విషయాలకు దూరంగా ఉండండి. సానుకూలంగా ఆలోచించడం అలవాటు చేసుకోవాలి. ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించే వ్యాపకాలు.. మొక్కల పెంపకం, పాటలు వినడం, పుస్తకాలు చదవడం లాంటివి అలవాటు చేసుకోవాలని డాక్టర్ లీలా కృష్ణ కుమారి తెలిపారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

MANASA MEDICAL HOME

సాయి ప్రథమ చికిత్సా కేంద్రం

M.V. Ravibabu
B.A., R.M.P.

24/7

డాక్టర్స్‌డే సందర్భంగా వైద్యులకు, ఇతర వైద్య సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు...

ANDHRA PRADESH MEDICAL PRACTITIONER'S ASSOCIATION
R.M.P (i) & P.M.P Regd. No. 213/84, Guntur.
IDENTITY CARD

MAMIDI VENKATA RAVI BABU
Designation : MEMBER
Id. No. : 1329/4575
Division : Tenali
Address : Bhattiprolu, Bapatla
Issued On : 2024
Phone : 9603584829
Issuing Authority
President
Office # 81-24-2344, Navya Nilayam, Nallacheruvu, 25th Line, Guntur - 522003, Guntur Dt., A.P.

Battiprolu, Vellaturu, Cell: 9603 58 48 29

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

గరువురోడ్, రేపల్లె, బాపట్ల జిల్లా

అంకిత భావంతో ప్రజలకు వైద్యసేవలందిస్తున్న
ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషిచేస్తున్న
వైద్యులందరికీ డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో

డా॥ ఎస్. రమేష్, ఎం.బి.బి.ఎస్
వైద్యాధికారి, అర్బన్, పి.హెచ్.సి, రేపల్లె, బాపట్ల జిల్లా

Happy Doctor's Day డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

ABRAHAM'S DENTAL & AESTHETIC CLINIC

అబ్రహం డెంటల్ & బ్యూటీ క్లినిక్

Dr. Abraham Blessy
BDS.,FFACC, PGDCC
Dental Surgeon & Aesthetic Cosmetologist

Dr. Sajna.A
BDS, Dental Surgeon
D.Essential Endodontics
Root Canal Specialist

DENTAL TREATMENTS

FIXED ZIRCONIA, CERAMIC CROWN & BRIDGE డెంటల్ క్రౌన్ & బ్రిడ్జ్
SMILE DESIGNING స్మైల్ డిజైనింగ్
ORAL & MAXILLOFACIAL SURGERY ఓరల్ & మాక్సిల్లో ఫేషియల్
DENTAL IMPLANTS డెంటల్ ఇంప్లాంట్స్
LASER ROOT CANAL TREATMENT (SINGLE SITTING) లేజర్‌తో రూట్ కెనాల్ ట్రీట్మెట్
LASER SURGERIES /PERIODONTICS లేజర్ సర్జరీస్ / చిగుళ్ళ సమస్యలకు చికిత్స
ORTHODONTIC TREATMENT ఆర్థోడాంటిక్ ట్రీట్మెట్
INVISIBLE ALIGNERS ఇన్విజిబుల్ ఎలైనర్స్

COSMETIC TREATMENTS

FACIAL AESTHETICS
Fillers ఫిల్లర్స్
Thread Lifts థ్రెడ్ లిఫ్ట్స్
Botox బొటెక్స్
Micro Botox మైక్రో బొటెక్స్
PRP Hair & Skin PRP హెయిర్ & స్కిన్
Acne Scar Treatment మొటిమలకు ట్రీట్‌మెంట్
Mesotherapy మెసోథెరపి
Hydra Facial హైడ్రా ఫేషియల్
Vampire Facial వాంపైర్ ఫేషియల్
Chemical Peels కెమికల్ పీల్స్
Derma Planning డెర్మా ప్లానిన్

LASER TREATMENTS
Laser Hair Removal లేజర్ హెయిర్ రిమూవల్
Laser Tattoo Removal లేజర్ టాటూ రిమూవల్
Laser Photo Facial లేజర్ ఫోటో ఫేషియల్
Laser Carbon Peel లేజర్ కార్బన్ పీల్

HAIR TREATMENTS
Scalp Hair Trasplant హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్
Beard /Moustache Transplant గడ్డం, మీసాల ట్రాన్స్‌ప్లాంట్

PERMANENT MAKEUP
Permanent Eyebrows పర్మినెంట్ ఐ బ్రౌస్
Microblading మైక్రోబ్లేడింగ్
Permanent Eyeliner పర్మినెంట్ ఐలైనర్
Scalp Micropigmentation స్కాల్ప్ మైక్రోపిగ్మెంటేషన్

Opp.St.Mark's Lutheran Church, Church Road, CHIRALA
9440363037
8977985781
Timmings: 9.00 am to 9.00 pm, Sundays on appointment only

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా..
బాపట్ల జిల్లాలోని వైద్యులందరికీ
నా హృదయపూర్వక శుభాకాంక్షలు...

ప్రజాశక్తి అభిమాని
రేపల్లె, బాపట్ల జిల్లా

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...

సామాజిక ఆరోగ్య కేంద్రం - వేమూరు

వేమూరు మండలం, బాపట్ల జిల్లా

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ...
పేద ప్రజలందరికీ ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వైద్య సేవలను
నిరంతరం అందిస్తున్న వైద్యులందరికీ మరియు
ఇతర సిబ్బందికి జాతీయ వైద్యుల దినోత్సవం
శుభాకాంక్షలు తెలియజేస్తూ...

డా॥ జరీనా పర్విన్ సయ్యద్
ఎం.బి.బి.ఎస్. డి.జి.ఓ., ఎఫ్.ఆర్.ఎం.
(సివిల్ అసిస్టెంట్ సర్జన్, గైనకాలజీ స్పెషలిస్ట్)
సూపరింటెండెంట్, సామాజిక ఆరోగ్య కేంద్రం, వేమూరు

మరియు సి.హెచ్.సి. లోని ఇతర వైద్యులు & సిబ్బంది

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో

Phone : 08648-246003
7032668855

SRUTHI COLLEGE OF NURSING

Dr. EEVURU GANESH HOSPITAL CAMPUS
GULLAPALLI - 522309
Cherukupalli Mandal, Bapatla District, Andhra Pradesh

(Sanctioned vide G.O.Ms.No.467.HM&FW(K2) Dept,dt.30-11-2004 of Govt.of A.P)
(Sanctioned vide G.O.Ms.No.300.HM&FW(K2) Dept,dt.18-11-2012 of Govt.of A.P)
Regd,by(I.N.C) INDIAN NURSING COUNCIL, Dr.NTEUHS

COURSES OFFER :
GNM(3Y),B.SC (4Y)

- GOOD/Safety Hostels (Boys & Girls)
- Facilities at Campus

క్యాన్సర్‌ను గుర్తించేదెలా.?

- ఆసుపత్రికి రావడమే కీలకం
- చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రమణారెడ్డి

రోగులు ఆస్పత్రికి ఏ దశలో వస్తున్నారన్నదే క్యాన్సర్ చికిత్సలో అత్యంత కీలకమని కిమ్స్ హాస్పిటల్, చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ నారు రమణారెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన వివిధ అంశాలను ఆయన వివరించారు. 'ఏ మాత్రం అనుమానం వచ్చినా ఆస్పత్రికి వచ్చి అవసరమైన అన్ని పరీక్షలు చేయించుకోవాలి. మొదటి దశలోనే ఆస్పత్రికి వస్తే 80 నుండి 90శాతం వరకు క్యాన్సర్ నయం అయ్యే అవకాశం ఉంది. రెండవ దశలో వస్తే 70 నుండి 80శాతం వరకే నయం అయ్యే అవకాశం ఉంది. 3 వ దశలో ఇది 40నుండి 50 శాతానికి తగ్గుతుంది. అదే నాల్గవ దశకు వ్యాధి చేరుకుంటే కొద్దిమందికి మాత్రమే వ్యాధి నయమయ్యే అవకాశం ఉంటుంది' అని ఆయన చెప్పారు. 'దీనిని బట్టే రోగి సకాలంలో ఆస్పత్రికి రావడం అనేది ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవచ్చు' అని అన్నారు. ఇంటర్వ్యూ పూర్తి వివరాలు

డాక్టర్ రమణారెడ్డి,
చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్,
కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు

క్యాన్సర్ అంటే..?

క్యాన్సర్ అనేది శరీరంలోని కణాలు నియంత్రణ కోల్పోయి, వేగంగా పెరిగి, అవాంఛనీయంగా శరీర అవయవాలను ఆక్రమించి, వాటి పనితీరును దెబ్బతీసే తీవ్రమైన వ్యాధి. సాధారణంగా శరీర కణాలు పుట్టి, పనిచేసి, మరణిస్తాయి. కానీ కొన్ని కణాలు అలా చనిపోకుండా, నియంత్రణ తప్పి, వేగంగా పెరుగుతూ క్యాన్సర్ కణితిగా మారతాయి. ఇవి పుట్టిన చోట మాత్రమే కాకుండా, రక్తం ద్వారా లేదా లింఫ్ వ్యవస్థ ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, అక్కడ కూడా ప్రభావం చూపుతాయి.

క్యాన్సర్ వచ్చే కారణాలు ఏమిటి?

క్యాన్సర్ రావడానికి ఒక కారణం అంటూ లేదు. కుటుంబంలో అప్పటికే క్యాన్సర్ ఉంటే, జన్యుపరమైన కారణాల వల్ల వచ్చే అవకాశం ఉంది. ఆహారం, జీవనశైలి అలవాట్లు, (పొగత్రాగడం, మద్యపానం,) ప్రమాదకర రసాయనాలు, అధిక రేడియేషన్ వచ్చే ప్రాంతాల్లో ఉండటం, కొన్ని రకాల వైరస్‌లు (హెచ్‌పివి హెపటైటిస్ బి, సి), కొన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాయామ లోపం వంటివి కూడా క్యాన్సర్‌కు కారణం కావచ్చు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్‌ను నివారించే అవకాశమూ ఉంది.

మన దేశంలో ఎక్కువగా కనిపించే క్యాన్సర్లు.?

ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణ భారతంలో కడుపు, పేగు, అన్నవాహిక క్యాన్సర్లు అధికంగా కనపడతాయి. ఇక్కడి ప్రజలు పులుపు, కారం, మసాల వంటలతో పాటు ఊరగాయ పచ్చళ్లు ఎక్కవగా తినడం దీనికి కారణం. జీవనశైలి కూడా కొంత కారణం, అలాగే పురుషులలో ఎక్కవగా ఊపిరితిత్తులు, నోటి, ప్రోస్టేట్ క్యాన్సర్లు కనిపిస్తున్నాయి. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ అత్యధికంగా ఉంటోంది. దాని తర్వాత గర్భాశయ, అండాశయ క్యాన్సర్లు ఉన్నాయి.

క్యాన్సర్‌ను ఎలా గుర్తించాలి?

ప్రతి క్యాన్సర్‌కు వేర్వేరు లక్షణాలు ఉంటాయి. మెదడు క్యాన్సర్‌కు తరచూ తలనొప్పి, ఫిట్స్, జ్ఞాపకశక్తి కోల్పోవడం కనిపిస్తాయి. నోటి క్యాన్సర్‌కు నోటి పుండ్లు, రక్తస్రావం, మెడలో గడ్డలు, దంతాల మధ్య వాపు వస్తుంది. రొమ్ము క్యాన్సర్‌లో గడ్డలు, చనుమొన దగ్గర రక్తస్రావం, రొమ్ము ఆకారంలో మార్పు కనిపిస్తుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్‌లో దగ్గు, ఛాతీ నొప్పి, శ్వాసకష్టాలు ఉంటాయి. కాలేయ క్యాన్సర్‌లో జాండీస్, ఆకలిలేకపోవడం, వాంతులు, పొట్ట ఉబ్బిపోవడం కనిపిస్తుంది. ఎముక క్యాన్సర్‌కు ఎముకల్లో వాపు, నొప్పి లక్షణాలు ఉంటాయి. బ్లడ్ క్యాన్సర్‌కు చేతుల మీద మచ్చలు, గడ్డలు, వాపులు, రక్తం పోవడం, చిగుళ్ల నుండి రక్తప్రావం తదితర లక్షణాలు కనిపిస్తాయి. పేగు క్యాన్సర్‌కు మలం నుండి రక్తం పడటం, మల విసర్జన సమయంలో నొప్పి ఎక్కువగా ఉండటం, కడుపునొప్పి, ఉబ్బసం వంటివి కనపడతాయి. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్లలో రక్తస్రావం (కలయిక తరువాత, రుతుస్రావాల మధ్య) వైట్ డిశ్చార్జ్ ఉంటుంది. ఈ లక్షణాలు కనిపించగానే క్యాన్సర్ ఉన్నట్లు కాదు. కానీ ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవడం అన్ని విధాలా మేలు.

క్యాన్సర్ నిర్ధారణకు ఏమి చేస్తారు?

బ్లడ్ క్యాన్సర్‌కు రక్తపరీక్షలు, బోన్‌మారో టెస్ట్ చేస్తారు. వీటివల్ల అసాధారణంగా ఉండే బ్లడ్ కౌంట్‌లు తెలుస్తాయి. ఇతర సాలిడ్ క్యాన్సర్లకు ఎక్స్-రే, అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, పెట్ స్కాన్ తీయాల్సిఉంటుంది. అనుమానాస్పద గడ్డకు సూది పరీక్ష (FNAC) చేస్తారు. అవసరమైతే బయాప్సీ ద్వారా కణితిని ల్యాబ్‌కు పంపిస్తారు. ఆ తర్వాత క్యాన్సర్ దశను (స్టేజింగ్)పెట్ లేదా సిటి స్కాన్ ద్వారా గుర్తిస్తారు. దీంతో రోగ నిర్ధారణ పూర్తవుతుంది. ఆ తరువాతది అత్యంత కీలకమైన ఘట్టం! అది చికిత్స ప్రణాళికను రూపొందించడం. దీనికోసం 'ట్యూమర్ బోర్డు' సమావేశం అవుతుంది. ఈ బోర్డులో ఆంకాలజీ సర్జన్, మెడికల్ ఆంకాలజిస్టు, రేడియేషన్ ఆంకాలజిస్టు, పాథాలజిస్టు, రేడియాలజిస్టు ఇలా వివిధ విభాగాలకు చెందిన నిపుణులు ఉంటారు. ఈ సమావేశంలో రోగి ఆరోగ్యం, క్యాన్సర్ దశ వీటన్నింటిని పరిశీలించి, చికిత్సకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తాం. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిందేమిటంటే చికిత్స ఒక్కో రోగికి ఒక్కో రకంగా ఉంటుంది. అందరికీ ఒకే రకంగా ఉండదు.క్యాన్సర్‌కు చికిత్స అందించే పెద్ద ఆస్పత్రులలో సాధారణంగా ఈ తరహా ఏర్పాటు ఉంటుంది.

రోబోటిక్ సర్జరీ ప్రత్యేకత ఏమిటి?

గతంలో పొట్ట పేగుకు క్యాన్సర్ వస్తే ఆ ప్రాంతం మొత్తాన్ని తెరిచి, సర్జరీ చేయాల్సివచ్చేది. ఇది రోగికి విపరీతమైన శ్రమ ఇవ్వడంతో పాటు, అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్‌కు దారి తీసేది. ఇప్పుడు కీ హోల్ సర్జరీ, రోబోటిక్ సర్జరీల వంటివి అందుబాటలోకి వచ్చాయి. రోబోటిక్ సర్జరీ అంటే అంతా రోబోలు చేస్తాయన్న అభిప్రాయం ఉంది. కానీ, అది సరికాద.రోబోల సహాయంతో సర్జన్ చేసే శస్త్ర చికిత్స ఇది. చిన్న రంధ్రాల ద్వారా రోబోటిక్ చేతుల సాయంతో శస్త్రచికిత్స చేస్తారు. దీనిలో 3డి విజన్ ఉంటుంది. చిన్న చిన్న నరాలను కూడా పూర్తిగా చూడగలం. అందువల్ల సర్జరీలో అత్యంత ఖచ్చితత్వం వస్తుంది. తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరితంగా కోలుకోవడం, ఆసుపత్రి జీవితం తక్కువగా ఉండటం దీని ప్రత్యేకత. ముఖ్యంగా పేగు, గర్భాశయ, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్‌లలో దీన్ని ఎక్కువగా వాడుతున్నారు.

క్యాన్సర్ చికిత్సలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) పాత్ర ఏమిటి?

క్యాన్సర్ చికిత్సలో ఎఐ సానుకూల పాత్ర పోషిస్తోంది. రోగ నిర్ధారణలో దీని పాత్ర కీలకంగా మారుతోంది. సిటి, ఎంఆర్ఐ, పెట్ స్కాన్‌లను ఎఐతో విశ్లేషించగలుగుతున్నాం. ఫలితంగా చాలాచిన్న అంశాలను కూడా గుర్తిస్తున్నాం.

4వ దశ క్యాన్సర్‌కు ఇప్పటికీ చికిత్స లేదా?

క్యాన్సర్ 4వ దశలోనూ ప్రస్తుతం ఆధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. HIPEC సర్జరీ ద్వారా కడుపు, అండాశయ క్యాన్సర్లకు ప్రత్యేకంగా చికిత్స చేస్తున్నారు. టార్గెట్ థెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి వైద్య విధానాలతో కొంతమంది జీవితకాలాన్ని పెంచుకోవచ్చు

క్యాన్సర్‌కు వ్యాక్సిన్లు ఏవైనా ఉన్నాయా?

మహిళలో సర్వైకల్ (గర్భసంచి ముఖద్వార) క్యానర్ ఎక్కువగా ఉంటోంది. దీనికి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ప్రధాన కారణం. ఈ వైరస్‌వల్ల గర్భసంచి ముఖద్వార క్యాన్సర్ వస్తోంది. గత ఐదారు సంవత్సరాలుగా దీని నివారణకోసం వ్యాక్సిన్‌లు తయారు చేస్తున్నారు. ప్రస్తుతం 9 స్ట్రెయిన్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. ఇది చేయించుకోవడం వలన గర్భసంచి ముఖ ద్వారా క్యాన్సర్ నుండి రక్షణ లభిస్తుంది. అయితే, 9 సంవత్సరాల నుండి పెళ్లి చేసుకునే వయసు 21 ఏళ్లలోపు (మొదటి లైంగిక కలయికకు ముందు) గానే ఈ వ్యాక్సిన్‌ను చేయించుకోవాలి. అలా తీసుకుంటే 95 శాతం రక్షణ లభిస్తుంది. అలాగే కాలేయ క్యాన్సర్ నివారణకు హెపటైటిస్-బి వ్యాక్సిన్ ఉంది. ఈ రెండు వ్యాక్సిన్లను ముందస్తుగా వేయించుకోవడం ద్వారా ఆ భాగాలకు వచ్చే క్యాన్సర్‌ను నివారించవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా ఈ వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుతున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో క్యాన్సర్ చికిత్సలు ఎలా ఉన్నాయి?

ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు ఉంటున్నాయి. క్యాన్సర్ నివారణకు శిక్షణ పొందిన పలువురు నిపుణులు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందిస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో NATCO క్యాన్సర్ సెంటర్ ఉంది. అక్కడ ఆధునిక రేడియేషన్ యంత్రాలు, సిటి, పెట్ స్కాన్ సౌకర్యాలు ఉన్నాయి. ట్రైన్డ్ సర్జన్లు, మెడికల్ అంకాలజిస్టులు ఉన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం మెట్రో నగరాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు జిల్లా కేంద్రాల్లోని అస్పత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

క్యాన్సర్‌కు చికిత్స అంటే ఖర్చుతో కూడుకున్నది కదా.?

ఆర్థిక సహకారం కోరుకునే వారికి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా సహకారం అందిస్తోంది. అలాగే ఇహెచ్ఎస్‌ను కూడా వినియోగించుకోవచ్చు. ఫండ్ రైజింగ్ చేయడం ద్వారా కొందరికి సహాయం అందుతోంది. అలాగే మా ఆస్పత్రిలో డాక్టర్లం కలిసి 'చేయూత' అనే ట్రస్ట్ ఏర్పాటు చేశాం. బ్లడ్ క్యాన్సర్లు నయం చేయగల స్థితిలో ఉండి, ఆర్థికంగా స్థోమత లేని వారికి ఆ ట్రస్ట్ ద్వారా వైద్యం చేస్తున్నాం. ఉదాహరణకు లుకేమియాతో బాధపడే చిన్నారులకు ఇలా వ్యైదం అందిస్తున్నాం. చిన్న పిల్లలకు మన ప్రాంతంలోనే కనిపించే ఎపిఎంఎల్ అనే క్యాన్సర్‌కు ఉచితంగా చికిత్స చేస్తున్నాం.

క్యాన్సర్ రాకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

పొగత్రాగడం, మద్యపానం మానేయాలి. అధిక కొవ్వు, ప్రాసెస్డ్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ తగ్గించి, తాజా పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. 40 ఏళ్ల తర్వాత రొమ్ము, సర్వికల్ క్యాన్సర్లకోసం పాప్ స్మియర్ టెస్ట్ చేయించుకోవాలి. 50 సంవత్సరాల పురుషులు ప్రోస్టేట్, పేగు , నోటి క్యాన్సర్ల కోసం స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇన్ఫెక్షన్ల నివారణకు వ్యాక్సిన్లు వేయించుకోవాలి.

భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్స ఏ దిశగా ఉంటుంది?

భవిష్యత్తులో మాలిక్యులర్, జెనొమిక్ మెడిసిన్ ఆధారంగా వ్యక్తిగత వైద్యం అందుబాటులోకి రానుంది. ఎఐ ఆధారిత వైద్య విధానం ద్వారా క్యాన్సర్‌ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఇమ్యూనోథెరపీ విస్తతంగా అందుబాటులోకి రానుంది. సర్వికల్ క్యాన్సర్ మాదిరిగా ఇతర క్యాన్సర్లకు కూడా వ్యాక్సిన్లు అభివద్ధి చేసే అవకాశం ఉంది.

చికిత్స పూర్తయిన తరువాత కూడా వైద్యుడ్ని సంప్రదిస్తూ ఉండాలా?

జ: ఇది చాలా ముఖ్యం. క్యాన్సర్ చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. చికిత్స పూర్తయిన మొదటి సంవత్సంర ప్రతి మూడు నెలలకోసారి, రెండు, మూడు సంవత్సరాలు ప్రతి నాలుగు నెలలకోసారి. నాలుగు-ఐదు సంవత్సరాల్లో ప్రతి ఆరు నెలలకోసారి వైద్యుడ్ని రోగి కలవాల్సిఉంటుంది.

క్యాన్సర్ నయమైన తరువాత రోగి ఎటువంటి జీవితాన్ని గడపవచ్చు?

కుటుంబ జీవితాన్ని, సాంఘీక జీవితాన్ని మాములుగా గడపవచ్చు. అన్ని రకాల పనులు చేయవచ్చు. పొగాకు నమలడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటంతో కొన్ని రకాల ఆహార నియమాలు పాటించడం మంచింది. అదే విధంగా క్యాన్సర్ వ్యాధిపైన ప్రజల్లో చైతన్యం పెంచడానికి కృషి చేయాలి. రోగులకు స్ఫూర్తిదాయకంగా వ్యవహరిస్తే బాగుంటుంది.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె. శివ చెన్నయ్య

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని రోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కె.శివ చెన్నయ్య చెప్పారు. మెడికల్ స్పెషల్ సందర్భంగా ఆయన ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం వలన గతం కంటే ప్రస్తుతం హాస్పటల్ పరిస్థితి మెరుగుపడినట్లు తెలిపారు. ప్రతిరోజూ 50 నుంచి 70 ఓపీలు వస్తున్నట్లు తెలిపారు. రూరల్ క్యాంపుల్లో 40 కి తగ్గకుండా ఓపీలు వస్తున్నటు ్లడాక్టర్ శివ చెన్నయ్య చెప్పారు. వ్యాధుల పట్ల ,ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. గ్రామీణ ప్రజల్లో అలాంటి అవగాహన లేకపోవడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి రాకుండా, పెద్దపెద్ద ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి డబ్బులు వథాగా ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన కలిగించడం కోసం, ప్రభుత్వ వైద్యం పట్ల వారికి నమ్మకం కలిగించే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం పిహెచ్‌సిలో 165 రకాల మందులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రూరల్ క్యాంపుల్లో 105 రకాల మందులను

అందుబాటులో ఉంచి ప్రజలకు అవసరాలకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల వ్యాధులను బట్టి, వారి సమస్యలను బట్టి హాస్పటల్లో 65 రకాల పరీక్షలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో 14 రకాల పరీక్షలు చేస్తున్నామని డాక్టర్ శివచెన్నయ్య చెప్పారు. మండలంలో 14 సచివాలయాలు ఉన్నాయని, 11 సచివాలయాల పరిధిలో ప్రస్తుతం సిహెచ్ఒలు పనిచేస్తున్నారని చెప్పారు. వైద్య వత్తుల శిక్షణ పొందిన సిహెచ్ఒలు గ్రామాల్లో ఆర్ఎంపీలు కన్నా బాగా పని చేస్తున్నారని తెలిపారు. ఆర్ఎంపీలు వ్యాధి పరిస్థితిని తెలుసుకోకుండా నాలుగు రకాల మందులు వాడతారని తెలిపారు. అందులో ఏదో ఒకటి పని చేసే అవకాశం ఉందన్నారు. నాలుగు రకాల మందులు వాడడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. తాము ఖచ్చితంగా సమస్యను గుర్తించి దానికి సరిపడా మందులే వాడతామని చెప్పారు. గత మూడు సంవత్సరాలతో పోల్చుకుంటే హాస్పిటల్లో డెవలప్‌మెంట్ ఉందన్నారు. ఓపీ పెరిగిందని, ఇక్కడ నార్మల్ డెలివరీలు చేస్తున్నట్లు తెలిపారు. వైద్యశాలలో ట్యూబెక్టమి ఆపరేషన్లు నిర్వహించడం లేదని తెలిపారు. కేసులు వస్తే మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి, అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతున్నట్లు ఆయన తెలిపారు. తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఉండే వ్యాధులు, వాటి ప్రభావం పరిస్థితుల గురించి పరిశీలన చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పరంగా తాము అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు గుర్తించి, ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలు ఉపయోగించుకొని ఆరోగ్య వంతులుగా జీవించాలని డాక్టర్ శివ చెన్నయ్య కోరారు.

తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం..

డాక్టర్ ఏవి సుబ్బారావు వైష్ణవి నర్సింగ్ హోం, రేపల్లె

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లెలో వైష్ణవి నర్సింగ్ హెూమ్ లో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు ప్రముఖ వైద్యులు ఏవి సుబ్బారావు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. నిరుపేదలకు అత్యంత తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలనే సేవా దకృథంతో రెండున్నర దశాబ్దాల క్రితమే ఈ వైష్ణవి నర్సింగ్ హెూమ్ ప్రారంభించామని చెప్పారు. వైద్య వృత్తి లో ఎంతో నిబద్ధత నిజాయితీ విశ్వసనీయత తో వైద్యం అందిస్తే రోగి వైద్యుని పై ఉన్న నమ్మకమే అతని బాధ తొలగిపోతుంది అన్నారు. రోగికి వైద్యం చేశాక వైద్యులు అనేక ఒత్తిడికి లోనవుతుంటారు అని అతని ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ ఉంటారని తెలిపారు. వైద్య వత్తిలో పోటీతత్వం ఉండదని వైద్యుని అనుభవం మరో వైద్యునికి నిఘంటువుల ఉంటుందని చెప్పారు. తమ వైద్యశాలలో ల్యాప్రోస్కోపీ సర్జరీ అందుబాటులో ఉందని దీని ద్వారా పొట్టలో కంతులు అండాశయంలో నీటి బుడగలు తొలగించేందుకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ట్యూబెక్టమీ శాస్త్ర చికిత్సలు గ్యాస్ట్రో స్కోపి పరీక్షలను తాము అత్యంత తక్కువ ఖర్చుతో చేస్తున్నట్లు చెప్పారు దూర ప్రాంతాల్లో కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లి డబ్బులు నష్ట పోతుందని సూచించారు. అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం అన్నారు.





డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో
రేపల్లె పట్టణంలోని
డాక్టరు దేవుళ్ళందరికీ
నా హృదయపూర్వక
శుభాకాంక్షలు
తెలుపుతూ ....
గుత్తికొండ వెంకటేశ్వరరావు
మెడికల్ ప్రాక్టీషనర్
ఇసుకపల్లి సెంటర్,
రేపల్లె మండలం, బాపట్ల(జిల్లా)

కాబోయే తల్లులకు సూచనలు

ఆరుష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ఆరుష్ హాస్పిటల్ వైద్యశాలలో ఆధునిక పరికరాలతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ అశోక్‌కుమార్ శాయబోయిన డాక్టర్ ఏ లలిత వైష్ణవి తెలిపారు. నూతనంగా ప్రారంభించబడిన హాస్పటల్లో అత్యధిక పరికరాలతో ప్రసూతి పిల్లలు పురిటి బిడ్డలకు, తీరంలో తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడానికి నూతనంగా ఆరుష్ హాస్పిటల్ ప్రారంభించామన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తితో డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. పురిటి పిల్లలు ఉన్న తల్లులు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా, ఆహారం, పరిశుభ్రత, వైద్య సంరక్షణ విషయంలో శ్రద్ధ వహించాలన్నారు.

న్యాపీ ర్యాష్, చర్మానికి చికాకును నివారించడం కోసం బేబి చర్మాన్ని శుభ్రంగా, పొడిగా ఉంచడం చాలా ముఖ్యం. న్యాపీ మార్చే ప్రతిసారి.. అన్సెంటెడ్ అంటే సువాసన లేని బేబి వెట్ వైప్స్ డైపర్ ఏరియాలో క్లీన్ చేయాలి. అవసరమైతే క్రీమ్ అప్లై చేయాలి. చాలామంది తల్లిదండ్రుల కు క్లాత్ డైపర్స్ లేదా డిస్పోజబుల్ డైపర్స్ గొప్ప ఆప్షన్‌గా ఉంటాయి. కానీ శిశువుకు చికాకు కలగకుండా ఉండేందుకు తప్పనిసరిగా లైనర్ను ఉపయోగించాలి. శిశువు అభివృద్ధిలో బంధాన్ని పెంచుకోవడం కూడా కీలకమైనది. పిల్లలు ఆకలితో ఉన్నా న్యాపీ మార్చాలన్నా వీలైనంత త్వరగా స్పందించాలి.

పురిటి తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తల్లికి సమతుల్య ఆహారం అవసరం. పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలు వంటివి తీసుకోవాలి. తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యం. పురిటి నొప్పులు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. సొంత ప్రయత్నాలతో ప్రాణాల మీదకు తెచ్చుకోకూడదు. వీలైనంతవరకు శిశువుకు మూడు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం మంచిది. పిల్లల చర్మం సున్నితంగా ఉంటుంది కాబట్టి, జాగ్రత్తగా స్నానం చేయించాలి. మరి ముఖ్యంగా బొడ్డు తాడు రాలిపోయే వరకు స్పాంజ్ స్నానం చేయించడం మంచిది. బొడ్డు తాడు పడిపోయే వరకు, దానిని శుభ్రంగా ఉంచాలి.

ఉపాధికి భరోసా నర్సింగ్ విద్య

వేలాదిమందికి ఉపాధి చూపిన శృతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఉపాధి కల్పనకు, ఉద్యోగ అవకాశాలకు పేరుగాంచిన విద్య నర్సింగ్. నర్సింగ్ విద్య ద్వారా దేశ విదేశాలలో ఎంతోమంది విద్యార్థులు మన దేశం నుంచి, మన రాష్ట్రం నుంచి వెళ్లి ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. నర్సింగ్ విద్య ద్వారా ఎన్నో ఉద్యోగ అవకాశాలు కలుగుతున్నాయి. రోగుల కు సేవ చేయడమే గాక ఉపాధికి, కుటుంబ భద్రతకు నర్సింగ్ విద్య కీలకంగా మారుతోంది. మారుతున్న ఆహారపు అలవాట్లకు, పెరుగుతున్న టెక్నాలజీకి తోడుగా ప్రజలలో అనేక రకాలైన వ్యాధులు ప్రబలుతున్న నేటి యుగంలో వైద్య విద్య తర్వాత అత్యంత నమ్మకమైన విద్యగా నర్సింగ్ విద్య పేరుగాంచింది. ఇటువంటి నర్సింగ్ విద్యను ఉమ్మడి గుంటూరు జిల్లాలో దశాబ్దాలుగా అందిస్తూ వేలాదిమందికి వివిధ రాష్ట్రాల నుంచి కూడా విద్యను అభ్యసించి వారి భవిష్యత్తుకు మార్గం చూపిన శృతి నర్సింగ్ కళాశాల ప్రస్తుత బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం గుల్లపల్లి గ్రామంలో

చెరుకుపల్లిలోని శృతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ

కొనసాగుతోంది. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈవూరి గణేష్‌చే స్థాపించబడిన నర్సింగ్ కళాశాల ద్వారా మన తెలుగు రాష్ట్రాలతో పాటుగా పలు ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులు నర్సింగ్ కోర్సును చదివి మెరుగైన ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. దశాబ్దాల తరబడి కేరళ, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించి దేశ విదేశాలలో భద్రతతో కూడిన ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ విద్యార్థులకు మూడు సంవత్సరాల జిఎన్ఎమ్ కోర్సు, ఐదు సంవత్సరాల బిఎస్సి నర్సింగ్ కోర్సు, రెండు సంవత్సరాల ఎంఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. మూడు సంవత్సరాల జిఎన్ఎమ్ కోర్సుకు ఇంటర్మీడియట్ అర్హత, మరియు ఏపీ నర్స్ సెట్‌లో ఉత్తీర్ణత కావాలి. అదేవిధంగా ఐదు సంవత్సరాల బిఎస్సి నర్సింగ్ కోర్సుకు ఇంటర్మీడియట్ బైపిసి చదివిన విద్యార్థులు ఈ కోర్సులో చేరేందుకు అర్హులు. కాలేజీలో విద్యను పూర్తిచేసి అనేకమంది విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. నూతనంగా ఎవరైనా కోర్సులో చేరవచ్చు. జిఎన్ఎమ్ కోర్సు నూతన ప్రవేశాలు ఆగస్టు నుంచి, బిఎస్సి నర్సింగ్ కోర్సు ప్రవేశాలు సెప్టెంబర్ నుంచి జరుగుతాయని కాలేజీ డైరెక్టర్ అంకిశెట్టి శ్రీనివాసరావు, కాలేజీ ప్రిన్సిపాల్ జి సుధారాణి తెలిపారు. వివరాలకు 7032668855 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. నర్సింగ్ విద్య ద్వారా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ శ్రీనివాసరావు కోరారు.

PULSE HOSPITALS
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
పల్స్ హాస్పటల్స్
రేపల్లె, బాపట్ల జిల్లా
డాక్టర్స్‌డే సందర్భంగా
తోటి వైద్యులకు,
ఇతర సిబ్బందికి
హృదయపూర్వక
శుభాకాంక్షలు....
డా. రంగనాథ్ తన్నీరు
M.B.B.S., D.Ortho, D.N.B.,FRAS(Germany)
ఎముకలు, కీళ్ళు, వెన్నుపూస మరియు నరాల
వైద్య నిపుణులు ట్రామా & కీ హోల్ సర్జన్
జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ (జర్మని)
EX కన్సల్‌టెంట్ కిమ్స్, హైదరాబాద్
డా. సహజ సింహాద్రి
M.B.B.S., MS., MBA(HA)
ప్రసూతి, స్త్రీలు మరియు సంతాన సాఫల్య వైద్య నిపుణలు
ఇన్‌ఫర్టిలిటి స్పెషలిస్ట్
EX కన్సల్‌టెంట్ అపోలో, హైదరాబాద్
LIC ఆఫీస్ ఎదురు, రేపల్లె - 522665, బాపట్ల జిల్లా,
ఫోన్ : 08648- 226226, 7032456553

శుభాకాంక్షలతో...
ATNR
నారాయణ
హాస్పిటల్
వాసవి క్లాత్ మార్కెట్ ప్రక్కన బాయ్స్ హై స్కూల్ రోడ్డు చీరాల.
బి.పి., షుగర్,విష జ్వరాలు,
తలనొప్పి, చాతి,
ఊపిరితిత్తులు,
గుండె, నరములు,
థైరాయిడ్ & క్రిటికల్ స్పెషలిస్ట్
డాక్టర్ A.T. నారాయణరెడ్డి
MD (Gen.medicen)D.Diab.,
జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్.
గమనిక :- చీరాలలోని నారాయణ హాస్పిటల్ నందు ప్రతిరోజు డాక్టర్ A.T. నారాయణరెడ్డి గారు
జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ , అందుబాటులో ఉండెదరు.
వివరాలకు సంప్రదించండి : 75695 32342

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో ...
శ్రీ మాల్యాద్రి
చెవి, ముక్కు, గొంతు హాస్పటల్
SRI MALYADRI ENT HOPSITAL
శాంతి థియేటర్ రోడ్, టివియస్ షోరూం ఎదురు, చీరాల , 91770 37009
Dr. D. Ravindra
M.B.B.S., D.L.O.,D.N.B,(ENT)
Ear, Nose, Throat &
Endoscopic Surgeon
డా.డి.రవీంద్ర
M.B.B.S., D.L.O.,D.N.B,(ENT)
చెవి, ముక్కు,గొంతు మరియు
ఎండోస్కోపి శస్త్రచికిత్స నిపుణులు
Specialist in :
MICRO EAR SURGERIES, HEARING PROBLEMS
MICRO DEBRIDER NOSE SURGERIES
TONSILS, ADENOIDS,VOICE PROBLEMS
THYROID,NECK PROBLEMS
మా హాస్పటల్ నందు అందించు వైద్యసేవలు
✓ చెవినొప్పి, చెవిలో చీముకారుట, చెవి వినపడక పోవటం
✓ ముక్కులో కండలు (POLYPS), ముక్కు వంకర.
✓ సైనసైటీస్, తలనొప్పి, అలర్జీ.
✓ గొంతునొప్పి , గొంతులో గడ్డలు.
✓ గురక, స్వరపేటిక మీద గడ్డలు.
✓ చెవి, ముక్కులో ఇరుక్కున్న వస్తువులు, ఎముకలు, నాణేలు, కీటకాలు, చేపముల్లులు తీయబడును.
అత్యాధునికమైన పరికరముల ద్వారా చెవి, ముక్కు, గొంతు వ్యాధుల నిర్ధారణ, ఆపరేషన్స్ చేయబడును
మరియు
హాస్పటల్ సిబ్బంది

అత్యాధునిక పరికరాలతో..

అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్

ప్రజాశక్తి-చీరాల

వృత్తిపరంగా వైద్య సేవలను అందిస్తూ ప్రవృత్తిగా రాజకీయాల్లో ఉండి ప్రజాసేవ చేస్తూ ప్రజలందరి మన్నలను పొందుతున్నారు అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పటల్ కంటి వైద్య నిపుణు లు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి. చీరాల నగరంలో మూడు దశాబ్దా లుగా కంటి వైద్య రంగంలో వెలకట్టలేని సేవలం దిస్తూ వేలాదిమంది కంటి రోగులకు కాంతి ప్రసాదించిన డాక్టర్ వరికూటి అమృతపాణి స్థాపించిన అమ్మ కంటి హాస్పిటల్ ఇప్పుడు మరింత విస్తత సేవలతో అమ్మ మల్టీస్పెషాలిటీ ఐ హాస్పిటల్‌గా రూపాంతరం చెందింది. ఆధునిక వైద్య పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ హాస్పిటల్ సేవల పరంపరను కొనసాగిస్తోంది. బాపట్ల జిల్లాలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఏకైక ఐ హాస్పిటల్‌గా 'అమ్మ ఐ హాస్పిటల్ గుర్తింపు పొందింది. అవసరమైన చికిత్సలు అతి తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండటంతో పాటు, గరిష్ట రోగులు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నారు.

హాస్పటల్లో అందిస్తున్న ముఖ్య సేవల్లో కొన్ని..

ఫకొముల్సిఫిర్ యంత్రం సహాయంతో కాటరాక్ట్ (శుక్లం) ఆపరేషన్లు వేగంగా, బాధ లేకుండా జరుగుతున్నాయి. (ఆప్టికల్ కొరెన్స్ టొమోగ్రఫీ) పరికరంతో కంటి లోపలి భాగాలను నానో స్థాయిలో స్కాన్ చేసి వ్యాధి స్వభావాన్ని సమర్ధవంతంగా గుర్తిస్తున్నారు. ఫందుస్ కెమెరా అండ్ ఫ్లూరెస్కీయిన్ యాంజియోగ్రఫీ ద్వారా డయాబెటిక్ రెటినోపతి, మాక్యులర్ డిజెనరేషన్ వంటి సంక్లిష్ట వ్యాధుల గుర్తింపు, చికిత్స సులభం గా అందిస్తున్నారు. గ్రీన్ లేజర్ టెక్నాలజీ వలన రెటీనా సంబంధిత రోగాల చికిత్స మరింత ఖచ్చితంగా, తక్కువ సమయంతో పూర్తవుతోంది. బి స్కాన్ ద్వారా శుక్లాలు, కంటి లోపల దృశ్యాలు సరిగ్గా గుర్తించి జాగ్రత్తగా ట్రీట్మెంట్‌ను ప్రణాళికా బద్ధంగా అమలు చేస్తున్నారు. 10ఎల్ విజన్ టెస్ట్, ఫీల్డ్ ఎనలైజర్, యాగ్ లేజర్ ట్రీట్మెంట్ వంటి పరికరాలు వినియోగంలోకి తీసుకొని మరింత ఖచ్చితంగా రోగ నిర్ధారణ చేస్తున్నారు.

అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ (ఇన్‌సెట్‌లో) డాక్టర్ అమృతపాణి

మానవతా దృక్పథంతో సేవలు

సేవకు తోడుగా మానవతా దృక్పథంతో కూడిన వైద్య విధానం అమ్మ ఐ హాస్పిటల్‌ను ప్రత్యేకంగా నిలిపింది. రోగులకు సేవ అంటే వృత్తి కాదు ఒక బాధ్యత అనే భావనతో డాక్టర్ అమృతపాణి ఎప్పటికప్పుడు నూతన వైద్య సాంకేతికతను వినియోగంలోకి తీసుకొస్తున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరికీ అందుబాటు ధరల్లో వైద్యం అందించే లక్ష్యంతో ఈ హాస్పిటల్ సేవలు కొనసాగుతుండడం విశేషం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి ఇది ఒక ఆశాకిరణంగా నిలుస్తోంది. ఏ చిన్న కంటి సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ అమృతపాణి విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ వైద్య సేవ అందిస్తున్న ఏకైక హాస్పిటల్ : డాక్టర్ అమృతపాణి

బాపట్ల జిల్లాలోనే తొలిసారిగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యం అందిస్తున్న ఏకైక హాస్పిటల్ అమ్మ ఐ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అని అందుకు ఎంతో గర్వకారణంగా ఉందని కంటి వైద్య నిపుణులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి అంటున్నారు. కంటి వైద్యంలో అగ్రగామిగా అమ్మ ఐ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ అమృతపాణి నేడు వైద్య రంగంలో ఒక నమ్మకమైన పేరుగా నిలిచారన్నారు. వేలాది కంటి ఆపరేషన్లలో విజయం సాధించిన అనుభవంతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేస్తూ నూతన సేవలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

కీళ్ల వైద్యానికి కేరాఫ్ పల్స్ హాస్పిటల్

ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ రంగనాథ్ తన్నీరు

ప్రజాశక్తి-రేపల్లె

మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధాన వల్ల ప్రతి ఒక్కరిలో మోకాళ్ల నొప్పులు సర్వ సాధారణం అయ్యాయని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ రంగనాథ్ తన్నీరు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా పల్స్ హాస్పిటల్ రేపల్లె ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ రంగనాథ్ తన్నీరు ప్రజాశక్తితో మాట్లాడారు.

మోకాళ్ల నొప్పుల సమస్య 90 నుంచి 95 శాతం వరకు అధిక బరువు కీళ్లవాతం ఎముకల అరుగుదల (స్థూలకాయం) వల్ల వస్తున్నవే. ఈ క్రమంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందొచ్చు. బరువు తగ్గడం, శారీరక వ్యాయామం, వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వేసుకోవడం, ఫిజియో థెరపీ చేయించు కోవడం వంటివి పాటిస్తే మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందగలం. అలానే 90 నుంచి 95 శాతం సర్జరీ లేకుండా మందుల వాడకం ద్వారానే మోకాళ్ల సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. వ్యాధిని మందుల ద్వారా నయం చేయవచ్చు. ఎన్ని సూచనలు పాటించినా మోకాళ్ల నొప్పులు మాత్రం తగ్గకుంటే వయస్సుతో సంబంధం లేకుండా శస్త్రచికిత్స అవసరం అవుతుంది. ముఖ్యంగా ఎవరైతే అడ్వాన్స్‌డ్ ఆర్థరైటిస్ (స్టేజ్-4లో) ఉన్నవారికి శస్త్రచికిత్స అవసరం అవుతుంది. ఈ విధానంలో వివిధ రకాల మోకాళ్ల శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారు. వాటిలో 1. టోటల్ మోకాళ్ల మార్పిడి, 2. పాక్షిక మోకాలి శస్త్రచికిత్స, వంటివి మోకాళ్ల చికిత్సలో ఉన్నాయి.

పూర్తి మోకాళ్ల మార్పిడి సర్జరీ

ఇది మోకాళ్ల మార్పిడి సర్జరీలో సర్వసాధారణమైన శస్త్రచికిత్స. 60 ఏళ్ల పైబడిన వారికి, అడ్వాన్స్‌డ్ స్టేజీలో ఉన్నవారికి ఈ శస్త్రచికిత్స చేస్తారు. ఈ శస్త్రచికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎక్కడైతే ప్రత్యేకమైన జాయింట్ రీప్లేస్మెంట్ సెంటర్లలో శస్త్ర చికిత్స చేసినట్లయితే 99 శాతం ఈ ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తారు.

పాక్షిక మోకాలి మార్పిడి శస్త్రచికిత్స

ఎవరైతే స్టేజ్-4 ఆర్థరైటిస్‌కు గురయ్యారో అలాంటి వారికే పూర్తిగా మోకాలి మార్పిడి అవసరం ఉంటుంది. అలా కాకుండా ఒకవైపు పాక్షికంగా మోకాళ్ల అరిగిన వారికి మోకాళ్ల పూర్తి ఆపరేషన్ అవసరం లేదు. ఎక్కడైతే పాక్షికంగా అరుగుదలకు గురైన మోకాలి ప్రాంతం వరకే మార్పిడికి అవకాశం ఉంది. ఇటువంటి వాటినే పాక్షిక మోకాళ్ల సర్జరీ అంటారు. అడ్వాన్స్‌డ్ స్టేజీలో పాక్షిక మోకాలు మార్పిడి విధానం అత్యంత సాధారణ సర్జరీ. ఈ సర్జరీలో రోగికి సహజసిద్ధమైన శస్త్ర చికిత్స నిర్వహించి రోగి తన మోకాలిని ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఎలాగైతే ఉందో ఆ స్థితికి మరలా సహజ సిద్ధంగా సర్జరీ ద్వారా తీసుకువస్తారు. ఈ సర్జరీ పూర్తయిన తర్వాత రోగి అత్యంత వేగంగా తన దినచర్యను తాను చేసుకోగలరు. 45 ఏళ్లు దాటిన స్త్రీ, పురుషులు విటమిన్-డి, థైరాయిడ్ బీఎండీ పరీక్ష చేయించుకోవాలి. ధూమపానం, మద్యపానం మానేయాలి. పోషకాహారం తీసుకోవాలి. సూర్యరశ్మి తగిలేలా రోజూ కాసేపు ఎండలో కూర్చోవాలి. సైక్లింగ్, స్విమ్మింగ్ చేస్తే మంచిది. మహిళలు చిన్న చిన్న సమస్యలకే హిస్టరెక్టమీ ఆపరేషన్ల వల్ల భవిష్యత్లో ఎముకలు బలహీనమయ్యే అవకాశముంది. నడుం నొప్పి అనగానే ఆపరేషన్ చేయించుకోవాలి. వెన్నుపూస జారిపోయి స్పాండిలో లిస్తిసిస్' కాళ్లలో తిమ్మిర్లు వచ్చి నడవలేకపోవడం వంటి వారికే వాస్తవంగా ఆపరేషన్ అవసరమవుతుంది. ఒట్టి నడుంనొప్పి ఉన్న వారికి ఆపరేషన్ అవసరం లేదు. నడుం నొప్పి అనేది వ్యాధి కాదు. శరీరంలో చోటుచేసుకునే అనేక అనర్థాలకు అదొక లక్షణంగానే పరిగణించాలి. రేపల్లెలో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. మెరుగైన వైద్యం అందించడమే పల్స్ హాస్పటల్ లక్ష్యం.

పల్స్ హాస్పిటల్

శ్రీ సంజీవిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ ట్రామా కేర్ సెంటర్‌లో..

అత్యాధునికి వైద్య సదుపాయాలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

వైద్య సేవలకు పేరొందిన చెరుకుపల్లిలో శ్రీ సంజీవిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ ట్రామా సెంటర్‌లోని హరీష్ ట్రామా ఆర్థోకేర్ సెంటర్‌లో గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందజేస్తున్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కమ్మెల హరీష్. ఆయన ఎముకలు, కీళ్లు నరములు, వెన్నెముక శస్త్ర చికిత్సలో అత్యాధునిక వైద్యునిగా పేరుగాంచారు. చెరుకుపల్లి పరిసర ప్రాంతాలవారే కాక రేపల్లె, బాపట్ల, చీరాల, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి కూడా వైద్య సేవల కోసం రోగులు వస్తుంటారు. నేటి రోజులలో సర్వసాధారణమైన మోకాలు నొప్పులు, భుజం నొప్పులు, జాయింట్ రీప్లేస్మెంట్, గూడజారడం, చేయి సర్జరీలు, కీళ్లవాతం, పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్, మోకీలు కండరాల నొప్పులు, విరిగిన ఎముకలకు అత్యాధునిక వైద్య చికిత్స అందజేయుటంలాంటి సౌకర్యాలను సాధారణ ఫీజులతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందజేస్తున్నారు.

మోకాలు మార్పిడి చికిత్స చేస్తున్న డాక్టర్ కమ్మెల హరీష్

డాక్టర్ కమ్మెల హరీష్

మోకాలు మార్పిడి చికిత్స

నేటి ఆధునిక యుగంలో సర్వసాధారణమైన మోకాలు అరుగుదల వలన ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మోకాలు మార్పిడి చికిత్సలు సర్వసాధారణం కాగా, డాక్టర్ హరీష్ మోకాలు మార్పిడి చికిత్సలు తక్కువ ఖర్చుతో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా తుంటి మార్పిడి చికిత్సలు, వెన్ను పూస అరుగుదల, వెన్నుపూస సమస్యలు, కాళ్ళ చేతులకు ఏర్పడే వైఫల్యాలకు అత్యాధునిక చికిత్సలు ఆసుపత్రిలో అందజేస్తున్నారు.

ప్రమాదాలకు మెరుగైన వైద్య చికిత్సలు

ఇటీవల కాలంలో అధికంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల వలన గాయాలపాలవుతున్న వారికి సంజీవని ఆసుపత్రి వారి పట్ల వరప్రదా యనిగా మారింది. రోడ్డు ప్రమాద బాధితులు దూర ప్రాంతాలకు వెళ్లకుండానే ఇక్కడి ఆసుపత్రిలో మెరుగైన చికిత్స జరుగుతుంది. గతంలో ప్రమాదాలు జరిగితే దూర ప్రాంతాలైన తెనాలి, గుంటూరు, పొన్నూరు వెళ్లేవారు.. నేడు చుట్టుపక్కల అన్ని ప్రాంతాల నుంచి సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్నారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా కూడా చికిత్సలు అందించేందుకు డాక్టర్ హరీష్ కృషి చేస్తున్నారు. త్వరలోనే తమ ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ సదుపాయాన్ని తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు.

అందరికీ ఆరోగ్యం సాధ్యమే!

బాపట్ల విజయ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మీనా

ప్రజాశక్తి-బాపట్ల

'అందరికీ ఆరోగ్యం సాధ్యమే' అనే ఆశయంతో ప్రసూతి, సాధారణ వైద్యానికి ప్రాధా న్యతనిస్తూ బాపట్లలో విజయ హాస్పిటల్ ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని విజయ ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ సిహెచ్ మీనా తెలిపారు. అనేక ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చేవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తెలుసుకోకపోతే అనారోగ్యం పాలై అన్ని రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె తెలిపారు. వైద్య విద్యలో ఉన్నత విద్యను అభ్యసించి డెహ్రాడూన్ వంటి నగరాల్లో వైద్యులుగా పనిచేసిన వైద్యులు డాక్టర్ హనీమేరీ ప్రశాంతి తానికొండ, డాక్టర్ వినోద్ కుమార్ పాలపర్తి, ఇక్కడి విజయ హాస్పిటల్‌లో వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. మారుతున్న కాలమాన పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా కోవిడ్ అనంతరం కోవిడ్ సోకిన వారిలో ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతూనే ఉందన్నారు. దాని పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకొని మెరుగైన వైద్యం చేయించుకోవాలని ఆమె సూచించారు. విజయ ఆసుపత్రిలో క్యాన్సర్ దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న రోగులకు ఉపశమన సంరక్షణతో చికిత్స కౌన్సిలింగ్ కాథెటరైజేషన్ పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ పుండ్లు, బెడ్ అల్సర్లకు డ్రెస్సింగ్ మొదలైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రొమ్ము గడ్డలు, కాన్పులు, సిజేరియన్లు ట్యూబెక్టమి, హిస్టరెక్టమి ఆపరేషన్లు, అండాశయంలో గడ్డలు, సంతాన లేమి సమస్యలు, రుతుక్రమంలో సమస్యలు, మధుమేహం అన్ని రకాల విష జ్వరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులు అధిక రక్తపోటు, థైరాయిడ్ టిబి, నిమోనియా వంటి వ్యాధులకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల ఆరోగ్య సమస్యలకు, పిల్లల ఎదుగుదల సమస్యలకు, పిల్లల్లో వచ్చే మూర్ఛవ్యాధి, సాధారణ ఆరోగ్య సమస్యలకు తగు పరీక్షలు చేసి వైద్యం అందిస్తున్నామన్నారు. ఏది ఏమైనా ఆహార నియమాలను పాటిస్తూ అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే తమ లక్ష్యమని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ మీనా వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

విజయ హాస్పిటల్ (ఇన్‌సెట్‌లో) డాక్టర్ మీనా

సేవే లక్ష్యంగా జీవీఆర్ వైద్య సేవలు

డాక్టర్ ప్రదీప్ రతన్

డాక్టర్ ప్రదీప్ రతన్ పల్లె, హాస్పిటల్ ఎండి పల్లె సాధన గ్రేస్ (పక్కన) జివిఆర్ హాస్పిటల్ అల్ట్రా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

ప్రజాశక్తి-చీరాల

చీరాలలోని చర్చి కాంపౌండ్ వద్ద ఉన్న జీవీఆర్ అల్ట్రా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో అత్యధిక వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యశాల డాక్టర్ ప్రదీప్ రతన్ పల్లె, మేనేజింగ్ డైరెక్టర్ సాధన గ్రేస్ చెప్పారు. సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ వైద్యశాలలోని అన్ని రకాల ఎమర్జెన్సీ కేసులకు వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. తమ వైద్యశాలలో జనరల్ ఎమర్జెన్సీతో పాటు వెంటిలేటర్ సౌకర్యం సదుపాయంచ ల్యాబ్ అంబులెన్స్ సౌకర్యాలు అందు బాటులో ఉన్నాయన్నారు. గుండెకు సంబంధించిన వ్యాధులకు, ఊపిరితిత్తులు, షుగరు, బిపి, విష జ్వరాలు, ఆయాసం, నెమ్ము, పక్షవాతం, నరాల బలహీనత, ఫిట్స్, కిడ్నీకి సంబంధించిన వ్యాధులు, మూత్ర సంబంధిత వ్యాధులకు అన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అలాగే పురుగుమందు తాగిన వారికి చికిత్స పాము ,తేలుకాటు తదితర వాటికి ఎమర్జెన్సీ చికిత్సలు తమ వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని వారు చెప్పారు. గుండెనొప్పి గుండె దడ, ఆయాసం, కాళ్ళ వాపులు లాంటి గుండె సంబంధిత వ్యాధులకు చికిత్స అందించబడుతుందని చెప్పారు. అలాగే గ్యాస్కి లివర్ సంబంధించిన వ్యాధులకు కూడా తమ వద్ద వైద్య చికిత్స అందిస్తున్నామని అన్నారు. 24 గంటల కడుపునొప్పి, హెర్నియా, లింఫోమా సర్జరీలు, ఫిస్టులా, గర్భాశయ గడ్డలు తొలగించడం లాంటి అన్ని రకాల వ్యాధులకు జనరల్ మరియు లేజర్ సర్జరీలు తమ వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సంబంధించి హైరిస్క్ ప్రెగ్నెన్సీ, రక్తహీనత, ఉమ్మనీరు తగ్గిపోవడం, బిడ్డ బరువు ఎక్కువ ఉండటం, ఎక్కువసార్లు గర్భస్రావం జరగడం, సంతానం లేమి, డెలివరీ, సిజేరియన్, హిస్టారెక్టమి తదితర అంశాలకు సంబంధించి చికిత్స అందించడం జరుగుతుందని చెప్పారు. మరిన్ని వైద్య సేవలు ఇతర వివరాల కొరకు 7767956789, 7993041789 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

శక్తినిచ్చే ఆహారంతోనే ఆరోగ్యం

ప్రజా వైద్యులు
డాక్టర్ శ్రీనివాస్

ప్రజాశక్తి-బాపట్ల

నేటి ఆధునిక వైద్య ఆరోగ్య విజ్ఞానకాలంలో నూటికి నలుగురు మాత్రమే సంపూర్ణ ఆరోగ్యవంతులని నివేదికలు సూచిస్తున్నాయని ఆరోగ్య భారతి జిల్లా శాఖ ప్రతినిధి ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు. ఉక్కు కండరాలు, ఇనుప నాడులు గల యుతవ దేశానికి అత్యావశ్యకమని వందేళ్ల క్రితమే స్వామి వివేకానంద హెచ్చరించారు. చంద్ర మండలంపై కాలుపెట్టిన నేటి నాగరిక మానవుడు ప్రకృతిలోని పశు పక్ష్యాదులకన్నా దుర్భర అనారోగ్యాలతో విలవిలలాడుతున్నాడు. ఇందుకు ప్రకృతికి దూరమైన ఆహార విహారాల జీవనశైలే కారణం. ఈ తరుణంలో పౌష్టికాహారం, పారిశుధ్యం, పర్యావరణం, సకాల వైద్య పరీక్షలు, ముందుచూపుతోనే అందరికీ ఆరోగ్యం సుసాధ్యమవుతుంది.

పౌష్టికాహారానికి గండికొడుతున్న నాగరికత

ఆహారంలో అత్యధికంగా క్రిమిసంహారక మందుల ప్రభావం పొడచూపుతోంది. తద్వారా వ్యాధినిరోధక శక్తి తగ్గి తరచూ ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. పెరటిలో, మైదాన ప్రాంతాల లో నేతిబీర, దొండ, పిచ్చిక పొట్ల, బొప్పాయి, నల్లేరు, దవనం, చిరికూర, తీగబచ్చలి, అటిక మామిడి, పుదీన, పెదపాయలాకు పెంపకం పట్ల ప్రజల్లో ఆసక్తి సన్నగిల్లింది. ఆయా కూరగాయలను వినియోగించి నంత కాలం ప్రజలు శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉన్నారు. 'కుడుములు తిన్న ఇల్లు కూడి వస్తుంది' అని సామెత. ఇడ్లీ బదులు ఆవిరి కుడుములు, దోసెల బదులు చిరుధాన్యపు పుల్కాలు, ముడిబియ్యం, ముడి బెల్లం, మజ్జిగ తేట, బియ్యం కడుగు నీరు, చిట్టుడుకు నీళ్లు, మొలక గింజలు, మొలక గింజల గుగ్గిళ్లు, చద్దన్నం తదితర చౌకగా లభించే పౌష్టికాహారాన్ని విస్మరిస్తున్నాం. నిశ్శబ్ద హంతకి వంటి అల్యూమినియం (తెల్ల) బాండీలకు బదులు ఇనుప బాండీలు వాడాలి. వాడిన వంట నూనె వాడకూడదు. రంగులతో నింపిన ఆహార పదార్థాలను తినకూడదు.

'యజ్ఞ'లో గుండె జబ్బులకు సత్వర చికిత్స



డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్ బెల్లంకొండ

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లలో అధునాతన వైద్య పరికరాలతో గుండె జబ్బులకు సత్వర చికిత్స అందించేందుకు బాపట్లలో యజ్ఞ హాస్పిటల్ స్థాపించి డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్ బెల్లంకొండ గుండె జబ్బులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్స్డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. గుండె సమస్య తలెత్తితే గుంటూరు పరిగెత్తకుండా బాపట్ల లోనే గుండె జబ్బులకు అత్యాధునిక వైద్య సేవలను ప్రారంభిం చినట్లు తెలిపారు. బాపట్లలో గుండె వైద్యం లేని లోటును యజ్ఞ ఆసుపత్రి ద్వారా పూడ్చగలిగాం. గుండె సమస్యకు ప్రాథమిక చికిత్స నిర్వహించి తొలుత ప్రాణాలు నిలబెట్టగలిగే వైద్యాన్ని ఇక్కడ అందిస్తున్నట్లు తెలిపారు శ్రీకాంత్ బెల్లంకొండ. దీంతోపాటు ప్రసూతి వైద్యానికి సంబంధించి స్కానింగ్ వంటి పరీక్షలు అధిక శాతం పురుషులే నిర్వహిస్తారు. దీంతో గర్భిణులు కొంతమేర అసహనానికి గురవుతుం టారు. ఆ సమస్య లేకుండా యజ్ఞ ఆస్పత్రిలో స్కానింగ్ పరీక్షలు మహిళా వైద్యులు డాక్టర్ మాధవీలత స్కానింగ్ వంటి పరీక్షలు నిర్వహించి గర్భిణులకు వైద్య సలహాలు అందిస్తున్నారు. ప్రమాదాల బారినపడి ఎముకలు విరిగితే ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ పవన్ తిరువీధుల ఇక్కడ ఆసుపత్రిలో విశేష సేవలు అందిస్తున్నారు. ఎముకల సాంద్రత పరీక్షలు సైతం ఈయన ప్రత్యేకంగా నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా అన్ని రకాల రక్త పరీక్షలు అత్యాధునిక పరికరాలతో చేసి అప్పటికప్పుడే పరీక్షల ఫలితాలను పేషెంట్కు తెలియజేసి సంబంధిత వైద్యాన్ని, వైద్య సలహాలను అందిస్తున్నామ న్నారు. గుండె పరీక్షలకు మాస్టర్ హెల్త్ ప్యాకేజీ యజ్ఞ ఆస్పత్రిలో అందుబాటులో ఉందన్నారు. అదీగాక జనరల్ మెడిసిన్ కార్డియాలజీ, రేడియాలజీ, మెదడు నరాల వైద్యులు ఆసుపత్రికి వచ్చి అవసరమైన వైద్య సేవలు అందిస్తారని అన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. బిపి, షుగర్ ఉన్న వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి భవిష్యత్తులో మధుమేహం, రక్తపోటు వంటివాటితో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య సేవలు అందించి అవసరమైన మందులు అందజేస్తామని తెలిపారు. ప్రజారోగ్యమే పరమావధిగా తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

డాక్టర్ యామిని ప్రియాంక వేములు

శ్వాసకోశ వైద్యానికి కేరాఫ్..

సురక్ష హాస్పిటల్

యామిని ప్రియాంక వేముల
ఊపిరితిత్తులు, శ్వాస కోశ వ్యాధి నిపుణులు

ప్రజాశక్తి-రేపల్లె

ప్రస్తుతం వాతావరణ మార్పులతో ఎక్కువమంది ఆస్తమా, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని ఊపిరితిత్తుల వైద్య నిపుణుడు డాక్టర్ యామిని ప్రియాంక వేముల తెలిపారు. 'ప్రజాశక్తి' ముఖాముఖిలో ఆమె పలు విషయాలను వెల్లడించారు.

వారికి ప్రత్యేక చికిత్సలు!

ఆస్తమా, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా చికిత్సలు అందిస్తున్నాం. ఇన్హేలర్ పరికరాన్ని ఉచితంగా ఇస్తున్నాం. క్షయ నిర్ధారణ పరీక్షలు సైతం చేస్తున్నాం. వ్యాధి ఏ భాగానికి సోకిందో తెలుసుకుని ఆ మేరకు వైద్యం చేస్తున్నాం. ఊపిరితిత్తుల్లో కఫం పేరుకుపోవడం, చీముపట్టడం, నీరు చేరడం.. తదితర కేసులు ఎక్కువగా బయటపడుతున్నాయి. స్టెరోమెట్రి యంత్రం ద్వారా నిర్ధారించుకుని, ముందుకెళ్తున్నాం.

ప్రస్తుతం అన్ని దేశాల్లో లంగ్ క్యాన్సర్ బాధితులు పెరుగుతున్నారు. ఊపిరితిత్తుల్లో అనియంత్రణ కణాల పెరుగుదల వల్ల వస్తోంది. పొగతాగిన వారిలో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆ అలవాటు లేకున్నా.. పక్కన నిల్చున్న వారికి కూడా సోకే ప్రమాదం ఉంది. ధూమపానానికి దూరంగా ఉండటం, సమస్యను గుర్తించడానికి ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం. విపరీతమైన దగ్గు, నోటి నుంచి రక్తం రావడం, బరువు తగ్గడం, అలసట, నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, స్వరంలో మార్పు తదితర లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే మందుల ద్వారా జీవన ప్రమాణాన్ని పెంచుకోవచ్చు.సురక్ష హాస్పటల్లో దీనిని గుర్తించే వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. సద్వినియోగం చేసుకోవాలి.

పూర్తిస్థాయి అధునాతన పరికరములతో సేవలందిస్తున్న
అమర్ ల్యాబ్స్ వారి
DOCTORS' DAY
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
25 Excellence in Lab Services
బాపట్ల పట్టణ, మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,
అధికారులకు మరియు వైద్యులకు,
మిత్రులు మరియు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
24/7 గంటలు సర్వీస్
Amar Labs
complete diagnostic solution
AMAR LABS ESTD 1999
CHIRALA | BAPATLA
92969 59595 92969 59594

డా॥ దీవి నాగశేషు, R.M.P.,
డా॥ దీవి కృష్ణప్రసాద్, B.A,M.S
సెల్ : 9492118996
8919838002
లక్ష్మీ వేంకటేశ్వర వైద్యశాల - భట్టిప్రోలు
ఇ.సి.జి, నెబిలైజర్,ఆక్సిజన్ మున్నగు అత్యాధునిక వైద్య పరికరాలు మరియు పాముకాటు, తేలుకాటు, పురుగు మందులు, బి.పి., షుగర్ పక్షవాతము, సొరియాసిస్, ఎలర్జీ, దీర్ఘవ్యాధులకు చికిత్స చేయబడును
సంతానము లేనివారికి ప్రత్యేక చికిత్స చేయబడును.
ఎమర్జెన్సీ కేసులు అన్నివేళలా చూడబడును

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
శ్రీ సాయి కంటి ఆసుపత్రి
మేకా వారి వీధి, 11వ వార్డు, సుమిత్ర నర్సింగ్ హెూమ్ ప్రక్కన,
రేపల్లె, బాపట్ల జిల్లా
కంటి సమస్యలకు అత్యుత్తమ చికిత్సను పొందండి
అన్నీ ఒకే చోట
30,000లకు పైగా కంటి శస్త్ర చికిత్సలు చేసిన అనుభవం

డా॥ బషీర్ అహ్మద్ మయూర్
ఎం.డి.డి.ఓ, కంటి వైద్యనిపుణులు
డా॥ కె.ప్రభుదాస్, M.B.B.S,M.S
Regd : No.39271, Eye Specialist, Phaco & Lasik Surgen
అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇన్సూరెన్సులపై కంటి శస్త్ర చికిత్సలు చేయబడును

కంటి వ్యాధులకు అత్యాధునిక వైద్య సేవలు

ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ కె వెంకటేశ్వర్లు

ఫోకస్ ఐకేర్ హాస్పిటల్

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణంలోని ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ వైద్యశాలలో ఆధునిక పరికరాలతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. నూతనంగా ప్రారంభించబడిన ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్స్‌లో ప్రపంచస్థాయి పరిమాణాలతో అత్యధిక పరికరాలతో కంటి పరీక్షలు మరియు శస్త్రచికిత్సలు అందిస్తున్నామని సీనియర్ డాక్టర్లు, డాక్టర్ యూ.పీ దాస్, డాక్టర్ ఎస్.దిలీప్ తెలి పారు. నేత్ర వైద్య సంరక్షణ యొక్క ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ విభాగంలో ఉత్తమ నేత్ర వైద్యులు బలమైన మరియు అధునాతన శస్త్రచి కిత్స మరియు పునర్నిర్మాణ పద్ధతులను అందిస్తున్నామన్నారు.

నిపుణులైన కంటి నిపుణులు వారి మిశ్రమ నైపుణ్యాన్ని సమగ్రపరచడం మరియు పరపతిని ఉపయోగించడం ద్వారా అన్ని రకాల కంటి సమస్యలకు రోగి-కేంద్రీకత నిర్వహణను అందించడానికి మల్టీడిసిప్లినరీ బందంతో కలిసి పని చేస్తారు. అత్యాధునిక సాంకేతికత, ఆధునిక పరికరాలు, సాంకేతికతలు మరియు అధునాతన విధానాల ద్వారా అత్యంత సమర్థవంతమైన కంటి సర్జన్ల బందం తీర ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. ఫోకస్ హాస్పిటల్‌లోని సీనియర్ కన్సల్టెంట్ మరియు అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులు చిన్నవయస్సులోనే అన్ని రకాల కంటి వ్యాధులను విజయవంతంగా నిర్ధారిస్తారు. ముందుగా గుర్తించినట్లయితే, కంటి వ్యాధులను సమర్థవంతంగా చికిత్స చేయవచ్చునని కంటి వైద్య నిపుణులు డాక్టర్ కె వెంకటేశ్వర్లు తెలిపారు.

అతి తక్కువ ఖర్చుతో శుక్లము ఆపరేషన్ చేసి కంటిలో అద్దము అమరుస్తామని తెలిపారు. పిల్లలు, పెద్దలలో కంటి చూపు తగ్గిన వారికి కంప్యూటర్ ద్వారా పరీక్షించి అవసరమైనవారికి కళ్ళజోడు ఇస్తామన్నారు. పిల్లలకు పుట్టుకతో వచ్చిన కంటి సమస్యలకు వైద్యం చేసి కళ్ళజోడు అవసరం లేకుండా కాంటాక్ట్ లెన్సు అమరుస్తామన్నారు. కంటిపై వచ్చే పొర ఆపరేషన్ నిర్వహించి మరల రాకుండా గ్రాఫ్ చేస్తామని, కంటి రెప్పలో వాపు, గడ్డలకు సరైన చికిత్స చేస్తామన్నారు. మెల్ల కన్ను ఆపరేషన్, నీటి కాసులకు పరీక్షలు చికిత్స అందిస్తామని తెలిపారు. షుగర్ రోగులకు రెటీనా(కంటి నరం) పరీక్షలు, చికిత్స చేస్తామన్నారు. శుక్లము ఆపరేషన్ చేశాక వచ్చే కంటి లోపలి పొరను లేజర్ చికిత్సతో తొలగిస్తామని తెలిపారు. త్వరలో ఆరోగ్యశ్రీ అందుబాటులో ఉంటుందని కంటి సంబంధిత వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చీరాలలో సమగ్ర క్లినికల్ ఎక్సలెన్స్..

అపోలో స్పెక్ట్రా హాస్పిటల్

- అత్యాధునిక పరికరాలతో ఆధునిక వైద్యం
- ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య సేవలు
- అందరికీ అందుబాటులో కార్పొరేట్ వైద్యం
- వైద్యరంగంలో చెరగని ముద్ర వేసుకున్న దంపతులు డాక్టర్ రవికిరణ్, డాక్టర్ నిరూపమ

ప్రజాశక్తి-చీరాల

చీరాలలోని వుడ్‌నగర్ మధ్యలో ఉన్న అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ అధునాతన ఆరోగ్య సంరక్షణకు ఒక మార్గదర్శిగా నిలుస్తోంది. నిన్న మొన్నటి వరకు మాణిక్యమ్మ హాస్పిటల్ (రవి నర్సింగ్ హోమ్)గా సేవలందించిన ఈ వైద్యశాల ఇప్పుడు అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌గా రూపాంతరం చెంది ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తోంది. అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లో భాగంగా, అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన నిపుణులు మరియు రోగి-కేంద్రీకృత సేవల కలయిక ద్వారా వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందించడా నికి అపోలో స్పెక్ట్రా చీరాలకు అంకితం చేయబడింది.

క్లినికల్ విభాగాలు:- అపోలో స్పెక్ట్రా చీరాల ఒకే పైకప్పు క్రింద విస్తృత శ్రేణి సూపర్-స్పెషాలిటీ మరియు మల్టీ-స్పెషాలిటీ సేవలను ప్రతి రోగికి సమగ్ర సంరక్షణను నిర్ధారిస్తుందని ప్రధాన వైద్యులు డాక్టర్ డి.రవి కిరణ్, డాక్టర్ నిరుపమ దంపతులు తెలిపారు. మా విభాగాలు నిపుణులైన కన్సల్టెంట్లతో సిబ్బందిని కలిగి ఉంటాయి. మరియు శ్రేష్ఠత మరియు కరుణకు కట్టుబడి ఉన్న నైపుణ్యం కలిగిన వైద్య బృందాల మద్దతును కలిగి ఉంటాయని చెప్పారు.

న్యూరాలజీ మరియు న్యూరోసర్జరీ

మా అనుభవజ్ఞులైన డాక్టర్ నేతృత్వంలో ఈ విభాగం స్ట్రోక్, మూర్ఛ, మెదడు కణితులు, వెన్నెముక సమస్యలు మరియు న్యూరోట్రామా వంటి నాడీ సంబంధిత రుగ్మతలకు అధునాతన సంరక్షణను అందిస్తుంది. కనిష్ఠంగా ఇన్వాసివ్ మెదడు మరియు వెన్నెముక శస్త్రచికిత్సలు ఒక ప్రధాన బలం.


డాక్టర్ రవి కిరణ్

డాక్టర్ నిరుపమ

జనరల్ మెడిసిన్

జనరల్ మెడిసిన్ విభాగం డయాబెటిస్, హైపర్‌టెన్షన్, థైరాయిడ్ రుగ్మతలు మరియు అంటు వ్యాధులు వంటి విస్తత శ్రేణి వైద్య పరిస్థితులను నిర్వహిస్తుంది. మొత్తం ఆరోగ్య మూల్యాంకనాలను కోరుకునే రోగులకు ఇది తరచుగా మొదటి సంప్రదింపు స్థానం.

జనరల్ అండ్ లాపరోస్కోపిక్ సర్జరీ

అధునాతన ఆపరేషన్ థియేటర్‌లతో కూడిన మా సర్జికల్ బృందం, హెర్నియా రిపేర్, పిత్తాశయం తొలగింపు, అపెం డెక్టమీ మరియు మరిన్నింటితో సహా ఓపెన్ మరియు కీహోల్ (లాపరోస్కోపిక్) శస్త్రచికిత్సలలోప్రత్యేకత కలిగి ఉంది.

ఆర్థోపెడిక్స్ అండ్ జాయింట్ రీప్లేస్‌మెంట్

మా ఆర్థోపెడిక్ నిపుణులు పగుళ్ళు, క్రీడా గాయాలు, ఆర్థరై టిస్ మరియు కీళ్ల వ్యాధులకు సంరక్షణ అందిస్తారు. ఆధునిక పద్ధతులను ఉపయోగించి కీళ్ల మార్పిడి, ఆర్థ్రోస్కో పిక్ శస్త్రచికిత్సలు చేయడానికి ఈ యూనిట్ అమర్చబడి ఉంది.

ఇఎన్‌టి (చెవి, ముక్కు, గొంతు)

శస్త్రచికిత్స మరియు వైద్య చికిత్సలు రెండింటినీ అందించే మా ఇఎన్‌టి బృందం చెవి ఇన్ఫెక్షన్లు, సైనసిటిస్, వినికిడి లోపం, టాన్సిలిటిస్ మరియు మైక్రోలారింజియల్ శస్త్రచికి త్సలను ఖచ్చితత్వంతో నిర్వహిస్తుంది.

అపోలో స్పెక్ట్రా హాస్పిటల్

అపోలో స్పెక్ట్రాను ఎందుకు ఎంచుకోవాలి?

-ప్రపంచ స్థాయి అపోలో నైపుణ్యం

-పూర్తి సమయం మరియు సందర్శించే సూపర్-స్పెషలిస్టులు

-అధునాతన శస్త్రచికిత్స మరియు ఐసీయూ, మౌలిక సదుపాయాలు

-రోగి-ముందుగా వ్యవహరించే విధానం

-24/7 అత్యవసర మరియు అంబులెన్స్ సేవలు.

-అపోలో స్పెక్ట్రా హాస్పిటల్, చీరాల తన బహుళ-విభాగ క్లినికల్ ఎక్సలెన్స్‌తో, కరుణతో సాంకేతికతను మిళితం చేయ డంతో ఈ ప్రాంతంలో ఆరోగ్య సంరక్షణను పునర్నిర్వచించడం కొనసాగిస్తోంది. ఇది సాధారణ సంప్రదింపులైనా లేదా సంక్లిష్ట శస్త్రచికిత్స అయినా సురక్షితమైన చేతుల్లో ఉన్నారు.

అత్యాధునిక వైద్యానికి కేరాఫ్.. 'ఐకాన్'

- కీళ్ళ మార్పిడితో కొత్త జీవితం, మోకాళ్ల మార్పిడిలో అపోహలొద్దు
- ప్రముఖ ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ ఎస్ కొండలరావు
- సేవా కార్యక్రమాలోనూ భాగస్వామ్యం

ప్రజాశక్తి-చీరాల

ప్రస్తుత పోటీ ప్రపంచంలో వైద్యరంగంలో తనకంటూ చెరగని ముద్ర వేసుకొని కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలు గుంటూరు, విజయవాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా చీరాలలోనే అత్యవసర కేసులను సైతం ఎంతో ప్రావీణ్యంతో విజయవంతమైన ఆపరేషన్లను చేస్తూ జిల్లాలో విశిష్ట వైద్య సేవలను అందిస్తూ అందరి మన్నలను పొందుతున్న వైద్యులు ఐకాన్ హాస్పిటల్ ఎండి ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ శంకర్ శెట్టి కొండలరావు.

మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చీరాల ప్రాంతంలో మొట్టమొదటిసారిగా అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందిస్తున్న హాస్పిటల్ ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. అత్యాధునిక పరికరాలతో వైద్యంను అందరికీ అందుబాటులోకి వచ్చింది. స్థానిక మసీదు సెంటర్‌లో ప్రారంభించబడి సేవలందిస్తున్న ఐకాన్ ప్రధానంగా మోకాళ్ల మార్పిడి, తుంటి మార్పిడి, కుట్లు లేకుండా వెన్నుపూస ఆపరేషన్లలో పేరు గడిచింది.

ఎమర్జెన్సీ కేసుల్లో విశిష్ట వైద్య సేవలు అందిస్తున్న ఐకాన్

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని ఎమర్జెన్సీ వైద్య సేవలు అందిస్తూ వైద్య రంగంలోని ఐకాన్‌గా నిలుస్తుంది చీరాల ఐకాన్ హాస్పిటల్. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శంకర శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో అనేకమంది వైద్యుల

ఐకాన్ హాస్పిటల్

సహకారంతో చీరాలలోని అన్ని ఎమర్జెన్సీ వైద్య చికిత్సలు అందించబడుతున్నాయి. తమ వైద్యశాలలో ఎమర్జెన్సీ వైద్య చికిత్స లేనటువంటి యాక్సిడెంట్లు ధనస్తీసియా గుండెకు సంబంధించిన చికిత్స డెర్మటాలజీ కాస్మోటాలజీ లాంటి వైద్య సేవలో అందిం చబడుతున్నాయని డాక్టర్ శంకర శెట్టి కొండలరావు తెలిపారు. విడితోపాటు న్యూరా లజీ, ప్లాస్టిక్ సర్జరీ, ఎముకలు కీళ్లు ,ట్రామా , మానసిక వైద్యులు, స్పైన్ సర్జరీ, కీహెూల్ సర్జరీలు తుంటి మార్పిడి ఆపరేషన్లు, ప్రజలకు అందుబాటులో తెచ్చామన్నారు.

సేవా కార్యక్రమాల్లో ఆనందం : డాక్టర్ కొండలరావు

అనారోగ్యంతో వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వారి సమ స్యను పరిష్కరించడంలో ఎంతో ఆనందం ఉంటుం దని ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ కొండల రావు అంటున్నారు. ఓవైపు వైద్య సేవలో అందిస్తూనే మరోవైపు చీరాల మండలం ఈపురుపాలెం బాలికల హైస్కూల్‌ను దత్తతకు తీసుకొని అనేక సేవా కార్యక్రమాలను విద్యార్థులకు అందిస్తూ వారికి అవసరమైన పలు పరికరాలను అందజేశారు. అంతేకాకుండా వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన మనోవికాస కేంద్రంలోని విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారు. అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ నా మొదటి ప్రాధాన్యత తన వద్దకు వచ్చే పేషంట్లకే ఇస్తానని దూర ప్రాంతాల నుండి వచ్చే వారి సమయాన్ని వధా చేయనని చిరునవ్వుతో చెబుతున్నారు.

విజయవంతమైన అరుదైన ఆపరేషన్లు

- కారు ప్రమాదానికై గురై వెన్నుపూస రెండుగా విరిగిన స్పర్శ జ్ఞానం పోయిన ఓ యువకునికి వెంటనే అత్యాధునిక శాస్త్ర చికిత్స చేసి యువకునికి పునర్జీవం పోవడంతో ఇం టికి నడిచి వెళ్లారు.
- 92 ఏళ్ల వృద్ధురలికి విజయవంతంగా తొంటి మార్పిడి చేయడం
- ప్రమాదవశాత్తు జడ చెరుకు మిషన్లో పడటంతో జుట్టు మొత్తం చర్మంతో సహా ఊడిపోవడంతో ప్లాస్టిక్ సర్జరీ చేసి మహిళను ఆరోగ్యవంతంగా చేయడం.
- మోకాళ్ల మార్పిడి అనేక మందికి చేసి 24 గంటల్లో నడిపించడం, ఆపై డిశ్చార్జి చేయడం
- ఎలాంటి కోత, కుట్లు లేకుండా అత్యాధునిక ల్యాప్రోస్కోపి పరికరంతో ఆపరేషన్లు
- పక్షవాతం వచ్చిన వారికి మూడు గంటల వ్యవధిలో ఇవ్వవలసిన టెనిక్స్ ఇంజక్షన్ నిత్యం ఐకాన్ హాస్పిటల్లో అందుబాటులో ఉండటం.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

డాక్టర్ శ్రావణ్య చొప్పర

ప్రజాశక్తి-రేపల్లె

వానాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం అధికంగా ఉన్నందున వైద్యశాఖ అప్రమత్తంగా ఉందని డాక్టర్ శ్రావణి చొప్పర అన్నారు. 'ప్రజలంతా వచ్చే మూడు నెలలు కూడా వ్యక్తిగతంగా శుభ్రత పాటించాలి. దోమలతో డెంగీ, మలేరియా, చికున్ గన్యా, ఫైలేరియా, జికా వైరస్, మెదడువాపు తదిదర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. దోమల నివారణ, నిల్వనీటిలో సంతానోత్పత్తి నిరవాణకు మందులు పిచికారీ చేయిస్తాం. స్థానిక సంస్థల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహిస్తున్నాం. ఎవరికివారు తమ ఇంటి ఆవరణ, పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. కొబ్బరి చిప్పలు, ఇనుప డబ్బాలు, పగిలిన పూలకుండీలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తీర ప్రాంతంలో డెంగ్యూ మలేరియా కేసులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. ఈ నేపథ్యంలో ఆశా కార్యకర్తలతో ఇంటింటా జ్వరం సర్వే చేపట్టాం. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు గమనించినా వెంటనే వైద్యం అందిస్తున్నాం. అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి వైద్యచికిత్సలు అందిస్తాం. మలేరియా, డెంగీ తదితర వ్యాధుల నిర్ధరణకు సంబంధించిన కిట్లు అందుబాటులో ఉంచాం. దోమల నివారణకు పిఛికారి ద్రావణాలు అందుబాటులో ఉన్నాయి.' అని ఆమె తెలిపారు.

క్యాంపులు ప్రారంభిస్తాం..

ప్రభుత్వ ఆసుపత్రులలో 'యాంటీ స్నేక్ వీనం' ఔషధం అందుబాటులో ఉంది. పొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. పాము కరిస్తే భయాందోళనకు గురికాకుండా ఆస్పత్రికి రావాలి. తేలు, కుక్క కాటుకు అన్నిచోట్ల మందులు ఉన్నాయి.

జాగ్రత్తలు తీసుకవాలి

ఆకుకూరలు శుభ్రంగా ఉండేవి కొనాలి. నీళ్లతో బాగా కడగాలి. చేతుల శుభ్రత అతి ముఖ్యం. ఇంటి పరిసరాలలో దోమలు ఉత్పత్తి కాకుండా నిల్వనీరు ఉండనీయొద్దు. ఉదయం, సాయంత్రం దోమల ఉద్ధతి అధికంగా ఉంటుంది. అవి ఇంట్లోకి చొరబడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలి.

హెల్త్ క్లినిక్‌లలో మందులు, రక్త పరీక్షలు ఉచితం

డాక్టర్ జె నిర్మల్ కుమార్

డాక్టర్ నిర్మల్ కుమార్

ప్రజాశక్తి-సంతమాగులూరు

ప్రతి సచివాలయంలోని హెల్త్ క్లినిక్‌లలో అన్ని రకాల మందులు మరియు ముఖ్యమైన రక్త పరీక్షలు, వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని, ప్రజలు ప్రభుత్వం కల్పించే అన్ని రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి నిర్మల్ కుమార్ తెలిపారు. కొత్త హాస్పిటల్ నిర్మాణం పూర్తి కావొచ్చిందని త్వరలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా ప్రారంభోత్సవం జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నలుగురు డాక్టర్స్ ఉన్నారని ప్రతిరోజు సగటున 60 మందికి పైబడి రోగులు హాస్పిటల్‌లో సేవలు వినియోగించుకుంటున్నారన్నారు. కుక్క కాటుకు, పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్ల నుంచి దాదాపు అన్ని రకాల జబ్బులకు ఉపయోగపడే 100 రకాల మందులను రోగులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా ఆయా సందర్భాలను బట్టి ప్రజలను చైతన్య పరిచేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. 60 రకాలకు పైబడి వైద్య పరీక్షలను ఉచితంగా అందించేలా ల్యాబ్ కూడా ఉందని ఎక్కువ మంది ప్రజలకు అవగాహన లేకపోవడం వలన ప్రైవేటు క్లినిక్‌ల మీద ఆధారపడుతున్నారని నిర్మల్ కుమార్ తెలిపారు. గ్రామాలలోని ఆర్ఎంపిలు హై మోతాదులు కూడిన మందులు వాడుతున్నారని తద్వారా రోగులలో వ్యాధి నిరోధక శక్తి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. మండలంలో 19 సచివాలయాలలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఉన్నాయని, అక్కడ పూర్తి శిక్షణ పొందిన సిబ్బంది ఉంటారని వారి సేవలను ఆయా గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రతి గ్రామ విలేజి క్లినిక్‌లలో 4 మరియు 5 రకాల రక్త పరీక్షలు, 60 రకాల మందులు ఉన్నాయని ఇవి కాకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి 104 వాహనం ద్వారా ఆయా గ్రామాలలో డాక్టర్స్ అందుబాటులో ఉంటారన్నారు. జబ్బు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే జబ్బులు రాకుండా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా జబ్బులను నివారించవచ్చన్నారు. రోగులు ఆర్ఎంపీల వైద్యుల దగ్గరికి, మెడికల్ షాపుల దగ్గరకు వెళ్లాల్సిన పరిస్థితి లేదని, హాస్పిటల్‌ను ఉపయోగించుకోవడం ద్వారా అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ప్రతి ఇంట్లో గ్యాస్, షుగర్, బిపి, మోకాళ్ళ నొప్పులు సంబంధించిన మందులు వాడుతున్నారని, వైద్యుల పర్యవేక్షణలో వాడటం మంచిదని, లేదంటే సైడ్ ఎఫెక్ట్ ప్రమాదం ఉందని నిర్మల్ కుమార్ తెలిపారు.

ఆత్యాధునిక టెక్నాలజీతో..

'పూర్వి' అడ్వాన్స్‌డ్ స్కాన్ సెంటర్

ప్రజాశక్తి - చీరాల

స్కాన్ సెంటర్ అంటే చీరాల పరిసర ప్రాంత ప్రజలకు గుర్తుకు వచ్చేది పూర్వి స్కాన్ సెంటర్. చీరాల పట్టణంలో సురేష్ మహల్ వద్ద ఉన్న పూర్వీ స్కాన్ సెంటర్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అతి ఆధునిక టెక్నాలజీ కలిగినటువంటి అడ్వాన్సుడ్ 4డి, సిటీ, ఎమ్మార్రై స్కాన్ సెంటర్‌గా పేరు పొందింది. గతంలో చీరాల వైద్యశాలలో ఎక్కడ స్కానింగ్ కావాలన్నా గుంటూరు వెళ్లి రావలసి వచ్చేది. అప్పటికే కొన్ని సమయాల్లో సరైన విద్య చికిత్సలు అందక రోగులు ప్రజలు అధిక ప్రయాసలకు గురి అయ్యేవాళ్ళు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా పూర్వి హాస్పిటల్ ఎండి మరియు ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్ పేట ఆధ్వర్యంలో చీరాలలో అందరికీ అందుబాటులో ధరలతో పూర్వీ అడ్వాన్స్ స్కాన్ సెంటర్ స్థాపించడంతో స్థానికంగా ఉన్న అనేక వైద్యశాలలకు చాలామంది రోగులకు అందుబాటులోకి స్కానింగ్ సెంటర్ వచ్చింది. ఇతర ప్రాంతాల కంటే అతి తక్కువ ధరతోనే ఇక్కడ వివిధ రకాల స్కానింగ్‌లు ప్రజలు తీయించుకుంటానికి అందుబాటులో ఉంది. గుంటూరు విజయవాడ లేదా ఒంగోలు వెళ్లి స్కానింగ్ సెంటర్లో అధిక ధరలకు తీసుకొని రానుపోను ప్రయాణపు ఖర్చులు, రోగితో వెళితే అంబులెన్స్ ఖర్చులు ఇతర ఖర్చులు కలిపి చాలా అధిక ప్రయాస ప్రయాసలకు లోనవుతున్న ప్రజలకు ఈ పూర్వీ స్కాన్ సెంటర్ అందుబాటులోకి రావడంతో పలు రకాల ఇబ్బందులు తొలిగినట్లు అయింది. చీరాల చుట్టుపక్క ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ఈ స్కాన్ సెంటర్‌కి ప్రజలు వచ్చి స్కానింగ్ తీయించుకు వస్తున్న పరిస్థితి వచ్చిందంటే చీరాలలో పూర్వి స్కాన్ సెంటర్ తన సేవలను ప్రజలకు ఎంత అందుబాటులోకి వచ్చిందో అర్థం అవుతుంది.

డాక్టర్ పి.శ్రీకాంత్

పూర్వి హాస్పిటల్

'శ్రీ మాల్యాద్రి'లో అత్యాధునిక వైద్య సేవలు

చెవి,ముక్కు,గొంతు సమస్యలపై నిర్లక్ష్యం వద్దు :డాక్టర్ డి రవీంద్ర -ఎండోస్కోపీతో వంటి ఆధునిక పరికరాలతో శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి-చీరాల

చిన్న సమస్యే కదా అని చెవి, ముక్కు, గొంతు సమస్యతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం వహిస్తే భారీగా మూల్యం తప్పదని సమస్య మొదటిలోనే వైద్యం చేయించుకోవాలని ఈఎన్‌టి, మరియు ఎండోస్కోపి వైద్య నిపుణులు డాక్టర్ డి.రవీంద్రబాబు అంటున్నారు. చీరాల పట్టణంలోని శాంతి థియేటర్ రోడ్డులోని శ్రీ మాల్యాద్రి చెవి–ముక్కు–గొంతు (ఈఎన్‌టి) హాస్పిటల్ చీరాల పరిసర ప్రాంతాల వారికి ఆధునిక వైద్య సేవలతో వరంగా మారింది. ఆధునిక పరికరాలు, నిపుణులైన వైద్య బృందంతో ఈ హాస్పిటల్‌లో అనేక రకాల చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలకు శస్త్రచికిత్సలు, చికిత్సలు చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ డి.రవీంద్ర వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో మైక్రో ఈయర్ సర్జరీలు, మైక్రో డీబ్రైడర్ ద్వారా ముక్కు సర్జరీలు, టాన్సిల్స్, అడెనాయిడ్స్ మరియు వాయిస్ బాక్స్ సమస్యలకు అత్యాధునిక పద్ధతిలో శస్త్రచికిత్సలు చేస్తూ శ్రద్ధతో సేవలు అందిస్తున్నాం అన్నారు. చెవిలో చీము కారడం, వినికిడి తగ్గిపోవడం వంటి సమస్యలపై ప్రభావవంతమైన చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే ముక్కులో కండలు పెరగడం, ముక్కు వంకర రావడం, సైనసైటిస్, తలనొప్పి, అలర్జీ సమస్యలకూ సమర్థవంతమైన పరిష్కారం హాస్పిటల్‌లో లభ్యమవుతోంద ని వివరించారు. ఈ నేపథ్యం లో గొంతు నొప్పి, గొంతులో గడ్డలు, గురక, సొరపేటికలో సమస్యలు వంటి వాటికి శస్త్ర చికిత్సలు అందించబడు తున్నాయి అన్నారు. ముఖ్యం గా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అవసరాలను గుర్తించి తగిన విధంగా చికిత్సలు చేస్తున్నామన్నారు. చెవి, ముక్కు, గొంతులో ఇరుక్కున్న ఎముకలు, నాణ్యాలు, చిన్న వస్తువులు, కీటకాలు, చేపముళ్ళు వంటి వాటిని నొప్పిలేకుండా తొలగించే ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం ఉండటం తమ హాస్పిటల్ ప్రత్యేకత అంటున్నారు. తమ హాస్పిటల్‌కి వచ్చే రోగికి ప్రతి ఒక్కరి సమస్యను లోతుగా పరిశీలించి, రోగి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. ఆధునిక పరికరాలతో పాటు మానవీయ స్పర్శతో సేవలందించడం మా లక్ష్యం అన్నారు. శ్రీ మాల్యాద్రి హాస్పిటల్‌లో రోజువారీగా పలువురు రోగులు వివిధ సమస్యలతో వచ్చి చికిత్స పొంది ఉపశమనం పొందుతున్నారు. చీరాల నుండి మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా ఈ హాస్పిటల్‌ను ఆశ్రయిస్తున్నారు. ఈ వైద్యశాల చెవి–ముక్కు–గొంతు సంబంధిత సమస్యల పరిష్కారానికి ఒక నమ్మకమైన కేంద్రంగా నిలుస్తోందని చెవి ముక్కు గొంతు మరియు ఎండోస్కోపీ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రవీంద్ర ప్రజాశక్తి కి తెలిపారు.

శ్రీ మాల్యాద్రి ఈఎన్‌టి వైద్య హాస్పిటల్

సమస్య ఏదైనా అధైర్య పడవద్దు : డాక్టర్ డి రవీంద్ర

చెవి, ముక్కు, గొంతు సమస్యలలో సమస్య ఏదైనా అధైర్య పడకుండా వెంటనే తమ హాస్పిటల్‌ను సంప్రదిస్తే అత్యాధునిక వైద్య పరికరాలతో సమస్యను పరిష్కరిస్తామని, అధైర్యపడవలసిన అవసరం లేదని చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ డి.రవీంద్రబాబు అంటున్నారు. గతంలో అత్యవసర వైద్య సేవలకు దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని అయితే నేటి ఆధునిక యుగంలో అన్ని రకాల అత్యాధునిక వైద్య పరికరాలు, కెమెరా పరికరాలతో సమస్య గుర్తించి, ఎండోస్కోపి విధానంతో శాస్త్ర చికిత్సలు చేసి సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. దూరప్రాంతాలకు వెళ్లకుండా తక్కువ ఖర్చుతో సేవా దక్పథంతో వైద్య సేవలు అందించేందుకే తాను చీరాలలో ఈఎన్టి వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చానని కావున తమ హాస్పటల్లో అందిస్తున్న వైద్య సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజాదరణ పొందిన 'అనిత హాస్పిటల్'

అన్ని వేళలా అందుబాటులో అత్యవసర వైద్యం -గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా వైద్య సేవలు

డాక్టర్ ఎం బాలాజీ

డాక్టర్ కె అనిత

అనిత హాస్పిటల్

ప్రజాశక్తి-చీరాల

వైద్యం వ్యాపారంగా మారిపోయింది. ఆసుపత్రిలో చేరితే లక్షల్లో ఖర్చు అవుతంది. కొన్ని సందర్భాల్లో ఆస్తులు అమ్ముకొని బిల్లులు కట్టాల్సిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో వైద్య వృత్తిని సేవా భావంతో చూస్తూ అతి తక్కువ ఖర్చుతో పేద మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ హాస్పిటల్ ప్రారంభించిన ఏడాదిలోనే ప్రజల మన్నలను పొందిన హాస్పటల్ అనిత హాస్పిటల్. అత్యాధునిక వైద్య పరికరాలతో ఆధునిక హంగులతో అనిత హాస్పటల్ స్థాపించిన ఏడాది కాలంలోనే ప్రజల్లో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంది. చీరాల పట్టణంలో పట్టాభి స్వీట్స్ వద్ద ఏడాది క్రితం నూతనంగా స్థాపించి తమదైన ప్రత్యేక శైలిలో ప్రజల్లోకి వెళ్తున్న వైద్యశాలగా అనిత హాస్పిటల్ ముందుకు వచ్చింది. ఈ వైద్యశాలలో ప్రముఖ వైద్యులుగా జీర్ణకోశ లేపరోస్కోపిక్ జనరల్ సర్జరీ విభాగంలో అనుభవం కలిగిన డాక్టర్ ఎం.బాలాజీ, అలాగే ప్రసూతి మరియు స్త్రీల వైద్య విభాగంలో అనుభవం కలిగిన డాక్టర్ కే అనిత ఆధ్వర్యంలో ఈ వైద్యశాల సేవలందిస్తుంది. తమ వైద్యశాలలో జీర్ణకోశ శస్త్ర చికిత్సలు, సాధారణ శస్త్ర చికిత్సలు, అడ్వాన్స్ డయాబెటిక్ ఫుట్‌కేర్, లాప్రోస్కోపీకి హోల్ సర్జరీ, అడ్వాన్స్డ్ లేజర్ ఆపరేషన్లు, ఎండస్కోపీ మరియు కొలనోస్కోపీ, ట్రామా కేర్ వైద్య విభాగాల్లో వైద్యులు సేవలందిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో తమ వైద్య సేవలను తీసుకు వస్తున్నట్లు వైద్యులు తెలిపారు. అలాగే తక్కువ నెలలో పురిటి నొప్పులు, గుర్రపు వాతం, ఇన్ఫెర్టిలిటీ లాంటి వ్యాధులకు అలాగే పిల్లలు లేని వారికి ప్రత్యేక చికిత్స లేప్రోస్కోపీ సర్జరీలు లాంటివి తమ వైద్యశాలలో నిత్యం అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే నీటి బుడగల సమస్య, పేగులలో వచ్చే గర్భిణీ, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు అలాగే లేజర్ కాస్మో టిక్ గైనకాలజీ విభాగాల్లో తమ చికిత్సలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, చీరాల నుంచి సుదూర ప్రాంతాలకు వెళ్ళన వసరం లేకుండానే అన్ని వైద్య సేవలు తమ హాస్పి టల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు.

జిల్లాలోనే మొట్టమొదటిసారిగా..

హైమా హాస్పిటల్‌లో యూరాలజీ వైద్యం

వైద్యరంగంలో తండ్రికి తగ్గ తనయుడులా డాక్టర్ నవీన్ - పేదల పెన్నిదిలా డాక్టర్ సుబ్బారావు వైద్య సేవలు

డాక్టర్ నవీన్

డాక్టర్ సుబ్బారావు

హైమా హాస్పటల్

ప్రజాశక్తి-చీరాల

బాపట్ల జిల్లాలోని యూరాలజీ వైద్య శాల చీరాలలో రామకృష్ణాపురంలో ఉన్న హైమా హాస్పిటల్‌లో డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు కుమారుడు డాక్టర్ నవీన్ గుంటుపల్లి ఆధ్వర్యంలో ఏడాదికాలంగా ప్రారంభమై తమ సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు గైనకాలజీ విభాగంలో పేరుపొందిన హైమ హాస్పిటల్ ఇప్పుడు మూత్ర పిండము, మూత్రకోశము, ప్రోస్టేట్ గ్రంధి, (కిడ్నీ) వ్యాధులకు సంబంధించిన వైద్య సేవలు కూడా నూతనంగా ప్రారంభించారు. ఈ విభాగమునకు సంబంధించి డాక్టర్ నవీన్ గుంటుపల్లి పర్యవేక్షిస్తున్నారు. ఈ వైద్య శాలకు సంబంధించి కిడ్నీలో రాళ్ల ఆపరేషన్లు అలాగే కిడ్నీ వాపుకు సంబంధించిన చికిత్స, ప్రోస్టేట్ గ్రంధి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నవీన్ గుంటుపల్లి తెలిపారు. అలాగే తరచుగా మూత్రం వచ్చుట సన్నబడుట మూత్రం తెల్లగా పాలవలే వచ్చుట తదితర వ్యాధులకు అలాగే డయాలసిస్ రోగులకు ఏవి ఫిస్టుల ఆపరేషన్లు, అలాగే స్రీలలో మూత్రం ఆపుకోలేకపోవడం, తుమ్మినా దగ్గిన మూత్రం లీక్ అవడం, లాంటి వ్యాధులకు మూత్రంలో మంట, రక్తం పడటం తదితరవాటికి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. అలాగే మూత్రనాళాలు సరి చేయడం, మూత్ర నాళం దెబ్బ తిన్నవారికి ఆపరేషన్లు, మూత్ర సంబంధిత ఇబ్బందులకు సంబంధించిన చికిత్సలు ఈ వైద్యశాలలో ఏర్పాటు చేసినట్లు డాక్టర్ నవీన్ తెలిపారు. వీటితోపాటు మగవారిలో సంతానలేమి, సెక్స్ సమస్యలు, చిన్నపిల్లలలో మూత్ర నాళ సమస్యలు, జీర్ణమునకు సంబంధించిన ఆపరేషన్లు, కిడ్నీ లోపాలు, సున్తీ హెర్నియా ఆపరేషన్లు కూడా ఈ వైద్యశాలలో నిర్వహించబడతాయని వైద్యులు డాక్టర్ నవీన్ గుంటుపల్లి డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావులు తెలిపారు. అరుదైన వైద్యం ఇప్పుడు మన చీరాల ప్రాంతంలోనే నిర్వహించబడుతున్నది అతి తక్కువ ఖర్చుతో రోగులు దూర ప్రాంతానికి వెళ్లవలసిన అవసరం లేకుండానే చీరాలలోని ఇలాంటి వైద్య విభాగం రావడం వలన ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్లే ఖర్చు తగ్గుతుందని ప్రజలు భావిస్తున్నారు.

నిరుపేదలకు ఐసీయూ అందుబాటులోకి తెస్తా: డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు

వైద్యాన్ని వ్యాపారంలా కాకుండా మానవతా దక్పథంతో వైద్య సేవలు అందిస్తూ చీరాల సుదూర ప్రాంతాల గర్భిణీ స్త్రీలకు వేలల్లో కాన్పులు చేసిన హైమా హాస్పిటల్ ఎండి సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు పేద వారి అందరికి కార్పొరేట్ తరహాలో ఐసీయూ వైద్య సేవలను అతి తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తీసుకురావటమే లక్ష్యమని అంటున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని వైద్య సేవలను పేద ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి వారికీ వైద్యసేవలను అందుబాటులోకి తెస్తానని తెలిపారు.

సంతాన సాఫల్య కేంద్రానికి కేరాఫ్..

శంకర్ లాప్రోస్కోపీ

- డాక్టర్ రామకష్ణ హనుమాన్ హాస్పిటల్లో అత్యధిక వైద్య సేవలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో శంకర్ లాప్రోస్కోపీ అండ్ సంతాన సాఫల్య కేంద్రం
- సంతానం లేని దంపతులకు ఒకే చోట వైద్యం
- దూర ప్రాంతాల నుండి వచ్చి పొందుతున్న వైద్య సేవలు

డాక్టర్ రామకృష్ణ హనుమాన్

డాక్టర్ నవనీత

ప్రజాశక్తి-చీరాల

సంతానం లేని భార్యాభర్తలకు ఒకే చోట ఆధునాతన చికిత్స అందించడంలో చీరాలోని శంకర్ లేప్రోస్కోపి, సంతాన సాఫల్య కేంద్రం ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలోనే పేరు గాంచింది. ఈ వైద్యశాలలో అంతర్జాతీయ ప్రమాణాలలో కూడిన ఎన్ఎబీహెచ్ అధునాతన ఆపరేషన్ థియేటర్, ఐసియు, క్యాజువాలిటీ, ఇతర అధునాతన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ వైద్యశాలకు చెందిన డాక్టర్ రామకృష్ణ హనుమాన్, డాక్టర్ నవనీత ఇద్దరూ స్త్రీ వైద్యనిపుణులు కావడం గమనార్హం. వీర్య కణాలు తక్కువ ఉన్న వారికి ఐయుఐ ద్వారా సంతానోత్పత్తికి అవకాశం కల్పించడం, లేప్రోస్కోపి ద్వారా గర్భసంచి, చేదుతిత్తికి చికిత్స వంటి అత్యధిక వైద్య సేవలు ఈ హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. కలర్ డాపులర్ మరియు అత్యాధునిక అల్ట్రా సౌండ్ ద్వారా గర్భస్థ శిశువుకు కూడా పరీక్షలు కూడా ఈ వైద్యశాలలో అందుబాబులో ఉన్నాయి. అంతర్జాతీయ వైద్య ప్రమాణాలతో చీరాలలో శంకర్ లేప్రోస్కోపి, సంతాన సాఫల్య కేంద్రం నిర్వహించబడుతుంది. ఈ హాస్పిటల్‌కు స్థానికులే కాకుండా దూర ప్రాంతాలైన వైజాగ్, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల నుంచి అనేకమంది చీరాల శంకర్ లాప్రోస్కోపి సంతాన సాఫల్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారంటే ఇక్కడ వైద్య ప్రమాణాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన పరికరాలు కలిగి సంతాన సాఫల్యతలో అత్యధిక దంపతులకు సంతానం కలిగించి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే ఉత్తమ సంతాన సాఫల్య కేంద్రంగా ఈ వైద్యశాల గుర్తింపు పొందింది. ఈ వైద్యశాలలో సంతానం లేని దంపతులిద్దరికీ ఒకే చోట ట్రీట్మెంట్ జరిపించడం జరుగుతుంది. అలాగే తక్కువ వీర్యకణాలు ఉన్న వారికి వియుఐ ద్వారా సంతానోత్పత్తి , లాప్రోస్కోపీ ద్వారా గర్భసంచి, చేదు తిత్తి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే కలర్ డాప్లర్ ఫోర్ డి ఆల్ట్రా సౌండ్ ద్వారా గర్భస్థ శిశువుకు పరీక్షలు కూడా చేసి వైద్య చికిత్స అందించడం జరుగుతుంది. చీరాల రైల్వే స్టేషన్ కు అతి సమీపాన ఉన్న ఈ వైద్యశాల సంతాన సాఫల్య కేంద్రంగా బాపట్ల జిల్లా స్థాయిలో పేరుగాంచింది.

డాక్టర్ రామకృష్ణ హనుమాన్ హాస్పిటల్

పేదలకు సేవ చేయటమే...

లత హాస్పిటల్ లక్ష్యం

- లత హాస్పిటల్ ఎండి చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ జి. రాజ్ కుమార్
- పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి
- అత్యాధునిక వైద్య పరికరాలతో నూతనంగా ప్రారంభించిన లత హాస్పిటల్



లత హాస్పిటల్

ప్రజాశక్తి-చీరాల

చిన్నపిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చీరాల లత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి. రాజ్ కుమార్ సూచించారు. చిన్న పిల్లల్లో తరచూ జలుబు, జ్వరం,దగ్గు వంటి సాధారణ వ్యాధులు రావడం సాధారణమే అయినా, అవి తీవ్రమవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు ముందుగానే లక్షణాలు గమనించి సంబంధిత వైద్యుడిని సంప్రదించాలన్నారు. చిన్నపిల్లలు తమ సమస్యలను చెప్పలేని స్థితిలో ఉండటంతో, శరీరంలో జరిగే మార్పులను గమనించడం తల్లిదండ్రుల బాధ్యతగా చెప్పారు. ఆయాసం, వాంతులు, విరోచనాలు వంటి సమస్యలు వచ్చినప్పటికీ వాటిని నిర్లక్ష్యం చేయకుండా తగిన వైద్యం తీసుకోవాలని సూచించారు. అలాగే పచ్చకామెర్లు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, ఫిట్స్ వంటి జబ్బులు చిన్నవయసులో తరచూ వస్తాయని, ఇవి ముందుగానే గుర్తించి వైద్యం చేయించుకుంటే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు.తమ లత హాస్పిటల్‌లో చిన్నపిల్లలకు అవసరమైన ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నట్లు డాక్టర్ రాజ్ కుమార్ తెలిపారు. రక్తహీనత, రక్త సంబంధిత వ్యాధులు, పుట్టుకతో వచ్చే సమస్యలు, నెలలోపు శిశువులకు పాల జీర్ణం కావడంలో సమస్యలు, ఎదుగుదల లోపాలు, బరువు తక్కువగా ఉండటం వంటివి ఇక్కడ చికిత్సకు అర్హమన్నారు. చదువులో ఏకాగ్రత లోపం,చిన్నపిల్లల్లో వచ్చే షుగర్ వ్యాధి, జన్మనుంచి ఉండే అరుదైన వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతే కాకుండా, నెల తక్కువ, బరువు తక్కువగా పుట్టిన శిశువులకు, పుట్టిన వెంటనే ఏడవని శిశువులకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. తమ హాస్పిటల్‌లో కాన్పులు, నీరు తిత్తి ఆపరేషన్లు, కడుపులో కనితుల తొలగింపు వంటి అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

- అన్నివేళలా అందుబాటులో వైద్యాసేవలు : డాక్టర్ రాజ్ కుమార్



అత్యవసర పరిస్థితులలో ఎమర్జెన్సీ వైద్య సేవలకు దూరప్రాంతాలకు వెళ్లకుండానే నూతనంగా ప్రారంభించిన తమ లతా హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందించి సురక్షితంగా ఇంటికి పంపిస్తామని లతా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజకుమార్ అన్నారు.24 గంటల ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉండే తమ లత హాస్పిటల్‌లో లాప్రోస్కోపిక్ సర్జరీలూ సాఫీగా నిర్వహిస్తున్నామని డాక్టర్ రాజ్ కుమార్ తెలిపారు.చిన్నపిల్లల ఆరోగ్యానికి నాణ్యమైన చికిత్స అందించేందుకు తమ వైద్య బందం ఎల్లప్పుడూ సిద్ధంగా అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

డయాబెటిస్‌కు పరిష్కారం.. జాగ్రత్తే ఔషధం

- షుగర్ వ్యాధి మరియు విషజ్వరాల వైద్య నిపుణులు డాక్టర్ బి.తులసీ రామ్
- షుగర్ వ్యాధికి ఆధ్యాత్మికమైన అండగా తులసి హాస్పిటల్
- కోట్ల బజారులో నూతన హాస్పిటల్ ప్రారంభించి వైద్య సేవలు

ప్రజాశక్తి-చీరాల

సమాజంలో అనారోగ్య భయాలు పెరిగిపోతున్న ఈ రోజుల్లో, ప్రజలకు నమ్మకంగా ఉండే వైద్యులు చాలా తక్కువ.అలాంటి అరుదైన సేవాకారుడు చీరాలలో వైద్య సేవలు ప్రారంభించిన ఆనతికాలంలోనే ప్రజల మన్ననలు పొందుతూ డయాబెటిక్ రోగులను చిరు నవ్వులతో పలకరిస్తూ నూతనంగా తులసి హాస్పిటల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. జనరల్ మెడిసిన్, డయాబెటాలజీ మరియు వైరల్ ఫీవర్ వంటి విభాగాలలో విస్తృత అనుభవం కలిగిన వైద్యులు డాక్టర్ బి.తులసి రామ్ ఎఎంసి, కేజిహెచ్ వంటి ప్రముఖ వైద్య సంస్థలలో శిక్షణ పొందిన అనుభవంతో చీరాల పరిసర ప్రాంతాల ప్రజలకు సేవా దక్పథంతో తక్కువ ఖర్చుతో వైద్య సేవలను అందిస్తూ మధుమేహ వ్యాధిని నియంత్రిస్తున్నారు. ముఖ్యంగా అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు, శ్వాసకోశ రుగ్మతలు వంటి సమస్యలకు సమగ్ర వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసి మాట్లాడుతూ డయాబెటిస్ నిర్వహణ రోగుల జీవనశైలిని పరిగణనలోకి తీసుకుని వ్యక్తిగత సలహాలు, ఆహార నియమాలు, మందుల మార్గదర్శకం చేస్తానన్నారు. అదే విధంగా విష జ్వరాలలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల నిర్ధారణలో విశేష అనుభవం ఉంది. అయితే ప్రతిరోజూ క్లినిక్లో సమయపాలనతో అందుబాటులో ఉంటూ, రోగులను క్రమశిక్షణతో పరిశీలిస్తూ, అవసరమైతే అత్యంత వేగంగా రిఫరల్ సేవలందిస్తున్న డా.తులసి రామ్, కుటుంబ వైద్యుడిగా ప్రజల మనస్సు గెలుచుకున్నారు. రోగులకు మందులు మాత్రమే ఇచ్చి పంపకుండా రోగులతో కొద్ది సేపు వారి ఆరోగ్యంపై మాట్లాడి వారి అవసరం మేరకే మందులను రాస్తారని పలువురు తెలిపారు. అందుకే నమ్మకంగా ఆయన వద్దకు వెళ్తాం అని అంటారు పలువురు రోగులు.

తులసి హాస్పిటల్

షుగర్ వ్యాధితో అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ తులసి

షుగర్ వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు ఆహార అలవాట్లు పట్ల జాగ్రత్త వహిస్తూ వైద్యుని సలహా సూచనలతో తరచూ షుగర్ పరీక్షలు చేయించుకుంటూ మందులు వాడుతూ ఉంటే షుగర్ వ్యాధిని క్రమక్రమంగా తగ్గించుకోవచ్చని తులసి హాస్పిటల్ ఎండి, షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ తులసి అన్నారు. డయాబెటిస్ కంట్రోల్ లేకుంటే మూత్రపిండాలు కళ్ళు, నరాలు, గుండె రక్తనాళాలు పాదాలలో వచ్చే గాయాలు పుట్టబోయే బిడ్డలకు హాని కలిగిస్తోందని అన్నారు.

సమాకాలిన వైద్యంలో నూతన దిశగా..

సూర్య ఇఎన్‌టి హాస్పిటల్

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలో ఆధునిక హంగులతో అత్యాధునిక పరికరాలతో నూతనంగా నెలకొల్పిన సూర్య హాస్పిటల్ ఆధునిక వైద్య పరికరాలతో, అనుభవజ్ఞులైన వైద్యుల సమర్పిత సేవలతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోంది. ఈ హాస్పిటల్‌లో చెవి, ముక్కు, గొంతు సమస్యలకు పరిష్కారంగా అత్యాధునిక చికిత్సా విధానాలు, శస్త్రచికిత్సలు నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బీరక వెంకటేశ్వర రవికిరణ్ (ఎండోస్కోపీ స్పెషలిస్ట్, ఈఎన్‌టి సర్జన్), మరియు డాక్టర్ బీరక గంగాదేవి (ప్రసూతి, గర్భకోశ, సంతాన సాఫల్య నిపుణులు) వైద్య దంపతులు ప్రజాశక్తితో మాట్లాడారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ఆపరేషన్లు, గర్భసంచి సంబంధిత శస్త్రచికిత్సలు తమ ఆసుపత్రిలో ఖర్చు తక్కువతో, ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే హై రిస్క్ ప్రెగ్నెన్సీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని తెలిపారు. సంతానలేమి సమస్యలకు ఆధునిక పద్ధతుల్లో చికిత్స అందించడమే కాక, సర్వైకల్ క్యాన్సర్ నివారణలో భాగంగా హెచ్‌పివి వ్యాక్సిన్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని వారు పేర్కొన్నారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలకు ఎండోస్కోపిక్ సర్జరీ వంటి ఆధునిక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉంచినట్లు డాక్టర్ రవికిరణ్ తెలిపారు. మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్, సెంట్రల్ ఆక్సిజన్ గ్యాస్ సిస్టం, అనస్తీసియా వర్క్‌స్టేషన్, ఆధునిక మానిటర్లు వంటి అత్యుత్తమ వైద్య సదుపాయాలు తమ ఆసుపత్రిలో ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యాధునిక వైద్య సదుపాయాలను సమకూర్చిన సూర్య హాస్పిటల్, ఈఎన్‌టి వైద్యం నుంచి మాతృత్వంతో కూడిన గర్భకోశ వ్యాధుల వరకు విశ్వసనీయ వైద్య గమ్యస్థానంగా సూర్య హిస్పిటల్ నిలుస్తోంది.

సూర్య ఇఎన్‌టి హాస్పిటల్

డాక్టర్ రవి కిరణ్

డాక్టర్ గంగాదేవి

గుండె పదిలంగా ఉంటే.. జీవితం సుఖమయం..

- డాక్టర్ చివుకుల శ్రీధర్
- కార్డియాలజిస్ట్, ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

రోజువారీ జీవితంలో పని ఒత్తిడి కావచ్చు, మానసిక వత్తిడి కావచ్చు ఏమయితేనేం. దైనందిన జీవితంలో వత్తిడులు సర్వసాధారణం అయిపోతున్నాయి. ఈ ఒత్తిడులు అంతిమంగా గుండెపై ప్రభావంచూపుతున్నాయి. వయసుతో నిమిత్తం లేకుండా, శారీరక దఢత్వంతో సంబంధం లేకుండా ఎక్కువ మంది ' గుండె సంబంధిత' వ్యాధులకు గురవుతున్నట్లు అధ్యయనాల్లో వెల్లడవుతుంది. కాగా కొన్ని బాక్టీరియా వల్ల, వైరల్ ఇన్ ఫెక్షన్ వల్ల, ఇతర పరాన్న జీవులవల్ల ఎక్కువ మందిలో గుండె వాపు సంభవిస్తుంది. దీని పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు, సరైన వైద్య చికిత్సలు సకాలంలో పొందాల్సి ఉంటుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కావచ్చు కూడా.

గుండెవాపు కారణాలు -

దీన్ని గుండె కండరాల వాపుఅని, ఇంగ్లిష్ లో 'కార్డిటిస్' అని కూడా పిలుస్తారు. ఇవి మూడు రకాలు 1.మయోకార్డిటిస్ 2.పెరికార్డిటిస్, 3.ఎండోకార్డిటిస్‌గా పేర్కొన్నారు

గుండె వాపు అనేది గుండె కండరాన్ని ప్రభావితం చేసే ఒక చర్య , ఇది గుండె యొక్క బయటి పొర, లేదా గుండె మరియు దాని కవాటాల లోపలి పొర పైకూడా ప్రభావితం చేస్తుంది. గుండె లో మూడు పొరలు ఉన్నాయి, అవి ఎండోకార్డియం, మయోకార్డియం మరియు పెరికార్డియం.

ఎండోకార్డియం అనేది అత్యంత లోపలి పొర మరియు ఇది ఎండోకార్డియల్ కణాలతో రూపొందించబడింది. ఇది గుండె గదులు మరియు కవాటాల లోపలి ఉపరితలాలను కప్పి ఉంచే కణాలు మరియు బంధన కణజాలాల పొర .మయోకార్డియం అనేది గుండె యొక్క మధ్య పొర లేదా "కండరం." ఇది మయోకార్డియల్ లేదా కండరాల కణాలను కలిగి ఉన్న అత్యంత మందమైన మరియు అత్యంత క్రియాత్మక పొర. మయోకార్డియం ప్రధాన పనిని చేస్తుంది: ఇది రక్తంతో నింపడానికి విశ్రాంతి తీసుకుంటుంది మరియు తరువాత శరీరానికి రక్తాన్ని పంప్ చేయడానికి కుదిస్తుంది.బయటి పొరను ఎపికార్డియం అని పిలుస్తారు , ఇది పెరికార్డియం (విసెరల్ పొర)లో భాగం.

"పెరికార్డియం అనేది గుండెను చుట్టుముట్టే ఒక సంచి, ఇది వత్తిడి నుండి రక్షిస్తుంది మరియు దాని పనితీరును సులభతరం చేస్తుంది" "ఇది నరాలు మరియు రక్త నాళాలు గుండెకు సరఫరా మరియు సపోర్ట్ ఇచ్చే ప్రదేశం కూడా."ఈ మూడింటి మధ్య ప్రధాన వ్యత్యాసం ప్రభావితమైన పొర. "ఎండోకార్డిటిస్

ఎండోకార్డిటిస్ :

దీనిని ఇన్ఫెక్టివ్ ఎండోకార్డిటిస్ అని పిలుస్తారు, ఇది సాధారణంగా బాక్టీరియల్ మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్లు లేదా రక్తప్రవాహం ద్వారా శరీరం అంతటా వ్యాపించే ఇతర సూక్ష్మక్రిముల వల్ల సంభవిస్తుంది. ఎవరిలో నయినా దెబ్బతిన్న లేదా కత్రిమ గుండె కవాటాలు, పుట్టుకతో వచ్చే గుండె లోపాలు లేదా ఎండోకార్డిటిస్ చరిత్ర ఉంటే వారికి ఎక్కువ ప్రమాదం ఉండవచ్చు.

ఎండోకార్డిటిస్ యొక్క లక్షణాలు :

జ్వరం, అలసట, కీళ్లనొప్పి,రాత్రి వేళ చెమటలు, వివరించలేని బరువుతగ్గడం,శ్వాస ఆడకపోవుట, చర్మంపై చిన్నచిన్న ఎర్రటి మచ్చలు ఏర్పడతాయి.మయోకార్డిటిస్ వల్ల తరచుగా సాధారణ జలుబు, లేదా ఫ్లూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు మరియు కొన్ని బాక్టీరియల్, ఫంగల్ లేదా పరాన్నజీవి ఇన్ఫెక్షన్ల వల్ల వస్తుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం. వైరల్ ఫీవర్, ఇతర అనారోగ్యం వల్ల మయోకార్డిటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మయోకార్డిటిస్ లక్షణాలు మారవచ్చు కూడా. కానీ అవి సాధారణంగా అలసట, ఛాతీ నొప్పి, శ్వాస ఆడకపో వుట, గుండె వేగంగా కొట్టుకోవడం, గుండె స్పందన సరిగా లేకపోవడం,కాళ్ళు, చీలమండలం మరియు పాదాలలో వాపు,వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాల్లో, ఇది గుండె వైఫల్యం లేదా ఆకస్మిక గుండె ఆగిపోవడానికి దారితీస్తుంది కూడాను..

డాక్టర్ చివుకుల శ్రీధర్

పెరికార్డిటిస్ :

పెరికార్డిటిస్ సాధారణంగా వైరల్ లేదా బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల వల్ల వస్తుంది, కానీ ఒక్కోసారి ఆటో ఇమ్యూన్ డిజార్డర్స్, గుండెపోటు, క్యాన్సర్ లేదా రేడియేషన్ థెరపీ వల్ల కూడా సంభవించవచ్చు.

పెరికార్డిటిస్ యొక్క లక్షణాలు :

శ్వాస తీసుకోవడం ఇబ్బంది,లేదా పడుకున్నప్పుడు విపరీతమైన ఛాతీ నొప్పి,జ్వరం,దగ్గు,అలసట,శ్వాస ఆడకపోవుట, కొంతమందికి గుండె దడ (గుండె వేగంగా కొట్టుకోవడం) లేదా ఛాతీలో ఒత్తిడి కూడా ఉంటుంది.

కార్డిటిస్ నిర్ధారణ ఎలా?

లక్షణాలలో సారూప్యత కారణంగా, ప్రతి రకమైన కార్డిటిస్‌ను నిర్ధారించడం కొన్నిసార్లు కష్టం కావచ్చు. రోగ నిర్ధారణకు అదనపు పరీక్షలను చేయాల్సి ఉంటుంది.దీనికి సాధారణ పరీక్షలలో ఇన్ఫ్లమేటరీ బ్లడ్ మార్కర్లను తనిఖీ చేయడం, ఇన్ఫెక్షన్ కోసం పరీక్ష చేయడానికి బ్లడ్ కల్చర్లు మరియు ఇసిజి , ట్రాన్స్‌థొరాసిక్ ఎకోకార్డియోగ్రామ్, ట్రాన్స్‌ఎసోఫాగియల్ ఎకోకార్డియోగ్రామ్, కార్డియాక్ సీటి లేదా కార్డియాక్ ఎంఆర్ఐ వంటి హార్ట్ ఇమేజింగ్ పరీక్షల ద్వారా నిర్ధారించవచ్చు.

"గుండె చుట్టూ పెరికార్డిటిస్ మరియు ద్రవం పేరుకుపోయి ఉంటే, ద్రవాన్ని హరించడానికి పెరికార్డియోసెంటెసిస్ అనే ప్రక్రియ ద్వారా చేయవచ్చు మరియు పెరికార్డిటిస్ యొక్క కారణాన్ని కనుగొనడంలో సహాయపడటానికి ప్రయోగశాల విశ్లేషణ కోసం ఒక నమూనాను తీసుకోని ల్యాబ్‌కు పంపాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో, 'ఎండోమైకార్డియల్ బయాప్సీ 'వంటి అధునాతన విధానాలు అవసరం కావచ్చు, ఇక్కడ గుండె యొక్క చిన్న ముక్కలను తీసుకొని మయోకార్డిటిస్ కోసం చూసి మంటకు కారణాన్ని నిర్ణయిస్తారు.

గుండె వాపుకు ఎలా చికిత్స చేస్తారు?

కార్డిటిస్ చికిత్స సాధారణంగా మంట వల్ల గుండెకు కలిగే గాయం లేదా నష్టాన్ని తగ్గించడం మరియు దానికి దారితీసిన కారణాన్ని చికిత్స చేయడం లక్ష్యంగా ఉంటుంది.

"ఎండోకార్డిటిస్ సాధారణంగా సూక్ష్మజీవుల ఇన్ఫెక్షన్ల వల్ల వస్తుంది, కాబట్టి చికిత్సలలో యాంటీబయాటిక్స్, యాంటీవైరల్ లేదా యాంటీ ఫంగల్ మందులు వంటి యాంటీ-మైక్రోబయల్ మందులు వాడవలసి ఉంటుంది. "ఆటో ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఎండోకార్డిటిస్ యొక్క అరుదైన సందర్భాలలో, రక్తాన్ని పలుచబరిచే మందులు మరియు ఇమ్యునోమోడ్యులేటర్లు అవసరం కావచ్చు, రోగనిరోధక వ్యవస్థను మార్చే మందులు కాబట్టి ఇది మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది."

మయోకార్డిటిస్‌ను సాధారణంగా శరీరం యొక్క రోగనిరోధక మరియు తాపజనక ప్రతిస్పందనను నియంత్రించడానికి ఇమ్యునోమోడ్యులేటర్ల సహాయంతో చికిత్స చేస్తారు.

పెరికార్డిటిస్ చికిత్సలో వాపును తగ్గించడానికి మరియు నొప్పిని తగ్గించడానికి సహాయపడే మందులు ఉంటాయి.

"సాధారణంగా పెరికార్డిటిస్‌కు ఉపయోగించే మొదటి-లైన్ మందులు కొల్చిసిన్ మరియు ఆస్పిరిన్ లేదా ఇబుప్రోఫెన్ వంటి నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ మరియు, "రిపీటెడ్ పెరికార్డిటిస్ కేసులలో, స్టెరాయిడ్లను ఉపయోగించవలసి ఉంది.

గుండె మంట ఉన్నవారికి భవిష్యత్తు ఏమిటి?

గుండె వాపు నిర్దిష్ట పరిస్థితి, దాని తీవ్రత మరియు ఎంత త్వరగా నిర్ధారణ చేయబడి చికిత్స చేయబడుతుందనే దానిపై ఆధారపడి ఉంటుంది. సకాలంలో చికిత్సతో, చాలా కేసులను విజయవంతంగా నిర్వహించవచ్చు మరియు గుండె పూర్తిగా కోలుకోవచ్చు.

అయితే, తీవ్రమైన సందర్భాల్లో లేదా సమస్యలు సంభవించినప్పుడు రోగ నిర్ధారణ మరింత సవాలుగా మారుతుంది. కొన్ని సందర్భాల్లో, వాపు కొనసాగుతూ ఉండవచ్చు మరియు దీర్ఘకాలిక మార్పులకు దారితీయవచ్చు, ఇది పెరికార్డిటిస్‌లో సర్వసాధారణం.

గుండె వాపు ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి మార్గాలు...

క్రమం తప్పకుండా వ్యాయామం, సమతుల్య ఆహారం, తగినంత నిద్ర మరియు ఒత్తిడి నిర్వహణ పద్ధతులతో సహా ఆరోగ్యకరమైన జీవన శైలిని అనుసరించాలి. అక్రమ మాదకద్రవ్యాల వాడకం మరియు సురక్షితంకానీ లైంగిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. ఇది మరి కొన్ని ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది. మద్యం సేవించేవారు మితంగా తాగాలి. గుండెకు వ్యాపించే ఇన్ఫెక్షన్లను నివారించడానికి దంతాలు మరియు చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం మరియు అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో దూరంగా ఉండాలి. మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలు ఉన్నవారు తరచూ వైద్యుని సంప్రదించి చికిత్స పొందాలి. మయోకార్డిటిస్, పెరికార్డిటిస్ మరియు ఎండోకార్డిటిస్ వంటి సమస్యలు ఉన్నవారు, గుండె వాపు లేదా కార్డిటిస్ తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది. ఈ లక్షణాలను వెంటనే గుర్తించడం, సరైన వైద్య సహాయం తీసుకోవడం, సకాలంలో చికిత్స పొందడం వల్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు...

శ్రీ సంజీవిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ & ట్రామా సెంటర్

డా॥ L.S. రామకృష్ణ బొలగాని
M.B.B.S., M.S. (General Surgeon) FIAGES (Gastrointestinal Surgeon) DIPMAS,(Laparo Scopic Surgeon)
లాప్రోస్కోపిక్ ,జీర్ణకోశ సంబంధ వ్యాధుల వైద్య నిపుణులు
Cell: 7382888108, 7396188108
జ్వరం ,రక్త కణాలు పడిపోవుట, ఆస్తమా, టి.బి, తలనొప్పి, పక్షవాతం, కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, ఛాతి నొప్పి, పొట్టలో అల్సర్లు జీర్ణకోశ సంభంధ వ్యాధులకు ఆధునిక వైద్యం అందుబాటులో కలదు
శస్త్ర చికిత్స చేసి గర్భ సంచిలో 6 కేజీల గడ్డ తొలిగించుట

కీళ్ళమార్పిడి & ఆర్థ్రోస్కోపీ (కీ హోల్) సర్జరీస్ చేయబడును
అన్నిరకముల ఎముకల సమస్యలకు శస్త్ర చికిత్సలు చేయబడును
Cell: 9866450099, 8790758009
డా. కమ్మెల హరీష్
యం.ఎస్.(ఆర్థోపెడిక్ సర్జన్)
ఎముకలు, కీళ్ళు, నరములు మరియు వెన్నుపూస వైద్యనిపుణులు
మా ప్రత్యేక శస్త్ర చికిత్సలు
- యాక్సిడెంట్ & ట్రామా
- మోకాళ్ళ చిప్ప మార్పిడి
- తుంటి మార్పిడి
- స్పైన్ సర్జరి
- ఆర్థ్రోస్కోపి (కీహోల్ సర్జరీ)
అన్ని వేళలా యాక్సిడెంట్ కేసులు చూడబడును

కోలి సెంటర్, మెయిన్ రోడ్, గుళ్ళపల్లి - చెరుకుపల్లి

మదర్ థెరిస్సా హాస్పిటల్ - రేపల్లె

చిన్న పిల్లల సంబంధిత ఆధునిక వైద్యసేవలు

డా॥ యన్. సునీత
MBBS, M.D., Pediatrics

మా ప్రత్యేకతలు
1. నెలలు నిండని మరియు బరువు తక్కువ పుట్టిన పిల్లల కొరకు అత్యాధునిక పరికరాలతో కూడిన NICU సౌకర్యం కలదు.
2. చిన్న పిల్లల్లో వచ్చు ఊపిరితిత్తుల సమస్యలకు CPAP (సీ ప్యాప్) మిషన్ ద్వారా వైద్యం అందించబడును.
3. పుట్టు కామెర్లు - ఫోటోథెరపి ద్వారా నయం చేయబడును.
4. నిమ్ము, ఆస్తమా, ఎలర్జీ, ఫిట్స్, జ్వరాలు మరియు అన్ని రకముల వ్యాధులకు వైద్యం చేయబడును.
5. తట్టు, పొంగు, కామెర్లు, టైఫాయిడ్, నిమ్ము మరియు అన్ని రకముల టీకాలు (వ్యాక్సిన్‌లు) చేయబడును.
6. 24 గం॥లు సెంట్రల్ ఆక్సిజన్‌తో కూడిన నెబులైజేషన్ సౌకర్యం కలదు.
7. 24 గం॥లు అత్యవసర కేసులు చూడబడును.
8. 24 గం॥లు డిజిటల్ X- Ray మరియు కంప్యూటరైజ్డ్ ల్యాబ్ సౌకర్యం కలదు.
9. అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ సంస్థల ద్వారా క్యాష్‌లెస్ వైద్య సౌకర్యం కలదు.

EMERGENCY 24 HOUR SERVICE

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో ...

ఫోకస్ కంటి హాస్పిటల్

FOCUS EYE CARE HOSPITAL
రేపల్లె లో క్వాలిఫైడ్ డాక్టర్స్ కలిగిన ఏకైక కంటి హాస్పిటల్
ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అత్యాధునిక పరికారలతో చికిత్సలు చేయబడును కంటి పరీక్షలు మరియు శస్త్ర
(లేటెస్ట్ టెక్నాలజి)
రేపల్లె లో కంటి శుక్లాల ఆపరేషన్ లేజర్ పద్ధతి లో చేసే ఏకైక కంటి హాస్పిటల్
క్వాలిఫైడ్ డాక్టర్స్‌ని కలిగి 20 సం॥ల అనుభవం ఉన్న డాక్టర్స్‌చే కంటి ఆపరేషన్ చేయబడును

డా ॥ కె.వెంకటేశ్వర్లు (M.B.B.S,M.S) Reg No.87041
డా ॥ యు.పి.దాస్ (M.B.B.S,D.O,D.N,B) Reg No.94939
డా ॥ యస్.దిలీప్ (M.B.B.S,D.O,FIAS) Reg No.59878

డోర్ నెం.10-14-66, పాత స్టేట్ బ్యాంక్ ఎదురుగా,మేకా వారి వీధి, రేపల్లె, బాపట్ల జిల్లా -522265 Cell:8886859595

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో ...

నాగార్జున నర్సింగ్ హోమ్ - రేపల్లె

Cell : 8520889650 ☎ 08648 - 223223
రైల్‌పేట రేపల్లె, బాపట్ల జిల్లా - 522265
అన్ని రకముల కంపెనీల ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు
ALL TYPES OF CASHLESS AND HEALTH INSURANCE FACILITY AVAILABLE
డా॥ వల్లభనేని కృష్ణ చైతన్య
M.S (General & Laparoscopic Surgeon)
Reg No. 70516
కీ॥శే॥ డా॥ కుడితిపూడి రాజేశ్వరరావు గారు M.B.B.S
OPEN SURGERY
LAPAROSCOPIC SURGERY
Lap Cholecystectomy / (కోలిసిస్టెక్టమీ)
Lap Incisinal Hernia / (కోత హెర్నియా)
Lap Hysterectomy / (గర్భాశయ శస్త్ర చికిత్స)
Lap Umbilical Hernia / (బొడ్డు హెర్నియా)
ENDOSCOPY & SIGMOIDOSCOPY
ఇప్పుడు మామూలు ఆపరేషన్స్‌తో పాటు ల్యాప్రోస్కోప్ ఆపరేషన్లు కూడా చేయబడును.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
☎ 08648 - 22 22 88 ✆ 91829 08187

SURAKSHA HOSPITAL

Your health in better hands...

సురక్ష హాస్పిటల్

LAB, PHARMACY & ICU FACILITIES AVAILABLE 24/7
సురక్ష హాస్పటల్
డా॥ దినేష్ కుమార్ వేముల
M.B.B.S., M.D., (General Medicine)
జనరల్ మరియు షుగరు వ్యాధి నిపుణులు
డా॥ యామిని ప్రియాంక వేముల
M.B.B.S., M.D. (Pulmonary Medicine)
ఊపిరితిత్తులు మరియు శ్వాసకోశ వ్యాధి నిపుణులు
డో.నెం. 11-16-67/బి, బొలిశెట్టి వారి వీధి, తాలూకా ఆఫీసు రోడ్ ఎదురు, 9వ వార్డు, రేపల్లె - 522 265, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...

అలీ వ్రణ వైద్యశాల

పాత పెట్రోలు బంకు ఎదురు బజారు, రేపల్లె
డాక్టర్స్‌డే సందర్భంగా వైద్యులకు, ఇతర వైద్య విభాగాలో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
డాక్టర్ పి. బకష్
అనువంశిక వైద్యులు
ఫోన్: 08648 222603
సుఖవ్యాధులు, వ్రణములు, మేహపొడలు, సొరియాసిస్, బొల్లి, మూలశంఖ (మొలలు), సమస్త చర్మవ్యాధుల చికిత్స చేయబడును, కీళ్ళవాతము, వాత సంభంధిత వ్యాధులకు, దీర్ఘవ్యాధులకు ఆయుర్వేద మందులు ఇవ్వబడును. బెణుకులకు, పాతనొప్పులకు పట్టీలు వేయబడును

NATIONAL DOCTORS' DAY 1st JULY
LET'S SALUTE THE SAVIORS OF OUR LIVES ON THIS DAY

Apollo Spectra HOSPITALS CHIRALA

హ్యాపీ నేషనల్ డాక్టర్స్ డే

Our Fecilities
- 15 Beded ICU
- Neo Natal Ventilator
- Advanced Operation Theater
- Ventilators
- Complete NICU Fecilities
- 24/7 Trauma Care Services
- 24/7 Critical Care Services

డా. డి .రవి కిరణ్ గారు
MS (General & laproscopic Surgeon)
జనరల్ & ల్యాప్రోస్కోపి నిపుణులు
డా. డి .నిరుపమ గారు
(MS (Obstetrics & Gynaecology
ప్రసూతి & స్త్రీల సమస్యల స్పెషలిస్ట్
వుడ్ నగర్ కాలనీ, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ - చీరాల. 523157.
అపాయింట్మెంట్ కొరకు : 998 823 6660 08594 232660